19-11Pg1exHMNWJQEBPR:Layout 1 11/19/22 12:11 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

19-11-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 289, పేజీలు : 10+6 వెల : 6.50



వాసుల్ గత వారంలోజుల్లో ముఖ్యాంశాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
19-11-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 289, పేజీలు : 10+6 వెల : 6.50

సుప్రీంకోర్టులో ఇక రోజూ బెయిలు విచారణలు

5లో

రాజీవ్ హంతకుల విడుదలపై కేంద్రం రివ్యూ పిటిషన్



## ప్రైవేటు రాకెట్ ప్రయోగం సక్సెస్

### ఐదు నిమిషాల్లోనే గమ్యానికి దూసుకెళ్లిన విక్రమ్-ఎస్

### స్కై'రూట్'లోకి మరిన్ని సంస్థలు

### తెలుగుబిడ్డల ప్రతిభాపాటవం

### భారత అంతరిక్ష పరిశోధనలో సరికొత్త మలుపు

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి /శ్రీహరికోట**

ఐదున్నర దశాబ్దాల భారత అంతరిక్ష పరిశోధనలో శుక్రవారం ఒక సరికొత్త మలుపు చోటుచేసుకుంది. ఇప్పటిదాకా ఇస్రో మాత్రమే రాకెట్లను తయారు చేసి ప్రయోగిస్తోంది. అయితే శుక్రవారం ఒక ప్రైవేటు కంపెనీ మొట్టమొదటిసారి రాకెట్‌ను తయారు చేసి విజయవంతంగా ప్రయోగించింది. హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ విక్రమ్-ఎస్ పేరుతో ఈ రాకెట్‌ను నిర్మించింది. రెండేళ్ల క్రితం భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రైవేటు సంస్థలను రాకెట్ల తయారీలోనూ భాగస్వామ్యం చేయాలని ఇచ్చిన పిలుపు మేరకు ఈ ప్రయోగం జరిగింది. అయితే స్కైరూట్ సక్సెస్‌తో ఇదే మార్గంలో వందకు పైగా స్టార్టప్‌లు ఇస్రోతో ఒప్పందానికి సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికి 15 ఒప్పందాలు కుదిరినట్లు శుక్రవారం కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ప్రకటించారు. అంతరిక్ష పరిశోధన చరిత్ర కొత్త అధ్యాయంలో ప్రవేశించినట్లు ఆయన పేర్కొన్నారు. స్కైరూట్ ప్రతినిధులైన ఇద్దరు యువకులు పవన్‌కుమార్, నాగభరత్‌ను అభినందనల జల్లులతో ముంచెత్తారు. వీరిద్దరినీ యంగ్ హీరోలుగా కొనియాడారు. శ్రీహరికోటలో స్కైరూట్ ప్రయోగం పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. వాస్తవానికి ఇది అతి చిన్న రాకెట్. ఇంకా చెప్పాలంటే మనం ప్రయోగిస్తున్న అతి చిన్నఉపగ్రహాలతో ఈ రాకెట్ సమానం. కేవలం 6మీటర్ల ఎత్తు, 375 సెంటీమీటర్ల వ్యాసార్థంతో 545కిలోల బరువుతో ఒకే ఒకఘన ఇంధన బూస్టర్‌తో ఈ రాకెట్‌ను నిర్మించారు. శ్రీహరికోటలోని సౌండింగ్ రాకెట్‌కాంప్లెక్స్ నుంచి సరిగ్గాఉదయం 11.30గంటలకు ≫2



రాకెట్ నమూనాను చూపిస్తున్న కేంద్రమంత్రి జితేంద్రసింగ్, ఇస్రో ఛైర్మన్ సోమనాథ్, ఇన్‌స్పేస్, స్కైరూట్ ప్రతినిధులు

# అంగన్‌వాడీల్లో సంస్కరణలు

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** స్త్రీ,శిశు సంక్షేమం ప్రధాన అభివృద్ధి లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పలు సంస్కరణలను చేపట్టినట్లు సీఎం జగన్ పునరుద్ఘాటించారు.ఈ లక్ష్యంలో భాగంగా రక్తహీనత సమస్య పరిష్కారాన్ని ఒక నిర్దేశిత లక్ష్యంతో పూర్తి పరిష్కరి స్తున్నామన్నారు.గ్రామీణ స్త్రీలల్లో అత్య ధికంగా కన్పిస్తున్న సర్వైకల్ క్యాన్సర్ నియంత్రణకు చర్యలు తీసు కుంటున్నామన్నారు. ఇదే సందర్భంలో రూ.3,364 కోట్లతో సంక్షేమ హాస్టళ్ళతో సహా అన్ని గురుకుల పాఠశాలల్లో నాడు,నేడు కార్యక్రమాన్ని చేపడు తున్నట్లు తెలిపారు.ప్రతి హాస్టల్‌లో 10 రకాల వస్తువులను వంట గదిలో ఏర్పాటు చేస్తామన్నారు.అత్యంత ఆధునీకంగా వంట గదులను ఉంచుతామన్నారు.హాస్టళ్ళలో ఉండాల్సిన సిబ్బంది కచ్చితంగా ఉంచాలన్నారు.ఖాళీగా ఉన్న 759 మంది సంక్షేమ అధి కారులు,80 మంది కేర్‌టేకర్ల పోస్టులను భర్తీ చేస్తామన్నారు.ఆదివాసీ గురుకులపాఠశాలల్లో 171 మంది హాస్టల్ వెల్ఫేర్ అధికారుల నియా మకానికి అను మతినిచ్చారు.పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ళలో క్లాస్-4 ఉద్యోగుల నియామకంపైనా దృష్టి పెట్టాలని ఆదేశించారు.ప్రతి హాస్టల్‌ను పరిశీలించి, కల్పిం చాల్సిన సౌకర్యాలు,ఉండాల్సిన సిబ్బంది తదితరంశాలపై ముందుగా సమాచారాన్ని తెప్పించుకోవాలన్నారు. మహిళా,శిశుసంక్షేమశాఖ, గురుకులాలు, సంక్షేమ హాస్టళ్ళపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ హాస్టళ్ళ సంక్షేమానికి మొదటి విడుతలో భాగంగా హాస్టళ్ళ కోసం రూ.1500కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు.ఇందుకు సంబంధించిన పనులన్ని వచ్చే ఏడాది జనవరిలో ప్రారంభానికి కార్యచరణను సిద్ధం చేస్తున్నామన్నారు.అంగన్‌వాడీలలో సూపర్‌వైజర్ల పోస్టులను భర్తీ చేసామన్నారు.అంగన్‌వాడిల్లో పాలసరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు.వాటి ఫలితాలను సమీక్షించాలన్నారు.ఈ కార్యక్రమం నూటికి



### మహిళా సంక్షేమం, హాస్టళ్లపై సిఎం జగన్ సమీక్ష

### కొన్ని కేంద్రాల్లో పిల్లలకు ఫ్లేవర్డు మిల్క్

నూరుశాతం పంపిణీ జరిగినట్లు అధికారులిచ్చిన సమాచారం పట్ల సీఎం జగన్ సంతృప్తిని వ్యక్తం చేసారు.డిసెంబరు 1 నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫ్లేవర్డు మిల్క్‌ను అమలు చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు.మొదట పైలెట్‌ప్రాజెక్ట్ కింద ముందుగా కొన్ని అంగన్‌వాడీ అమలు చేస్తామన్నారు,ఆ తరువాత మూడు నెలల్లో రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీలల్లో సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు, అంగన్‌వాడీలలో టాయిలెట్లు నిర్వహణ, పరిశుభ్రతకు పెద్దపీట వేయాలన్నారు,మొత్తం మూడుదశల్లో నాడు,నేడు కార్యక్రమం అమలవుతుందన్నారు.గురుకుల పాఠశాలలు,హాస్టళ్ళతో కలిపి 3013 చోట్ల నాడు,నేడు పనులు చేపట్టాలన్నారు.మొదటి దశలో మొత్తం సుమారు 1366చోట్ల నాడు,నేడు పనులు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.దశాబ్దాలూ వెనుకబాటుకు గురైన కర్నూలు పశ్చిమ ప్రాంతంలోని హాస్టళ్ళన్నింటిని కుడా మొదటి విడుతలోనే బాగు చేయాలని సీఎం జగన్ సమావేశంలో ఆదేశించారు.హాస్టళ్ళు, అంగన్‌వాడీ కేంద్రాల్లో సంక్షేమానికి సంబంధించి టోల్‌ఫ్రీ నెంబర్లు ప్రత్యేకంగా ఉండాలన్నారు..వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ కార్యక్రమం అమలులో లోపాలు తలెత్తకూడదన్నారు.ఈపథకం కింద మనం మహిళలు, పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడం కోసం గతంలో ఎన్నడులేని రీతిలో రూ. 1863కోట్లు వ్యయం చేస్తున్నామని స్పష్టంచేసారు. రాష్ట్రంలో ప్రతి పాప కనీసం డిగ్రీచదవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆ దిశలో మనం చర్యలను వేగవంతంగా చేపట్టాలన్నారు.సామాజిక వర్గాలతో నిమిత్తంలేకుండా ప్రతి మహిళా ఆర్థికంగా లక్షాధికారి కావాలన్నారు. ఇంటబయటా గౌరవంగా జీవించే విధంగా ప్రభుత్వం అండగా నిలవాలన్నారు.మహిళలు,పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని సీఎం జగన్ అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా ఆయన అధికారులతో మూడేళ్ళ తమ పాలనలో అమ్మ ఒడి, రైతుభరోసా, ఫించను కానుక,సున్నా వడ్డీ పథకం,విద్యాదీవెన, వాహనమిత్ర,మత్స్యకార భరోసా,నేతన్న నేస్తం,జగనన్న చేదోడు లాంటి వివిధ సంక్షేమ పథకాలు ద్వారా రూ.42,465కోట్లు సుమారు నాలుగు కోట్లలబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు సీఎం జగన్ తెలిపారు. వైఎస్సార్ ఈబీసీ నేస్తం కార్యక్రమం ద్వారా 45 నుంచి 60 ఏళ్ళ మధ్య వయస్సున్న అగ్రవర్ణ సామాజికవర్గాల మహిళలకే ఏడాదికి రూ.15వేల చొప్పున మూడేళ్ళల్లో రూ.45వేలు ≫2

# జనవరిలో ఓటర్ల తుది జాబితా

### ఓటుహక్కు కోసం డిసెంబర్ చివరిదాకా దరఖాస్తుకు అవకాశం

### బిఎల్ఓల పనితీరు సంతృప్తికరం

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా



శుక్రవారం గుంటూరు నగరంలో టిజెపిఎస్ కళాశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, రాష్ట్ర ప్రభుత్వ ఇఒ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా. చిత్రంలో గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

**గుంటూరు, నవంబరు 18, ప్రభాతవార్త ప్రతినిధి:** అర్హత ఉన్న ప్రతిఒక్కరూ ముఖ్యంగా 16-19 సంవత్సరాల వయసు ఉన్న వారు స్వయంగా లేదా పోలింగ్ బూత్ లెవల్ అధికారి ద్వారా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రదాన ఎన్నికల అధికారి, రాష్ట్ర ప్రభుత్వం ఇఒ సెక్రటరీ ముకేష్ కుమార్ మీనా కోరారు. శుక్రవారం తాడికొండ నియోజకవర్గం పరిధిలోని ఫిరంగిపురం మండలం అమీనాబాద్ గ్రామంలో మండల పరిషత్ ఎలిమెంటరీ ఉర్దూ పాఠశాలలోని 189వ పోలింగ్ కేంద్రాన్ని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి టీజే పిఎస్ కళాశాలలోని 59, 49 పోలింగ్ కేంద్రాలను ముకేష్‌కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరితో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పోలింగ్ బూత్ పరిధిలోని ఓటర్ల సంఖ్య, ఎస్ఎస్ఆర్2023 ప్రీ రివిజన్‌లో భాగంగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, ఓటర్ ఎన్‌రోల్‌మెంట్, తొలగింపులు, వికాలంగులు, ట్రాన్స్‌జండర్స్, హోమ్‌లెస్ పీపుల్స్ ఓటర్ల వివరాలను సంబంధిత బిఎల్ఓలను వివరాలు అడిగారు. బిఎల్ఓ రిజిస్టర్లు,ఫార్మాట్లు, ఓటు ఎన్‌రోల్‌మెంట్, తొలగింపులు కోసం అందిన దరఖాస్తులను పరిశీలించారు. ఓటరు ఫారాలపై బిఎల్ఓలకు ఉన్న అవగాహనను తెలుసుకుని సంతృప్తి వ్యక్తంచేశారు. ఓటర్ల జాబితా సవరణ, మార్పులు చేర్పులు,చనిపోయిన వారి ఓట్ల తొలగింపు తదితర అంశాలపై బిఎల్ఓలకు సూచనలు చేశారు. పోలింగ్ బూత్‌ల్లో బిఎల్ఓ ప్రత్యేకంగా కన్పించేలా ఐడి కార్డు, టోపీలను అందించాలని జిల్లా కలెక్టర్‌కు ముకేష్‌కుమార్ మీనా సూచించారు. అనంతరం అమీనాబాద్ గ్రామంలో మండల పరిషత్ ఎలిమెంటరీ ఉర్దూపాఠశాలలో ఆయన విలేకరుతో మాట్లాడారు. ఓటర్ల జాబితా తయారీలో బూత్ లెవల్ అధికారి ప్రధాన వ్యక్తి అని, ఎస్ఎస్ఆర్ 2023 ఓటర్ల జాబితాకు సంబంధించి క్షేత్రస్థాయిలో బిఎల్ఓ పనితీరును పరిశీలిస్తున్నామన్నారు. ఓటర్ల జాబితాకు అన్ని అంశాలను పరిశీలించటం జరిగిందని, బిఎల్ఓల పనితీరు సంతృప్తిగా ఉందన్నారు. ఎస్ఎస్ఆర్ 2023కు సంబంధించి డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా పబ్లిష్ చేయటం జరిగిందన్నారు. క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించటం జరుగుతోందన్నారు. ఓటుహక్కుకోసం డిసెంబర్‌నెల చివరి వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి జనవరిలో ప్రచురించే తుది ఓటర్ల జాబితాలో చేర్చటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గుంటూరు ఆర్డీఒ ప్రభాకరరెడ్డి, గుంటూరు ≫2



## హెటిరో కేసు కొట్టివేతకు 'సుప్రీం' తిరస్కృతి

**విజయవాడ,నవంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం జగన్‌తో ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి సీబీఐ నమోదు చేసిన కేసును కొట్టి వేయాలంటూ హెటిరో సంస్థలు వేసిన పిటిషన్ సుప్రీం కోర్టు తోసిపుచ్చింది.ఈ కేసులో ఇప్పటికే హెటిరో గ్రూప్ క్వాష్ పిటిషన్‌ను సీబీఐ కోర్టు, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తోసిపుచ్చాయి. తెలంగాణ హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హెటిరో గ్రూపు సంస్థలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. పిటిషన్‌పై జస్టిస్ జోసెఫ్, జస్టిస్ హృషికేశ్‌రాయ్‌ల ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది.హెటిరో గ్రూను సంస్థలపై కేసు కొట్టివేయదగినదిగా లేదని విచారణ సందర్భంగా జస్టిస జోసెఫ్ వ్యాఖ్యానించారు. ఏ1గా ఉన్న జగన్ కంపెనీ ప్రారంభించకుండానే హెటిరో గ్రూప్ రూ.350 ప్రీమియంతో షేర్లు కొనుగోలు చేసింది.పెట్టుబడులు పెట్టాక హెటిరో 80 ఎకరాలు కేటాయించారు. ఇవన్నీ దాచేస్తే దాగని సత్యాలుగా ధర్మాస నం అభిప్రాయపడింది. హెటిరో గ్రూప్ మొత్తాన్ని ఎఫ్ఐఆర్‌లో చేర్చడం సరికాదన్నారు. కంపెనీ సిబ్బందిపై కేసు పెట్టాలికానీ, కంపెనిపైకాదని హెటిరో తరపు న్యాయ ≫2

## ఐఆర్ఆర్ అవకతవకలపై నారాయణ విచారణ

### రోజంతా ప్రశ్నించిన సిఐడి అధికారులు



**ప్రభాతవార్త ప్రధానప్రతినిధి హైదరాబాద్,నవంబరు18:** హైదరాబాద్‌లో టిడిపి నేత, ఏపీ మాజీ మంత్రి నారా యణ నివాసంలో ఏపీ సిఐడీ విచారణ జరిగింది. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తిరిగి మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదింటి వరకు నారాయణను ప్రశ్నిం చారు. ప్రస్తుతం ఆయన కూకట్‌పల్లి లోధా బెలేజాలోని కూతురు నివాసంలో ఉండటంతో అధికారులు అక్కడికి వెళ్లి విచారణ చేపట్టారు. ఏపీ రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు మాస్టర్ ప్లాన్‌లో అవకతవకలపై అధికారులు విచారణ జరిపారు. ఈసందర్భంగా మాజీ మంత్రి నారాయణను పలుప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. ఆయనకు 160 సీఆర్పీసీ కింద ఇప్పటికే అధికారులు నోటీసు ఇచ్చారు. 2014-19 మధ్య ఇన్నర్ రింగ్‌రోడ్డు భూసేకరణలో అవకతవకలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. అలైన్‌మెంట్ మార్చడంతో రామకృష్ణా హౌసింగ్,హెరిటేజ్ ఫుడ్స్, ఎల్ఈపీఎల్ ప్రాజెక్ట్స్, లింగమనేని అగ్రికల్చర్ ఫామ్స్, జయని ఎస్టేట్‌కు లబ్ధిచేకూర్చాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఫిర్యాదుపై సీఐడీ దర్యాప్తు చేపట్టింది. అప్పటి సిఎం చంద్రబాబు ప్రోద్బలంతోనే నారాయణ నాటి మున్సిపల్ మంత్రి హోదాలో అలైన్‌మెంట్ మార్పులు చేసినట్లు గుర్తించారు. ఇప్పటికే నారాయణ బెయిల్‌ను సుప్రీంకోర్టులో ఏపీ సిఐడి సవాల్ చేసింది. అనారోగ్యంతో బాధపడుతున్న నారాయణ ఇటీవలే శస్త్రచికిత్స చేయించుకున్నారు. దీంతో సిఐడీ విచారణకు ≫2

# 'బ్రేక్' దర్శనంలో మార్పులు!

### డిసెంబర్ 1 నుంచి అమలుకు సిద్ధం

### వేళల్లో మార్పుపై అధికారుల కసరత్తు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సామాన్యభక్తులకు మరింత సాఫీగా, సంతృప్తిగా స్వామివారి దర్శనం చేయించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు కసరత్తుచేపట్టారు. ఈ మార్పుల్లో భాగంగా అనాదికాలంగా అమలవుతున్న విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని తెల్లవారుజాము నుంచి ఉదయం 8గంటలకు అనుమతించేలా చూడనున్నారు. ఇప్పటికే విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పు, అమలువిధానంపై టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, సీనియర్ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు,ఆలయ వర్గాలతో కూలంకుషంగా చర్చించారు. ఈ మేరకు డిసెంబర్ 1వతేదీ నుంచి నెలరోజులపాటు విఐపి బ్రేక్‌దర్శనాలను ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అమలుచేయాలనేది సూచనప్రాయంగా నిర్ణయించారు. అయితే ఉదయం 10.30-11గంటల మధ్య ప్రాంతంలో సుపథమ్ మార్గం నుంచి ఆలయం లోపల ఉన్న సంపంగిప్రాకారంలోనికి కల్యాణోత్సవసేవ గృహస్థభక్తులను అనుమతించాల్సి ఉంది. ఈ భక్తులు వైకుంఠమ్ 1 క్యూలైన్‌లో కదిలేవంతెన పైనుంచి ఎలిఫెంట్ గేట్ క్యూలైన్ ద్వారా ఆలయ మహాద్వారం వరకు చేరుకోవాల్సి ఉంది. ఇందుకు అన్ని దర్శనాల లైన్లను అర్ధగంటపాటు నిలుపుదలచేస్తున్నారు. ఇలా విఐపి బ్రేక్ దర్శనాల భక్తులకు కొంత కంపార్టుమెంట్లలోనే, క్యూలైన్‌లోనే బ్రేక్ ఇచ్చి ఆ తరువాత అనుమతించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో విఐపి బ్రేక్ సమయాన్ని మధ్యాహ్నం 12గంటల వరకు అమలుచేయాలనేది సూచాయప్రాయ నిర్ణయం. ఈనెలరోజులు సాధ్యాసాధ్యాలు, ప్రోటోకాల్ విఐపి భక్తుల నుంచి వచ్చే సూచ నలు, సలహాలు తీసుకుని తదుపరి ఈ సమయాన్ని కొనసాగించాలనేది టిటిడి వర్గాల ఆలోచన.

**బ్రేక్‌లో గంటకు వెయ్యిమందికి దర్శనం:** సాధారణంగా తిరుమల ఆలయంలో సామాన్యభక్తుల క్యూలైన్‌లో స్వామివారి దర్శనాలను గంటకు 4వేలమందివరకు చేయిస్తుంటే,విఐపి బ్రేక్‌లో గంటకు వెయ్యిమంది భక్తులవరకు దర్శనం చేయిస్తున్నారు. ఇలా రోజుకు దాదాపు నాలుగైదువేలమంది వరకు భక్తులను విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆనందనిలయంలో కులశేఖరపడి వరకు (శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన సన్నిధికి 10అడుగుల ముందుకు)భక్తులను అనుమతిస్తారు.ఇదే విధానం ప్రస్తుతం అమలు చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల గంటకు వెయ్యిమంది నుంచి 1200మంది వరకు భక్తులకు దేవదేవుని ప్రశాంతంగా దర్శనం చేయిస్తున్నారు. ఇలా ఏకంగా నాలుగైదువేలమంది భక్తులు వరకు విఐపి బ్రేక్ దర్శనాలు చేసుకొంటుండటంతో అమాంతం మూడున్నరగంటల నుంచి నాలుగుగంటల సమయం ఈ దర్శనాలకే సరిపోతుంది. ప్రస్తుతం తిరుమల ఆలయంలో తెల్లవారుజామున జరిగే సుప్రభాత సేవమొదలు అర్చన,తోమాల సేవలవరకు గృహస్థ భక్తులను కులశేఖరపడి వరకు అనుమతించి సన్నిధిలోని శ్రీవారిని దర్శించుకునే ≫2



కర్నూలు జిల్లాలో జరిగిన సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

# నన్ను రెచ్చగొడితే తరిమి తరిమి కొడతా

### వైఎస్సార్సీపై చంద్రబాబు మండిపాటు

### కర్నూలు జిల్లా పర్యటనలో బాబుకు చేదు అనుభవం

### చంద్రబాబు గోబ్యాక్ అంటూ నినాదాలు

### చెప్పులతో ఉభయ పార్టీల కార్యకర్తలు పరస్పర దాడులు

**కర్నూలు, నవంబరు 18,ప్రభాతవార్త బ్యూరో :** ఎవర్రా రాయలసీమ ద్రోహి అంటూ సీఎం జగన్‌ను ఉద్దేశించి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ పెట్టాలని చెప్పింది నేను, సీఎం జగన్ ప్రాంతాల మధ్య, కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయం చేస్తున్నాడు అని బాబు మండి పడ్డారు. తనతో పెట్టుకుంటే తరిమి తరిమి కొడతానంటూ బాబు ఆగ్రహంతో ఊగిపోయారు. ఆయన ఆవేశంకు కార్యకర్తల ఆవేశం జతకలవడంతో టీడీపీ-వైఎస్సార్సీ కార్యకర్తల మధ్య చెప్పుల యుద్ధం నడిచింది. అప్పుటికిశాంతించని బాబు స్వయంగా చెప్పు విసురుతున్న ఒక వైసీపీ కార్యకర్తను చూపించి వాన్ని తన్నండ్రా అంటూ మండిపడ్డారు. చోద్యం చూస్తున్న పోలీసులపై ఆయన తీవ్ర విమర్శలుచేశారు. కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా టీడీపీఆఫీస్ దగ్గర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సభలో చంద్రబాబు మాట్లాడుతుండగా చంద్రబాబు గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. విద్యార్థులు, లాయర్లు చంద్రబాబు కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు. చంద్రబాబు పైకి చెప్పులు విసిరారు. దీంతో ≫2

## డిజిటల్ ఆరోగ్యంలో ఎపి భేష్

### నేషనల్ హెల్త్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఐటి) వి.కిరణ్ గోపాల్

**సచివాలయం, నవంబరు18, ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్య సమాచారాన్ని డిజిటలైజ్ చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యుత్తమ స్థాయిలో కృషి చేసిందని నేషనల్ హెల్త్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఐటి) వి.కిరణ్ గోపాల్ ప్రశంసించారు. శుక్రవారం విజయవాడలోని డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీలో నిర్వహించిన ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ఓరియంటేషన్ మరియు ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఐఎంఎ, ప్రైవేటు ఆసుపత్రుల ప్రతినిధులతో కిరణ్ గోపాల్ మాట్లాడుతూ అభా హెల్త్‌కార్డుల జారీలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఈ ప్రక్రియలో ఏపి వైద్య ఆరోగ్యశాఖ చొరవ తీసుకుని ముందుందన్నారు. అభా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రవేట్ ఆసుపత్రులు భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి,ఎపిశాక్స్ పిడి జీఎస్ నవీన్ కుమార్ మాట్లాడుతూ అభా హెల్త్ కార్డుల జారీ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ ముందు నిలవడం మరింత బాధ్యతను పెంచిందన్నారు. డిజిటల్ యుగం వైపు దేశం దూసుకుపోతున్న ప్రస్తుత తరుణంలో వైద్య ఆరోగ్యరంగం కూడా ఆ దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఆశించిన మేర డిజిటల్ సమాచారం అందుబాటులో ఉంటే ఏ రంగంలోనైనా పరిశోధన చేసేందుకు వీలవుతుందన్నారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌ద్వారా సమర్ధవంతమైన వైద్య వ్యవస్థ ఏర్పాటవుతుందని అభిప్రా ≫2

## చర్చిలు, క్రైస్తవ శ్మశాన వాటికల అభివృద్ధికి రూ.175కోట్లు

2లో

19-11Pg5exHMNWJQE:Layout 1 11/19/22 12:37 AM Page 1



# షార్‌లో 'ప్రారంభ్' ఉత్సవం

## - తొలి ప్రైవేటు రాకెట్ ప్రయోగం విజయవంతం

## - అంతరిక్ష పరిశోధనలో స్కై'రూట్' సరికొత్త మార్గం

**శ్రీహరికోట (తడ), నవంబర్ 18 ప్రభాతవార్త:** శ్రీహరికోటలో శుక్రవారం ప్రైవేటు రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ప్రారంభ్ పేరుతో స్కైరూట్ ఏరో స్పేస్ సంస్థ ఒక రాకెట్‌ను తయారు చేసి మూడు పేలోడ్లను మన శ్రీహరికోట నుంచి ప్రయోగించింది. ఇది నిజంగా ప్రారంభ్ ఉత్సవంగా మారింది. ఇక్కడ పలువురి నోట పండగ వాతావరణం అంటూ మాట్లాడించింది. శ్రీహరికోటకు రాకెట్ ప్రయోగాలు కొత్త కాదు. అయితే ఒక ప్రైవేటు వారు తమ రాకెట్‌ను ఇక్కడి నుంచి ప్రయోగించడం విశేషం. ప్రపంచంలోనే అంతరిక్ష పరిశోధనలో మూడో స్థానం కోసం పోటీపడుతున్న భారత్ అనేక ఉపగ్రహాల ప్రయోగాలకు శుక్రవారం ఒక సరికొత్త మార్గం కనుక్కున్నట్లయింది. రాబోయే నాలుగు వారాల్లోనే రెండు ప్రైవేటు రాకెట్లు శ్రీహరికోట నుంచి నింగికి ఎగురుతాయని అంతరిక్ష పరిశోధనా పెద్దలు శుక్రవారం సగర్వంగా ప్రకటించారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ రెండేళ్ల ముందు ఇన్‌స్పేస్‌తో కలిసి అడుగులు వేయడం మొదలు పెట్టింది. అప్పటి నుంచి ఇస్రో, ఇన్‌స్పేస్‌ల అవగాహన ప్రైవేటు మార్గాలకు సులువైన దారి చూపించింది. ఇప్పటికే యూకేకి చెందిన ఎక్కువ ఉపగ్రహాలను మన ఎల్‌వీఎం-3 రాకెట్ల ద్వారా ప్రయోగిస్తూ వాణిజ్య లాభాలను ఆర్జించిన ఇస్రో ఇప్పుడు ప్రైవేటు రాకెట్లను ఎక్కువ సంఖ్యలో మన రాకెట్ ప్రయోగ వేదిక శ్రీహరికోట నుంచి ప్రయోగించడం ప్రారంభమైంది. ఒకవైపు అంతా ప్రైవేటీకరణ జరుగుతుందన్న ఆందోళన కనిపిస్తున్నా వరుస ప్రయోగాలతో ఇది ఇస్రోకు, అందులో పనిచేసే వేలమందికి ఉపయోగకరంగా ఉంటుందని నమ్ముతున్నారు. ఇప్పుడు కాక పోయినా పదవీ విరమణ తర్వాత కూడా తమ విజ్ఞానాన్ని ప్రైవేటు సంస్థలు ఉపయోగించు కుంటాయన్న నమ్మకంతో ఉన్నారు. పైగా ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి రంగాలకు స్పేస్ టెక్నాలజీ కూడా అభివృద్ధి చెందుతుందన్న ఆశలు చిగురిస్తున్నాయి. పైగా విద్యార్థులకు కూడా ఇది ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్న నమ్మకం. శుక్రవారం ప్రైవేటు రాకెట్ ప్రయోగాన్ని శ్రీహరికోటలోని మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి జితేంద్రసింగ్ వీక్షించారు. కేంద్రప్రభుత్వం ప్రైవేటు వారికి ఎంత సహకరిస్తుందో ఈ సంఘటన ఉదాహరణగా నిలిచింది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, ఇన్‌స్పేస్ ఛైర్మన్ పవన్‌గోయంక కూడా ప్రైవేటు వారిని అభినందించడమే కాకుండా వెన్నుతట్టి అభినందించారు.

వీరితో పాటు షార్ డైరెక్టర్ ఎ. రాజరాజన్, వీఎస్ఎస్‌సీ డైరెక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్, ఇస్ట్రాక్ డైరెక్టర్ డీఎన్ రామ కృష్ణ, ఇన్ స్పేస్ డైరెక్టర్లు రాజీవ్ జ్యోతి, డాక్టర్ ప్రపుల్లా జైన్, స్కైరూట్ సీఈఓ పవన్‌కుమార్ చందన, స్కైరూట్ ప్రతినిధి నాగభరత్ డాకాలు పాల్గొన్నారు. పవన్, భరత్‌లను అభినందించారు.



# యుపిఎకు ఉద్ధవ్ గుడ్‌బై?

## సావర్కర్‌పై రాహుల్ వ్యాఖ్యలతో ఉద్ధవ్ వర్గం నిరసన

**సావర్కర్ సిద్ధాంతాన్నే అనుసరిస్తామన్న ఉద్ధవ్ వర్గం ఎంపీలు**

**ముంబయి, నవంబరు 18:** హిందూత్వ సిద్ధాంతకర్తగా పేరున్న విడి సావర్కర్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలు మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. రాహుల్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన బిజెపి, శివసేన షిండే వర్గం మహారాష్ట్ర రాజకీయాల్లో హిందూత్వ అజెండాకు తామే నిజమైన వారసులమని ప్రకటించుకునే యత్నంలో ఉద్ధవ్ ఠాక్రేపైనా విమర్శలు గుప్పించాయి. కాంగ్రెస్ పట్ల ఉద్ధవ్ నేతృత్వంలోని శివసేన మెతక వైఖరి అవలంభిస్తోందని విమర్శించాయి. శివసేన వ్యవస్థాపకుడు బాల్‌ఠాక్రే హిందూత్వ సిద్ధాంతానికి వ్యతిరేకంగా ఉద్ధవ్ వెళ్తున్నారని దుయ్యబట్టాయి. దాంతో, ఉద్ధవ్ నేతృత్వంలోని శివసేన ఆత్మరక్షణలో పడినట్టయింది. సావర్కర్‌పై రాహుల్ వ్యాఖ్యలతో శివసేన ఉద్ధవ్ వర్గం కాంగ్రెస్‌తో తెగతెంపులకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్, ఎన్‌సిపితో కలిసి మహా వికాస్ అఘాడీ పేరుతో శివసేన కూటమి ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల షిండే వర్గం తిరుగుబాటు చేసేవరకూ ఉద్ధవ్ నేతృత్వంలోని కూటమి మహా రాష్ట్రలో అధికారం చెలాయించింది. సావర్కర్‌ను తమ సిద్ధాంతకర్తగా భావించే శివసేన.. రాహుల్ వ్యాఖ్యలపై మండి పడుతోంది. శివసేన ఉద్ధవ్ వర్గానికి చెందిన ఎంపి సంజయ్‌రౌత్ ఇప్పటికే తాము కూటమిలో కొనసాగలేమని అన్నారు. మరో ఎంపి అరవింద్ సావంత్ కూడా ఆయనతో గొంతు కలిపారు. అయితే, దీనిపై తుది నిర్ణయం ఉద్ధవ్‌దేనని వారు స్పష్టం చేశారు. సావర్కర్ సిద్ధాంతాన్ని తాము విశ్వసిస్తామని సంజయ్ రౌత్ తేల్చి చెప్పారు. అందుకు తాము ప్రాధాన్యత ఇస్తామని కూడా ఆయన అన్నారు. ఇదే అంశంపై ఉద్ధవ్ కుమారుడు ఆదిత్య ఠాక్రేను ప్రశ్నించగా..ఉద్ధవ్, సంజయ్‌రౌత్ ఏం చెప్పారో అదే తమ విధానమని స్పష్టం చేశారు. సావర్కర్ విషయంలో ఉద్ధవ్‌ఠాక్రే గురువారమే తన వైఖరిని స్పష్టం చేశారు. విడి సావర్కర్ అంటే తమకు అపార గౌరవం ఉందని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్‌ఠాక్రే అన్నారు. అలాంటి వ్యక్తిపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను సమర్థించబోనని తెలిపారు. అదే సమయంలో బిజెపిపైనా విమర్శలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడైన సావర్కర్‌కు కేంద్రం ఎందుకు భారత రత్న ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలను ఉద్ధవ్ ఠాక్రే తప్పుబట్టారు. సావర్కర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలను అంగీకరించబోనని చెప్పారు. సావర్కర్ అంటే తమకు ఎనలేని అభిమానం ఉందని, అది ఎన్నటికీ చెదిరిపోదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బిజెపి విమర్శలనూ తిప్పికొట్టారు. తమను విమర్శించే ముందు, జమ్మూకశ్మీర్‌లో పిడిపితో కలిసి అధికారం ఎలా పంచుకున్నారో సమాధానం చెప్పాలని బిజెపిని డిమాండ్ చేశారు. పిడిపి నేతలు 'భారత్ మాతాకీ జై' అని ఎప్పటికీ నినదించరని, అలాంటివారితో ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేశారని బిజెపిని ఠాక్రే ప్రశ్నించారు. మహారాష్ట్రలో ఈ ఏడాది జూన్ వరకు కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి ఉద్ధవ్ ప్రభుత్వాన్ని నడిపిన విషయం తెలిసిందే.



# ఇకపై సుప్రీంకోర్టులో నిత్యం బెయిల్ విచారణ

**న్యూఢిల్లీ, నవంబరు 18:** పెండింగ్‌లో ఉన్న బెయిల్, బదలీ పిటిషన్లను వేగవంతంగా విచారించేందుకు సుప్రీంకోర్టు సిజె జస్టిస్ డివై చంద్రచూడ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులో ప్రస్తుతం పనిచేస్తున్న 13 బెంచ్‌లు, ప్రతి రోజు కోర్టు కార్యకలాపాలు ప్రారంభం కాగానే, 10 బెయిల్, 10 బదలీ పిటిషన్లను విచారించాలని సూచించారు. క్రిస్మస్ నాటికి ఈ విభాగాల్లో పెండింగ్ పిటిషన్ల విచారణ పూర్తిచేయాలన్నారు. అందరు న్యాయమూర్తులతో సమావేశమైన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. ట్రాన్స్‌ఫర్ పిటిషన్లలో అత్యధికంగా కటుంబ, వివాహ బంధానికి సంబంధించిన వివాదాలు ఉన్నాయి. వీటిల్లో లిటిగెంట్లు సాధారణంగా ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి కేసును బదిలీ చేయాలని కోరుతుంటారు. ఈ కేసుల్లో న్యాయ సంబంధమైన చిక్కులు పెద్దగా ఉండవు. కానీ సుప్రీంకోర్టులో పెండింగ్ పడిపోతాయి. ఈ నేపథ్యంలో సిజె డివై చంద్రచూడ్ మాట్లాడుతూ "3వేలు ట్రాన్స్‌ఫర్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. 13 బెంచ్‌ల్లో ఉన్న ప్రతి ఒక్కరూ నిత్యం 10 కేసులను విచారిస్తే వారానికి 650 పూర్తిచేయవచ్చు. ఐదు వారాల్లో ట్రాన్స్‌ఫర్ పిటిషన్లు ముగిసిపోతాయి" అని పేర్కొన్నారు. బెయిల్ పిటిషన్లనూ అదే విధంగా విచారించాలని ఆయన సూచించారు.

# ఇన్‌స్టాగ్రామ్ ఫొటోలతో ఎన్నికల విధుల నుండి డిబార్ అయిన ఐఎఎస్ అధికారి



**గాంధీనగర్, నవంబరు 18:** తన విధులకు సంబంధించి సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టి ఇబ్బందుల్లో పడ్డారో ఐఎఎస్ అధికారి. ఆ పోస్ట్ కారణంగా ఆయనను కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల విధుల నుంచి తప్పించినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ కేడర్‌క్ చెందిన ఐఎఎస్ అధికారి అభిషేక్ సింగ్‌ను ఇసి గుజరాత్ ఎన్నికలకు పరిశీలకుడిగా నియమించింది. అహ్మదాబాద్‌లో బాపునగర్, అసర్వా అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆయన జనరల్ అబ్జర్వర్‌గా వెళ్లారు. అయితే ఈ విషయాన్ని తెలియజేస్తూ అభిషేక్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. దీంతో పాటు అధికారిక వాహనం పక్క నిలుచున్న ఫొటో, తన బృందంతో కలిసి ఉన్న రెండు ఫొటోలను సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. ఇది కాస్తా ఎన్నికల సంఘం దృష్టికి చేరడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఇసి అభిషేక్‌పై చర్యలు చేపట్టింది. ఆ ఐఎఎస్ అధికారి ఇన్‌స్టా పోస్ట్‌ను తీవ్రంగా పరిగణిస్తున్నాం. అధికారిక హోదాను ఆయన పబ్లిసిటీ స్టంట్‌గా ఉపయోగించుకున్నారు. ఆయనను తక్షణమే అబ్జర్వర్ విధుల నుంచి తొలగిస్తున్నాం అని ఇసి వెల్లడించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అంతేగాక తదుపరి ఆదేశాలు వచ్చేంతవరకు ఎన్నికల సంబంధిత విధుల్లోకి తీసుకోకుండా అభిషేక్‌ను డీబార్ చేసినట్లు తెలుస్తోంది. తక్షణమే నియోజకవర్గాన్ని వదిలి వెళ్లిపోవాలని ఇసి ఆదేశించింది. అబ్జర్వర్‌గా ఆయనకు కేటాయించిన ప్రభుత్వ సదుపాయాలను కూడా తొలగించినట్లు సమాచారం. అభిషేక్ స్థానంలో మరో ఐఎఎస్ అధికారిని నియమించినట్లు ఇసి వర్గాలు పేర్కొన్నాయి.

# ఆప్ ప్రభుత్వంతో ముదిరిన వివాదం



## ప్రభుత్వ కార్యాలయానికి ఎల్‌జి సీల్ !

**న్యూఢిల్లీ, నవంబరు 18:** దేశ రాజధాని ఢిల్లీలో లెఫ్టినెంట్ గవర్నర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం మధ్య విబేధాలు నానాటికీ ముదురుతున్నాయి. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారంటూ ఢిల్లీ ప్రభుత్వ మేధో సంస్థ డైలాగ్ అండ్ డెవలప్‌మెంట్ కమిషన్ ఆఫ్ ఢిల్లీ (డిడిసిడి) వైస్ ఛైర్మన్ జాస్మిన్ షా విధులు నిర్వర్తించకుండా ఎల్‌జి వికె సక్సేనా ఆంక్షలు విధించారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాల మేరకు షా కార్యాలయాన్ని సీల్ చేశారు. డిడిసిడి వైస్ ఛైర్మన్ షా, ఆమ్ ఆద్మీ పార్టీ అధికారిక ప్రతినిధిగా వ్యవహరిస్తూ, రాజకీయ ఉద్దేశాలతో తన ప్రభుత్వ కార్యాలయాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపై బిజెపి ఎంపి పర్వేశ్ వర్మ ఎల్‌జికి ఫిర్యాదుచేశారు. దీంతో ఈ ఆరోపణలపై స్పందించాలంటూ ప్రణాళిక విభాగం డైరెక్టర్ ఆయనకు షోకాజ్ నోటీసులు జారీచేశారు. కానీ రెండు సార్లు అవకాశాలిచ్చినా ఆయన నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అయితే ఈ నోటీసులకుగానూ జాస్మిన్ షా తన సమాధానాన్ని ప్రణాళిక విభాగ డైరెక్టరుకు బదులుగా ఆ శాఖ మంత్రికి సమర్పించినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. దీంతో షా స్పందన తెలుసుకునేందుకు ఎల్‌జి ఆఫీసు ఈ నెల 4న ముఖ్యమంత్రి కార్యాలయానికి లేఖ రాసింది. ఈ లేఖకు సిఎం ఆఫీసు నుంచి ఇప్పటి వరకు సమాధానం రాకపోవడంతో లెఫ్టినెంట్ గవర్నర్ ఆగ్రహానికి గురైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే డిడిసిడి వైస్ ఛైర్మన్ షా తన బాధ్యతలు నిర్వర్తించకుండా ఆయనపై ఆంక్షలు విధిస్తూ ఎల్‌జి ఆదేశాలు జారీచేశారు. ఆయనకు కేటాయించిన సిబ్బందితోపాటు ఇతర సదుపాయాలను ఉపసంహరిస్తున్నట్లు ఎల్‌జి ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వుల మేరకు జాస్మిన్ షా కార్యాలయాన్ని సీల్ చేశారు.



# విమానం కూల్చివేత కేసు ఎనిమిదేళ్ల తర్వాత న్యాయం

**ఆమ్‌స్టర్‌డ్యామ్, నవంబరు 18:** ఒకరు కాదు, ఇద్దరు కాదు ఏకంగా 298 మంది మృతికి కారణమైన నిందితులకు ఆలస్యంగా అయినా కఠిన శిక్ష పడింది. ఎంహెచ్17 మలేషియా ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ ఘటనలో నెదర్లాండ్స్ కోర్టు ఇద్దరు రష్యన్లు, ఒక ఉక్రెయిన్ వేర్పాటువాదికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. 2014 జులై 17న నెదర్లాండ్స్‌లోని ఆమ్‌స్టర్‌డ్యామ్ నుంచి మలేషియాలోని కౌలాలంపూర్‌కు బయలుదేరిన బోయింగ్ 777 విమానాన్ని రష్యా అనుకూల ఉక్రెయిన్ వేర్పాటువాదులు బక్ మిస్సైల్ ప్రయోగించి, కూల్చేశారు. విమానం ఉక్రెయిన్ భూభాగంలో కూలిపోయింది. ఈ ఘటనలో ప్రయాణికులు, సిబ్బందితో పాటు మొత్తం 298 మంది మరణించారు. ఈ కేసుకు సంబంధించి మరో వ్యక్తిని నిర్దోషిగా విడుదల చేసింది డచ్ కోర్టు. కోర్టు తీర్పుపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ హర్షం వ్యక్తంచేశారు. ఈ ఘటనలో రష్యా పాత్ర ఉందని బాధిత కుటుంబాలు పేర్కొంటు న్నాయి. నెదర్లాండ్స్‌కు చెందిన 196 మంది, 43 మంది మలేషియన్ వాసులు, 38 మంది ఆస్ట్రేలియా, 10 దేశాల ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 654, ఐదుగురు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,67,967

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 654 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,67,967కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,30,380 మంది కోలుకోగా 7034 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,553కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,34,891కి చేరగా,79,85,630మంది వరకు కోలుకున్నారు.1,48,402మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,24,839కి చేరింది.అందులో 67,51,383మంది కోలుకున్నారు.71,443మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,70,642కి చేరింది. అందులో 40,28,731మంది కోలుకున్నారు.40,302మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,93,713కి చేరింది.అందులో 35,55,086మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# రాహుల్ గాంధీని బాంబు పెట్టి చంపుతాం

## ఇండోర్‌లో లేఖ కలకలం

**ఇండోర్, నవంబరు 18:** రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడమే



లక్ష్యంగా కాంగ్రెస్ అగ్రనేత, ఎంపి రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర చేపట్టిన విషయం విదితమే. కన్యాకుమారి నుంచి మొదలైన ఈ యాత్ర కశ్మీర్ వరకు సాగనుంది. ఇప్పటికే తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహా రాష్ట్రల్లో ముగిసి ప్రస్తుతం మధ్యప్రదేశ్‌కు చేరుకుంది. రైతులు, కూలీలు, విద్యార్థులు అందరిని కలుసు కుంటూ, వారి కష్టాలను తెలుసుకుంటూ రాహుల్ గాంధీ ముందుకు సాగుతున్నారు. ఇప్పటి వరకు పాదయాత్ర జరిగిన అన్ని రాష్ట్రాల్లో రాహుల్ గాంధీ జోడో యాత్ర ఎలాంఇ ఆటంకాలు లేకుండానే ప్రశాంతంగా సాగింది. కానీ ఇటీవల మహారాష్ట్ర నుంచి ఈ యాత్ర మధ్యప్రదేశ్‌కు చేరుకుంది. ఈ తరుణంలో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఓ స్వీట్ షాప్‌లో సంచలన లేఖ బయటపడింది. రాహుల్ గాంధీని బాంబు పెట్టి చంపుతామంటూ ఓ లేఖ స్వీట్‌షాప్లఓ దొరకడం కలకలం రేపుతోంది. బెదిరింపు లేఖ బయటపడడంతో వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. రాహుల్ గాంధీకి భద్రత కట్టుదిట్టం చేశారు. ఈ లేఖ ఎవరిక్కడ పెట్టారని, స్వీట్ సాప్ దాని పరిసర ప్రాంతాల్లోని సిసి కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అయితే ఈ నెల 24వ తేదీన ఇండోర్‌లోని ఖల్సా స్టేడియంలో రాహుల్ గాంధీ రాత్రి బస చేయనున్నారు. అయితే ఎవరో కావాలనే ఈ లెటర్ పెట్టారని పోలీసులు భావిస్తున్నారు. దర్యాప్తు మాత్రం సీరియస్‌గా చేస్తామని తెలిపారు. దీంతో 24వ తేదీ ఏం జరుగుతోంది అని ఉత్కంఠ మాత్రం నెలకొంది.

# ఖండాంతర క్షిపణి పరీక్ష నిర్వహించిన ఉత్తరకొరియా

- అమెరికా ప్రధాన భూభాగాన్ని తాకగలదన్న జపాన్
- అణ్వాయుధాలను మోసుకువెళ్లగలదన్న దక్షిణ కొరియా

**సియోల్, నవంబరు 18:** ఉత్తర కొరియా శుక్రవారం ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి(ఐసిబిఎం) పరీక్ష నిర్వహించింది. అది అమెరికా ప్రధాన భూభాగాన్ని తాకగలదని జపాన్ రక్షణశాఖమంత్రి యసుకజు హమదా తెలిపారు. ఆ క్షిపణి 15,000 కిలోమీటర్ల లక్ష్యాలను ఛేదించగలదని ఆయన పేర్కొన్నారు. ఆ క్షిపణి జపాన్‌కు చెందిన హొక్కయిదో దీవి ఉత్తరాన, ఒషిమా ఒషిమా దీవి పశ్చిమాన 200 కిలోమీటర్ల దూరంలో ల్యాండైంది. అది తమ సముద్ర జలాల్లో పడిందని జపాన్ ప్రధాని ఫ్యూమియో కిషిదా ప్రకటించారు. తాము సహజంగానే తీవ్ర నిరసన తెలుపుతున్నామని, అయినా ఉత్తరకొరియా మాత్రం పదేపదే రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని ఆయన అన్నారు. దక్షిణ కొరియా రక్షణశాఖ కూడా ఉత్తర కొరియా పరీక్షించింది ఐసిబిఎం అయి ఉంటుందని పేర్కొంది. అది అణు వార్‌హెడ్‌ను మోసుకు వెళ్లగలదని కూడా తెలిపింది. గురువారం స్వల్పశ్రేణి క్షిపణిని పరీక్షించిన ఉత్తర కొరియా ఆ తర్వాత వెనువెంటనే ఐసిబిఎంను పరీక్షించడంతో పొరుగు దేశాలైన జపాన్, దక్షిణ కొరియా ఆందోళన చెందుతున్నాయి. తమ ప్రాంతంలో అమెరికా సైనికుల ఉనికిని పెంచితే..అందుకు ఘాటుగా బదులిస్తామని ఉత్తర కొరియా



విదేశాంగమంత్రి చోసన్ హుయి హెచ్చరించిన మరుసటి రోజే ఐసిబిఎం పరీక్ష నిర్వహించడం గమనార్హం. గత రెండు నెలల్లో ఉత్తర కొరియా 50కిపైగా క్షిపణి పరీక్షలు నిర్వహించింది. వాటిలో అధికభాగం స్వల్ప శ్రేణివి కాగా, కొన్ని దీర్ఘశ్రేణివి కూడా ఉన్నాయి. అమెరికా లోని ప్రతి అంగుళాన్నీ తాకేలా అణ్వా యుధాలను మోసు కు వెళ్లే క్షిపణులను తయారు చేయాలన్న లక్ష్యంతో ఉత్తర కొరియా పదేపదే క్షిపణి పరీక్షలు జరుపుతున్నట్లుగా భావిస్తున్నారు.

# ఉజ్జయిని మహాకాళ్ మందిర్‌లో సెల్‌ఫోన్‌ల వినియోగంపై నిషేధం

**భోపాల్, నవంబరు 18:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ప్రవేశించి ఉజ్జయిని మహాకాల్ ఆలయం దారిలో వెళ్లడానికి వారం రోజుల ముందే రాజకీయంగా ఓ వివాదం భగ్గుమన్నది. అదేమంటే.. మహాకాళ్ మందిర్ అధికార యంత్రాంగం కొన్ని రోజుల ముందే ఆలయం గర్భగుడిలో సెల్‌ఫోన్ల వాడకాన్ని నిషేధించింది. ఆలయం లోపల భాగాన్ని చిత్రించడాన్ని నిరోధించడానికే ఆలయం అధికారయంత్రాంగం ఈ విధమైన నిషేధాన్ని అమలు చేసింది. అయితే ఈ వ్యవహారాన్ని రాహుల్‌గాంధీ యాత్రతో ప్రతిపక్ష కాంగ్రెస్ ముడిపెట్టింది. పైగా ఉద్దేశపూర్వకంగానే ఆలయం లోపల సెల్‌ఫోన్ వినియోగాన్ని నిషేధించారని కాంగ్రెస్ పార్టీ అంటున్నది. భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్‌గాంధీ వచ్చేనెల మొదటివారంలో మహాకాళ్ ఆలయాన్ని సందర్శించి పూజలు చేయాల్సి ఉన్నది. మహాకాళ్ మందిర్‌లో తమ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రార్థనలు, పూజలు జరపకుండా ఉండేందుకే రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఒత్తిడి కారణంగానే దేవాలయం మేనేజ్‌మెంట్ ఆలయం గర్భగుడిలో సెల్‌ఫోన్‌లను ఉపయోగించారదని నిషేధం విధించిందని మాజీ న్యాయశాఖమంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే పిసి శర్మ ఆరోపించారు. ఇంతెందుకు వారం రోజుల క్రితం తాను అదే ఆలయానికి వెళ్లి దర్శనం చేసి పూజలు చేసినప్పుడు ఇటువంటి నిషేధం ఏదీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఆలయంలో జరిపే పూజలు, ప్రార్థనల సందర్భంగా ఎటువంటి ప్రచారం లభించకూడదనే ఇటువంటి తక్షణ నిర్ణయం బిజెపి ప్రభుత్వం తీసుకున్నదని స్పష్టమవుతున్నది. అలాగే మరో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సజ్జన్‌సింగ్ వర్మ మాట్లాడుతూ.. ఆకస్మాత్తుగా మహాకాళ్ మందిర్ అధికార యంత్రాంగం తీసుకున్న నిర్ణయం వెనక బిజెపి ఉద్దేశమేమిటో స్పష్టంగా అర్థం అవుతున్నదని అన్నారు. అయితే బిజెపి ఎత్తుగడలేవీ భారత్ జోడో యాత్రపై, కాంగ్రెస్ పార్టీపై ప్రభావం చూపబోవని సజ్జన్ సింగ్ అన్నారు. ఇదిలా ఉండగా.. మహాకాల్ మందిర్‌లో సెల్‌ఫోన్‌ల వినియోగంపై నిషేధం విధించింది మందిర కమిటీ అధికార యంత్రాంగమే తప్ప రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కాదని, అయితే దీన్ని రాజకీయంతో ముడిపెట్టడం చాలా తప్పని రాష్ట్ర హోంమంత్రి నరోత్తం మిశ్రా అన్నారు.

# రాజీవ్‌గాంధీ హంతకుల విడుదలపై రివ్యూ పిటిషన్ వేసిన కేంద్రం

న్యూఢిల్లీ: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్య కేసులో ఆరుగురు దోషులను విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది. దోషులను విడుదల చేయడంపై తమ వాదన వినిపించేందుకు అవకాశం కల్పించాలని, తీర్పును సమీక్షించాని పిటిషన్‌లో కోరింది. వాదనలు వినకుండా దోషులను విడుదల చేయడం..సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని పిటిషన్‌లో పేర్కొంది. రాజీవ్ హత్య కేసులో దోషులందరినీ విడుదల చేస్తూ సుప్రీంకోర్టు ఈ నెల 11న జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేంద్రం సమీక్ష పిటిషన్ వేసింది. కేంద్ర ప్రభుత్వ వాదన వినకుండానే తీర్పు వెల్లడించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. విషయం దేశ మాజీ ప్రధానికి సంబంధించినదని, ఆదేశాలు జారీ చేసే ముందు కేంద్రం తరఫు వాదనలను వినాల్సిన అవసరం ఉందని సమీక్ష పిటిషన్‌లో పేర్కొంది. సుప్రీంకోర్టు ముందు దాఖలైన పిటిషన్ల విషయంలో ఎక్కడా కేంద్ర ప్రభుత్వాన్ని కక్షిదారుగా చేర్చకపోవడాన్ని ప్రస్తావించింది. రాజీవ్ హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న ఆరుగురు దోషులు..నళిని, మురుగన్, సంథన్, రాబర్ట్ పయాస్, ఆర్‌పి రవిచంద్రన్, జయకుమార్‌లను విడుదల చేయాలని జస్టిస్ గవాయి, జస్టిస్ బివి నాగరత్నంలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ నెల 11న ఆదేశించిన విషయం తెలిసిందే. ఇతర కేసులేవీ వీరిపై విచారణలో లేనిపక్షంలో విడుదల చేయవచ్చునని ధర్మాసనం సూచించింది. దాంతో, వారంతా ఇటీవలే జైళ్ల నుంచి విడుదలయ్యారు. విడుదలైన ఆరుగురు దోషుల్లో నలుగురు శ్రీలంక జాతీయులని, మాజీ ప్రధానిని హత్యగావించిన విదేశీ తీవ్రవాదులకు శిక్ష తగ్గించడం అంతర్జాతీయంగా ప్రభావం చూపుతుందని పేర్కొంది. ఇది భారత సార్వభౌమత్వానికి సంబంధించిన అంశమని తెలిపింది.

**రిజిస్ట్రారు వారి కార్యాలయము, అసాంఘిక కార్యకలాపాల (నియంత్రణ) ట్రిబ్యునల్, ఛాంబర్ నెం.15, గ్రౌండ్ ఫ్లోర్, బ్లాకు 'ఎ' ఢిల్లీ హై కోర్టు, న్యూఢిల్లీ-110503**

RE: ప్రకటన నెం.S.O.4559(E) తేది: 27వ సెప్టెంబరు 2022 యందు అసాంఘిక కార్యకలాపాలు (నియంత్రణ), 1967 విభాగం 3 ఉపవిభాగము (1) మరియు (3) ల యందు నోటిఫికేషను నెం.S.O.4758(E) తేది: 06 అక్టోబరు, 2022 ద్వారా చదువదగు విధంగా గల చట్టాల ద్వారా ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (PFI) మరియు దాని యొక్క సహచర సంస్థలు లేదా అనుబంధ లేదా ఫ్రంట్‌లు రిహాబ్ ఇండియా ఫౌండేషన్ (RIF), క్యాంపస్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (CFI), ఆల్ ఇండియా ఇమామ్స్ కౌన్సిల్ (AIIC), నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ (NCHRO), నేషనల్ ఉమెన్స్ ఫ్రంట్, జూనియర్ ఫ్రంట్, ఎంపవర్ ఇండియా ఫౌండేషన్ అండ్ రీహాబ్ ఫౌండేషన్, కేరళలను 28వ సెప్టెంబరు 2022 యందు ప్రకటిస్తుంది.

To,

**పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (PFI) మరియు దాని సహచర సంస్థలు లేదా అనుబంధ సంస్థలు లేదా ఫ్రంట్‌లు**

కేంద్ర ప్రభుత్వము అసాంఘిక కార్యకలాపాలు (నియంత్రణ) చట్టము, 1967 (37 ఆఫ్ 1967) యందలి విభాగము 3 ఆఫ్ ఉప విభాగము (1) మరియు (3)ల యందు ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ (ఇక మీదట "ది యాక్టు"గా వ్యవహరింపబడునది) పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (PFI) మరియు దాని సహచరులు లేదా అనుబంధములు లేదా ఫ్రంట్‌లను నోటిఫికేషను నెం. S.O.4559(E), తేది: 27వ సెప్టెంబరు, 2022 (భారత అధికార రాజపత్రము, ఎక్స్ట్రార్డినరీ పార్టు-(ii) విభాగము 3(ii) ద్వారా ప్రకటించినది.

మరియు ఇదిలాఉండగా, గెజిట్ నోటిఫికేషన్ నెం.S.O.4758(E), తేది: 6వ అక్టోబరు, 2022 (భారత అధికార రాజపత్రము, ఎక్స్ట్రార్డినరీ పార్టు-(ii) విభాగము 3(ii) యందు చట్టపు విభాగము 5 ఉప విభాగము (1) యందు చట్టపు విభాగము 4 ఉప విభాగము (1) యందు ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ, కేంద్ర ప్రభుత్వము గౌ॥ Mr. జస్టిస్ దినేష్ కుమార్ శర్మ, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తితో ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడం జరిగింది మరియు పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (PFI) మరియు దాని యొక్క సహచర సంస్థలు లేదా అనుబంధ సంస్థలు లేదా ఫ్రంట్‌లు అయిన రీహాబ్ ఇండియా ఫౌండేషన్ (RIF), క్యాంపస్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (CFI), ఆల్ ఇండియా ఇమామ్స్ కౌన్సిల్ (AIIC), నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ (NCHRO), నేషనల్ ఉమెన్స్ ఫ్రంట్, జూనియర్ ఫ్రంట్, ఎంపవర్ ఇండియా ఫౌండేషన్ అండ్ రీహాబ్ ఫౌండేషన్, కేరళలను "అసాంఘిక సహచర సంస్థలు"గా తెలుపబడిన చట్టపు విభాగము 4 ఉప విభాగము (1) ద్వారా సరైన కారణములు గలవిగా ప్రకటించేందుకు న్యాయ నిర్ణేతగా నియమించడమైనది. కావున ప్రస్తుతం, చట్టపు విభాగము 4 ఉప విభాగము (2) క్రింద ఈ ప్రకటన సర్వీసు తేదీ నుండి 30 రోజులలోపుగా మీ యొక్క సహచార సంస్థలను చట్టపు విభాగము 4(3) క్రింద న్యాయనిర్ణేత ద్వారా ఎందుకు ఇట్టి ప్రకటనను నిర్ధారిస్తూ ఉత్తర్వులను జారీ చేయకూడదో తెలుపగలరని పిలుపునివ్వబడుచున్నది.

ఒకవేళ, ఏవేని అభ్యంతరములు/ప్రత్యుత్తర అఫిడవిట్లు ఉన్నట్లయితే, వాటిని ట్రిబ్యునల్ యొక్క తదుపరి విచారణ తేదీకి ముందుగా దిగువ సంతకందారు కార్యాలయము ఛాంబర్ నెం.15, గ్రౌండ్ ఫ్లోర్ 'ఎ' బ్లాకు, ఢిల్లీ హైకోర్టు, షేర్‌షా రోడ్డు, న్యూఢిల్లీ-110503 వారి ఎదుట ఫైల్ చేయవచ్చును/సమర్పించవచ్చును. ఒకవేళ అట్టి అభ్యంతరములు/ప్రత్యుత్తరములు మరియు పత్రాలు ప్రాంతీయ భాషల్లో ఉన్నట్లయితే, ఆంగ్లంలో తర్జుమా చేసిన కాపీలను జతపరచవలెను.

మీరు 08.12.2022న సా.4.00 గం.లకు ట్రిబ్యునల్ ఎదుట కోర్టు గది నెం.24, గ్రౌండ్ ఫ్లోర్ 'ఎ' బ్లాకు, ఢిల్లీ హైకోర్టు, షేర్‌షా రోడ్డు, న్యూఢిల్లీ-110503 వారి ఎదుట తదుపరి విచారణ ప్రక్రియ నిమిత్తం అధీకృత వ్యక్తి ద్వారా హాజరు కావచ్చును.

31వ అక్టోబరు, 2022 తేదీన అసాంఘిక కార్యకలాపాలు (నియంత్రణ) ట్రిబ్యునల్, ఢిల్లీ హైకోర్టు, న్యూఢిల్లీ యందు నా యొక్క చేవ్రాలు మరియు సీలు వేయబడి జారీ చేయబడినది.

(రీతేష్ సింగ్)
రిజిస్ట్రారు
అసాంఘిక కార్యకలాపాలు (నియంత్రణ) ట్రిబ్యునల్

DP/9403/2022



# 24 నుంచి మార్గశిరమాసోత్సవాలు

## భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి-జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్



ప్రభాతవార్త, విశాఖపట్నం

మార్గశిరమాసోత్సవాల్లో భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు తలెత్తకుండా అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ తెలి పారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మార్గశిరమాసోత్సవాలు సందర్భంగా శ్రీకనకమహాలక్ష్మి దేవ స్థానంలో జరుగు ఏర్పాట్లుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగతా11లో




### చంద్రబాబుకు అధికార దాహం

# తప్పు చేసిందేమీ లేదు

## ట్వీట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త



2024లో రాష్ట్ర ప్రజలు తనను ఎన్నుకోకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని చంద్రబాబు చేసిన ప్రకటన అతని స్వార్ధ ప్రయోజనాలకు, అధికార దాహానికి అద్దం పడుతోందని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం టీట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. చంద్రబాబు నాయకత్వంలో టీడీపీ స్వార్ధ ప్రయోజనాల కోసం, అధికారం కోసం ప్రాకులాడటం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదనిఅన్నారు. 2014 ఎన్నికల్లో టీడీపీ ఓటు వేయడమంటే ఓటు వృధా చేయడమేనని అన్నారు. కుప్పం ప్రజలు తరిమి కొట్టికప్పుడే చంద్రబాబుకు చివరి ఎన్నికలు అని అర్ధమయ్యిండాలని, అది మర్చిపోయి ఇప్పుడు 2024 చివరి ఎన్నికలు అని చెప్పుకోవడం అతని అవివేకమని అన్నారు. 40 సంవత్సరాల ఇండస్ట్రీ చంద్రబాబుకు ఇప్పటికైనా అర్ధమవ్వడం గొప్ప విషయమేనని అన్నారు. పది రోజులకోసారి రాష్ట్రానికి వచ్చిపోయే టూరిస్టు చంద్రబాబుకు గెలుపు ఓటములతో పనేముందని ఎద్దేవా చేశారు.

### అభివృద్ధి పథంలో నర్సాపురం

నర్సాపురంలో పలు అభివృద్ధిపనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభిస్తున్నారని విజయసాయిరెడ్డి తెలిపారు. వంద పడకల ఆస్పత్రి, ఫిషింగ్ హార్బర్, ఆక్వా యూనివర్సిటీ, ఆర్టీసీ బస్‌స్టాండ్‌లు ప్రారంభించనున్నాని వివరించారు. నర్సాపురం అభివృద్ధికి సీఎం చిత్త శుద్ధితో కృషిచేస్తున్నారన్నారు. స్థానిక ఎంపీ మాత్రం నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా, ఢిల్లీలో సంబంధంలేని కార్యక్రమాల్లో పాల్గొని, అక్రమంగా తాను సంపాదించుకున్న ధనాన్ని లెక్కపెట్టుకుంటూ కాలం గడుపుతున్నాడని పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ ముందంజ

## పరిశుభ్రతలో విశాఖ నగరం అద్భుతం-ఐఐపిఏ డైరెక్టర్ జనరల్ సురేంద్రనాథ్ త్రిపాఠి

ప్రభాతవార్త, విశాఖపట్నం



కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలులో ఆంధ్రప్రదేశ్ అందరికంటే ముందు వరుసలో ఉందని డైరెక్టర్ జనరల్, ఐఐపిఏ సురేంద్రనాథ్ త్రిపాఠి పేర్కొనా న్నరు. అడ్వాన్స్‌డ్ ప్రొఫెషనల్ ప్రోగ్రాం ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఏపిపిపిఏ) 48వ విజిట్‌లో భాగంగా 38 మంది సభ్యులున్న ఈ బృందం రెండవ రోజు పర్యటనలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ పి. రాజాబాబుతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో డైరెక్టర్ జనరల్ సురేంద్రనాథ్ త్రిపాఠి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అందరికంటే ఎక్కువగా సద్వినియోగం చేసుకుంటోందన్నారు. సచివాలయ వ్యవస్థ, గ్రామ వాలంటీర్ల ద్వారా గ్రామస్థాయిలో పనితీరు చాలా అద్భుతంగా ఉందని కొనియాడారు. రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ల పనితీరు చాలా బాగుందని తెలిపారు. ఎస్‌హెచ్‌జీ, అంగన్వాడీ వ్యవస్థ చాలా బాగా పనిచేస్తున్నాయని అన్నారు. డీబీటీ ద్వారా ప్రజలకు ఆర్థికంగా లబ్ధిచేకూర్చుట ద్వారా వారి జీవన స్థితి మెరగుపరచడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. అదే విధంగా స్వచ్ఛతలో విశాఖ నగరం ఎంతో అద్భుతంగా ఉందని కొనియాడారు. జీవీఎంసీ కమిషనర్ పి. రాజాబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జిల్లాలో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. విశాఖ జిల్లాలో 5స్టార రేటింగ్ జిల్లాగా నమోదయిందని



పేర్కొన్నారు. రోజుకు సమారు 900 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్,ను రిసైకిల్ చేయడానికి రీసైక్లింగ్ ప్లాంట్ కూడా అందుబాటులో ఉందన్నారు. జిల్లాలో ఎక్కడా మంచి నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సుమారు 80 నుంచి 90 లక్షల బహిళలకు ద్వారా రుణాల ద్వారా లబ్ధి పొంతున్నారన్నారు. జెసి కె.ఎస్.విశ్వనాథన్ మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ళు అందించడంలో ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. నాడు నేడు ద్వారా 11వందల పాఠశాలలు నిర్మించామని , కొత్తగా 321 నిర్మాణం జరుగుతున్నాయని చెప్పారు. అమ్మఒడి ద్వారా తల్లుల ఖాతాలో నేరుగా సొమ్ము జమ అవుతుందన్నారు. డ్రాపౌట్లను అరికట్టడంలో ఈ పథకం ఎంతగానో ఉపయోగపడిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎంఏవై, ఎస్ఎస్ఏ, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ, ఎన్‌ఆర్‌ఎల్‌ఎం, మిషన్ అంత్యోదయ, ఎస్‌బీఎం,ఎన్ఆర్ హెచ్ఎం పథకాల అమలుకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జాయింట్ కలెక్టర్ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.ఎన్.అలోక్, ప్రోగ్రాం డైరెక్టర్ ఐఐపిఏ, అడిషనల్ డైరెక్టర్ ఐఐపిఏ కుసుమ్ లతా, బృందంలోని కేంద్రంలోని వివిధ శాఖల అధికారులు, త్రివిధ దళాల ఉద్యోగులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పరిశ్రమల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, ప్రభాతవార్త

పరిశ్రమల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడంలో మరింత జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఇండస్ట్రీయల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐఎస్ఐ అనుమతి పొందిన వాటినే వాడాలని, దానికి సంబంధించిన అవగాహన కొరకు బ్యూరో ఆఫ్ ఇండస్ట్రీయల్





స్టాండర్స్, ప్రతినిధి వివరిస్తారని చెప్పారు. అచ్యుతాపురం పారిశ్రామిక వాడలో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేఇస సిఎస్ఆర్ నిధులతో దాన్ని నిర్వహించాలని ఆదేశించారు. పరవాడ ఫార్మసిటీలో సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు ఆరు ఎకరాల భూమిని మంజూరు చేసినట్లు చెప్పారు. అచ్యుతాపురం, ఎస్పీ జెడ్‌కు బస్సులు నడపాలని ఆర్టీసీ ఆర్ఎంను ఆదేశించారు. అంతకు ముందు ఆయన పెండింగ్ అప్లికేషన్స్ గురించి చర్చించారు. 25 పరిశ్రమలకు 680 లక్షలు ఇంటెన్సివ్ ఇచ్చినట్లు డిఐసి జనరల్ మేనేజర్ శ్రీధర్ తెలిపారు. అచ్చుతాపురం అనకాపల్లి రోడ్డు అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈఎస్ఐ ఆసుపత్రి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ ప్రతినిధి కృష్ణన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఐఎస్ఐ మిగతా11లో

# నాడు-నేడు ద్వారా విద్యాలయాల్లో ఉన్నత ప్రమాణాలు

## సాంఘీక సంక్షేమ శాఖామాత్యులు డాక్టర్ మేరుగ నాగార్జున



ప్రభాతవార్త, విశాఖపట్నం

నాడు-నేడు పతకం ద్వారా పాఠశాలలు, రెసిడెన్సియల్ స్కూల్స్, రెసిడెన్సియల్ కాలేజీలకు నూతన భవనాలతోపాటు అనేక మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చాయని సాంఘీక సంక్షేమశాఖామాత్యులు డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక ప్రభుత్వ అతిధిగృహంలో ఎస్‌సి రెసిడెన్సియల్ స్కూల్స్, కాలేజీల ప్రిన్సిపాల్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విద్య, మధ్యాహ్నం భోజనం, విద్యార్థులకు వసతి తదితర అంశాలపై చర్చించారు. అదే విధంగా నాడు-నేడు ద్వారా చేపట్టిన పనులపై సమీక్షించారు. అనంతరం మంత్రి చినగదిలి మండలంలో సాంఘీక సంక్షేమశాఖ బాలుర వసతి గృహంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వసతి గృహంలో రమాభాయి అంబేద్కర్ లైబ్రరీతోపాటు విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్యూరిఫై వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డిఏ ఛైర్మన్ అక్కరమాని విజయనిర్మల, రెల్లి కార్పొరేషన్ ఛైర్మన్‌వడ్డాది మధుసూదనరావు, ఎస్‌సి కార్పొరేషన్ జనరల్ మేనేజర్ సునీల్ రాజ్‌కుమార్, సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి, రమాభాయి అంబేద్కర్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు, జి అర్జున, డాక్టర్ బి. ఉదయకుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.





### గంజాయి విక్రయాలపై టాస్క్‌ఫోర్స్ కొరడా

పలు పోలీస్ పరిధిలో దాడి

ఐదుగురు అరెస్ట్.. 151.1 కేజీల గంజాయి స్వాధీనం

వార్త 6లో

### భీమిలీ బీచ్‌లో ఇద్దరు విద్యార్థులు గల్లంతు

ఇద్దరూ అనిట్స్ కాలేజీ ఇంజనీరింగ్ విద్యార్థులే-సరదాగా సముద్రంలో దిగితే మృత్యువు కబళించింది

ఆచూకీ కోసం విస్తృతంగా వెతుకులాట

వార్త 6లో

# గడపగడపకు సంక్షేమం, సాధికారత, సామాజిక న్యాయం దిశగా పనిచేస్తున్నాం

## రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



అనకాపల్లి , ప్రభాతవార్త

చేనుల పాలెం గ్రామాన్ని మరింత సస్యశ్యామలంగ తీర్చిదిద్దే దిశగా ఆలోచన చేస్తున్నామని మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 120కార్డులను పరిశీలించి లబ్దిదారులను పలకరించి వారికి ప్రభుత్వం మిగతా11లో



# ఐటీ అభివృద్ధికి సహకరించండి

## విశాఖ ఎంపీ సత్యనారాయణ కేంద్ర మంత్రికి లేఖలో వినతి



విశాఖపట్నం, నవంబర్ 18, ప్రభాతవార్త

విశాఖ ఐటీగా అభివృద్ధి చెందేందుకు అన్ని అర్హతలున్నాయని, అటువంటి విశాఖకు ఐటీఐఆర్, సీడీఏసీ మంజూరు చేయాలంటూ కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ లేఖలో విన్నవించారు. రుషికొండ ఐటీ సంస్థల అసోసియేషన్ ప్రతినిధులు ఎంపీకి విన్నవించిన నేపథ్యంలో.. ఎంపీ సత్యనారాయణ స్పందించి.. కేంద్ర మంత్రి అశ్వన్ వైష్ణవ్‌కు లేఖలో వివిధ అంశాలను పేర్కొన్నారు. ఏపీలో జీడీపీలో విశాఖ 9వ స్థానంలో వున్న పెద్ద నగరమని, అన్ని రకాలుగా అనుకూలంగా వున్న నగరమని ఆయన లేఖలోమిగతా11లో

# చెప్పాలని ఉంది చిత్ర యూనిట్ సందడి

అల్లిపురం, నవంబర్ 18, ప్రభాతవార్త



ప్రేమ , హాస్యం, ఎమోషనల్ కథాంశం తో మల్టీ జానర్ ఫిల్మ్‌గా రూపొందుతున్న చెప్పాలని ఉంది సినిమా డిసెంబర్వ 9న విడుదల కానుందని ప్రేక్షకులు అందరూ విజయవంతం చిత్రం మీరో యాష్ పూరి కోరారు. చెప్పాలని ఉంది చిత్ర యూనిట్ ప్రమోషనల్ టూర్‌లో భాగంగా శు క్రవారం డాబాగార్డెన్స్‌లో ఉన్న ఒక హోటల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా హీరో యష్ పూరి మాట్లాడుతూ ఈ సినిమా 6ఏళ్ల వయస్సు నుంచి 60ఏళ్ల వయస్సు వారు అందరూ చూడాల్సిన సినిమా అని అన్నారు. ఈసినిమాలో తాను ఓ బలమైన మెండితనం కలిగిన జర్నలిస్ట్ రోల్ ప్లే చేశాను, అన్నారు. ఈ సినిమా షూటింగ్ 80శాతం హైదరాబాద్‌లో రామోజీ ఫిల్మ్‌సిటీ లో జరిగిందని 18రోజులు కాశ్మీర్‌లో జరిగిందని చెప్పారు. షూటింగ్ లో భాగంగా చిరంజీవి గాడ్‌ఫాదర్ సెట్‌కి వెళ్ళడం ఆయనని కలిసే భాగ్యం కలిగిందన్నారు. సూపర్ గుడ్‌ఫిల్మ్ బ్యానర్ పై 94వ చిత్రంగా ఈ చిత్రన్ తెరకెక్కనుంది అని చెప్పారు. హీరో హీరోయిన్ స్టెఫీ మాట్లాడుతూ తాను వెన్నెల అనే క్యారెక్టర్ చేశాను, అన్నారు. కాశ్మీరులో-14సెల్సియస్‌లో షూటింగ్ లో చాలా గొప్ప అనుభూతిని ఇచ్చిందనా న్నరు. ఈ చిత్రాన్ని సూపర్ గుడ్ ఫిల్మ్స్ ప్రొడక్షన్ బ్యానరపై అరుణ్‌భారతి ఎల్ దర్శకత్వం వహించారు.కథానాయకుడు తన మాతృభాషను ఎక్కువగా ఇష్టపడేదనాన్ని మరిచిపోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. తన సమస్యను ఎప్పటికైనా అధిగమిస్తాడా అనేది ఈ సినిమా కథాంశం అన్నారు. డిసెంబర్ 9న చిత్రం విడుదల కానుంది అని ప్రేక్షకులు అందరూ విజయవంతం చేయాలని కోరారు.

## వేంపాడు విద్యార్థులకు కంటిపరీక్షలు

నక్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త



జిల్లాఅంధత్వ నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గొడ్డిచెర్ల ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం కంటి నిపుణులు మజ్జిగ ణపతి రావు, సిబ్బంది జిల్లా పరిషత్ వేంపాడు విద్యా ర్దులకు కంటి పరీక్షలు నిర్వహించారు. తరగతిగదిలో చద వడంలో ఇబ్బందులు పడుతున్న దృష్టిలోపం ఉన్న పలువురు విద్యార్దులనుగుర్తించారు. వీరికి జిల్లాఅంధత్వనిర్మూలన సంస్థ కళ్ళజోళ్ళు అందచేస్తారని నేత్రవైద్యాదికారిమజ్జిగణపతిరావు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడిశ్రీనివాసరావు,ఉపాధ్యాయులు, ఆరోగ్య పర్యవేక్షకులు బిసత్యనారాయణ, ఎంపార్వతి, పిహెచ్‌సి సిబ్బందిఎంనాగమణి, కెవెంకటలక్ష్మి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు క్రికెట్ పోటీలు

నక్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త



నక్కపల్లిలో కళాశాల, పాఠశాల విద్యా ర్దులకు శుక్ర వారం గ్రంధాలయ అధికారి క్రికెట్, హాకీ పోటీలనునిర్వ హించారు. ఈపోటీలకు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ శివయ్య, అధ్యాపకుడునాగేశ్వరరావు, అప్పారావు, రాంబాబు, రంజిత్ తదితరులు హాజరయ్యారు.

## ఉత్సవమూర్తులకు నూతన వస్త్రఅలంకరణ

నక్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త



అనకాపల్లిజిల్లా నక్కపల్లి మండలం ఉపమాకగ్రామంలోగల శ్రీకల్కివేంకటేశ్వరస్వామివారి ఆలయంలోగలఉత్సవమూర్తులకు శుక్రవారం ఉదయం తిరుమంజనం (అభిషేకం) అనంతరం నూతనవస్త్రఅలంకరణచేసారు.

## క్రీడలు మానసిక వికాశానికి దోహదపడతాయి

నక్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త



క్రీడలు మానశి కవి కాశానికి దోహ దప డతాయని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎంవైఅప్పారావు అన్నారు. నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయంలో 55వ గ్రంధాలయవారోత్సవాలలో భాగంగా గ్రంధాలయఅధికారి కెజనార్దన్ ఆధ్వర్యంలోహైస్కూలు పిడి జిదేముళ్ళు విద్యార్దులకు వివిధక్రీడాపోటీలు నిర్వహించారు. ఈసంధర్బంగాహెచ్ఎం వైఅప్పారావు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వలమైనభవిష్యత్ ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు, ఎంనీలకంఠంకుమార్, శ్రీదేవి, భవానీ విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## వారోత్సవాలలో వ్యాసరచన పోటీలు

నక్కపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త



గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖా గ్రంధాలయంలో 55వ గ్రంధాల యవా రోత్స వాల సంధర్భంగా గ్రంధాలయ అధికా రికెజ నార్దన్ ఆధ్వర్యంలో 6,7,8 తరగతుల విద్యార్దులకు మీకు నచ్చిన దేశనాయకులచిత్రాలు, 9,10తరగతుల విద్యార్దులకు పర్యావరణ పరిరక్షణ, మనం మనగ్రంధాలయం వ్యాసరచనపుస్తకాలు చదవడం వలన ఉపయోగాలు 9,10 తరగతుల విద్యార్దులకు సెల్‌పోన్‌లు.టివిలు, విద్యార్దులకు ఎంతవరకూ అవసరం అనే అంశాలపై పోటీలు నిర్వహించారు. 20వతేదీ ముగింపు కార్యక్రమంలో భాగంగా గెలుపొందిన విద్యార్దులకు గ్రంధాలయం వద్దగ్రామపెద్దల సమక్షంలో మెరిట్‌సర్టిపికెట్‌లతో పాటుగా బహుమతులు అందచేస్తారనిగ్రంధాలయ అధికారి జనార్ధన్ ఈసంధర్బంగా తెలియచేసారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం వైఅప్పారావు, పిడి దేవుళ్ళు, ఉపాధ్యాయుడు డినాగాచారి, వెంకటేశ్వరరావు, ఎంనీలకంఠంకుమార్, శ్రీదేవి, భవానీ, కాశీవిశ్వనాద్, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## శాఖాగ్రంధాలయంలో వకృత్వ పోటీలు

పాయకరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త



పాయకరావుపేట ప ట్ట ణ శా ఖా గ్రం ధాలయంలో 55వ గ్రంధాలయ వారోత్సవాల కార్యక్రమంలోభాగంగా 5వరోజు శుక్రవారం వివిధ పాఠశాలల విద్యా ర్దులతో గ్రంధాలయఅధికారి వామాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో వకృత్వ పోటీలు కార్యక్రమం జరిగింది. శ్రీపాండురంగదేవస్థానం మాజీచైర్మన్ యాళ్ళవరహాలబాబు, ఎంపీటీసి గుల్లాదివ్యనాగరాజు ఈకార్యక్రమానికి హాజరైవిద్యార్థినీ విద్యార్దులకు అనేక అంశాలపట్ల అవగాహన కలుగచేసారు. మీకు నచ్చిన దేశభక్తునికార్యక్రమంలో భాగంగా స్వామివివేకానందుని జీవితచరిత్రగురించి కార్యక్రమంలో చెప్పిన విధానం పట్ల విద్యార్దులను వీరు అభినందించారు. 6,7,8 తరగతులకు చెందిన సబ్‌జూనియరు ్స సీనియర్లుగాఇంటర్‌మీడియట్ విద్యార్దులు 80మంది పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో జూనియర్ జడ్జిలుగా సీతారామమూర్తి, యోగావరప్రసాద్, అచ్చుతరావు, సీనియర్ అంశాలకు సంభందించి జడ్జిలుగా ఎస్‌రామకృష్ణ,కెశ్రీను, నారాయణరావు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో దాడికన్నారావు, తాళారావు, డిసత్యవర్మ, సిహెచ్‌సత్యనారాయణ, కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిల్లలను పరీక్షించిన వైద్యాధికారులు

పాయకరావుపేటరూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త



అనకాపల్లిజిల్లా పాయకరావుపేట మం దలం శ్రీరామపురం ప్రాథమికారోగ్య వైద్య కేంద్రం పరిధి పాల్తేరు గ్రామసచివాలయం అ ంకంపేట గ్రామంలో శుక్రవారం రామాలయం వద్ద వైఎస్సాఆర్ ఫ్యామిలీకాన్సప్ట క్లినిక్‌ను ఆగ్రామసర్పంచ్ గోసలకృష్ణ, ఎంపీటీసి ఇసరపుసత్యనారాయణ సెక్రటరీ షేక్‌హుస్సేన్ వీరంతా ప్రారంభించారు. దీర్ఘకాలిక వ్యాదిగ్రస్తులను వైద్యాధికారి తులసినవీన,104మెడికల్‌ఆఫీసర్ రత్నశేఖర్ పరీక్షించారు. అవసరమైన వారికి రక్తపరీక్షలు నిర్వహించి మందులు అందచేసారు.మధుమేహము, పక్షవాతం, పిట్సు గుండెజబ్బులు, థైరాయిడ్, టిబిక్యాన్సర్, గర్భిణీలు, బాలింతలు,అంగన్వాడీ పిల్లలు దీర్ఘకాలిక వ్యాదులతో ఎంతోకాలంగా మంచానపడి ఉన్న రోగులకు కూడా క్లినిక్‌లో భాగంగా వారి ఇళ్ళకు వెళ్ళి పరీక్షించి వారికి వైద్యాధికారులు తులసినవీన, రత్నశేఖర్ ఇందుకు సంభందించినసూచనలు సలహాలు అందచేసారు. ఈకార్యక్రమంలో ఎంపిహెచ్ఓ ఆర్‌జెబాలాజీసింగ్, హెల్తుసూపర్‌వైజర్ డిసూర్యనారాయణ, మలేరియా ఇంచార్జి నోడల్ ఆఫీసర్ పిఎన్‌విఎస్ ప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పి గ్లోరీ, హెల్తుసెక్రటరీ ఏఎన్ఎం ఉమామహేశ్వరి, 104డేటా ఎంట్రీఆఫీసర్ డిశివలక్ష్మి, 104వాహన పైలెట్ ఎంబికెరాజు, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీటీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్పర్సలేని మచ్చలవల్ల ప్రమాదం

పాయకరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త



స్పర్సలేని మచ్చలు ఉంటే వాటిపట్ల సకాలం లో వైద్య సేవలు పొంది నివారిం చుకో వచ్చునని పాయక రావుపేట వైద్యసిబ్బంది తెలి యచే సారు. వైద్యాధికారుల ఆదేశలమేరకు శుక్ర వారం పట్టణంలో ముస్లింవీది, పండరీపురం ప్రాంతాలలో స్పర్సలేని రాగిరంగుమచ్చలు విషయంపై ఇంటింటా తిరుగుతూ ఇందుకు సంభందించిన వివరాలను సేకరించేపనిచేపట్టారు. స్పర్సలేని మచ్చలు ఉంటే తమదృష్టికి తెలియచెయ్యాలనితెలిపారు. ముస్లింవీదిలో చేపట్టిన కార్యక్రమంలో పిహెచ్ఎన్ శాంతిరత్నం, హెచ్ఎస్ నాగేశ్వరరావు ఏఎన్ఎం భారతి, ఆశానాగమణి, వాలంటీర్ ప్రీతి అలాగే పండరీపురం వీదిలో వాలంటీర్ కుందేటిధరణి, ఆశావర్కర్ వెంకటలక్ష్మి ఉన్నారు.

## అలరించిన కవి సమ్మేళనం

పాయకరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త



గ్రంధాలయ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పాయ కరావు పేట శా ఖాగ్రంధా లయంలో నిర్వహించిన కవిసమ్మే ళనం కార్యక్రమం ఆద్యంతం చూపరు లను అలరించింది. గ్రంధాలయఅధికారి వామాలక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో విశ్రాంతప్రధానోపాధ్యాయుడు యజ్ఞవల్కశర్మ సమన్వయకర్తగా వ్యవహరించారు. పలువురు కవులుఆలపించిన స్వీయరచనలను వారి మృదుమధురకంఠస్వరాలతో వినిపించారు. కవులు పన్నీరుసాయికుమార్,చింతకాయలగిరిబాబు, జమునాకిషోర్, ఎస్‌రామకృష్ణ, వెలగాశేఖర్, వైభీమసేన, ఎన్‌విఎస్‌ఆచార్యులు, రామ్‌కుమార్, తదితరులను గ్రంధాలయసిబ్బంది సత్కరించారు.

## ఉత్సాహంగా ఆర్యవైశ్యసంఘం వనసమారాధన

పాయకరావుపేట, నవంబర్ 18 ప్రభాతవార్త



కార్తీకమాసం పురస్కరించుకుని జగతా వారితో టలో శుక్రవారం పాయకరావుపేట ఆర్య వైశ్యసం ఘంవనసమారాధన కార్యక్రమంలో ఆర్యవైశ్యులంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. దానసిరిస న్యాశిరావు, పచ్చిగోళ్ళరాజబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈవనసమారాధనకార్యక్రమంలో నిర్వహించిన ఆటలలో అనేకమంది మహిళలు పిల్లలు పాల్గొన్నారు.లక్కీడ్రాప్‌లు నిర్వహించారు. ఉత్సాహంతో కోలాటాలు చేసారు. అంతా కలసి మెలసిరోజంతా వనసమారాధన కార్యక్రమంలో తమ ఆనందాన్ని పాలుపంచుకున్నారు.

## ఉరిపోసుకుని యువకుడు ఆత్మహత్య

పాయకరావుపేటరూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పెద్దిరాజుపాలెం గ్రామానికి చెందిన కుండలశ్రీను తనపాక ఇంట్లోదూలానికి ఉరిపోసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఏఎస్ఐ గోవిందు శుక్రవారం తెలియచేసారు. మృతునికి ఆడమగ ఇద్దరు సంతానం ఉన్నట్లు తెలిపారు. ఆటోనడుపుకుంటూజీవిస్తున్న మృతుడు కుండలశ్రీను అప్పులబాద తాళలేక మనస్థాపంతో ఉరిపోసుకునిమృతిచెందినట్లు మృతుడు భార్య ఇచ్చిన పిర్యాదుమేరకు మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం నక్కపల్లి పిహెచ్‌సికి తరలించి కేసునమోదుచేసినట్లు తెలియచేసారు.

## అంతర్జాతీయ యోగాసన క్యాలెండర్‌లో చోడవరం విద్యార్థులకు అవకాశం

చోడవరం, నవంబరు 18, ప్రభాతవార్త





చోడవరం పతంజలి యోగ కేంద్రం యోగా గురువు పుల్లేటి సతీష్ వద్ద యోగ విద్యను అభ్యసిస్తున్న పందిరి వెన్నెల శ్రీ, గొంతిన లయవర్ధన్‌కు 2023 అంతర్జాతీయ యోగాసన క్యాలెండర్‌లో చోటు సంపాదించుకుని చోడవరానికి అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చినందుకు ఎంతో ఆనందంగా వుందని యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. ఈ విద్యార్థులను యోగ కేంద్రం చైర్మన్ పసుమర్తి అశోక్ డాక్టర్ బంగారు కృష్ణ ఒరుగంటి రాంబాబు ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జెర్రిపోతుల రమణాజీ యోగ టీచర్స్ బోగవెల్లి గణేష్ కొట్టాపు హరి కిరణ్ చోడవరం పెద్దలు ప్రముఖులు ప్రజలు మరియు యోగ కేంద్ర సభ్యులు అభినందించారు.

## స్మశాన వాటికను శుభ్రం చేయించండి

చోడవరం, నవంబరు 18, ప్రభాతవార్త



చోడవరం అంకు పాలెం వెళ్లే దారిలో స్మశాన వాటిక పూర్తిగా ములకంచుల మొక్కలతో మరియు బురద నీటితో మరియు కోళ్ల చేపలు వ్యర్థాలతో పూర్తి స్థాయిలో దుర్వా సనతో శ్మశాన వాటికి వుండటం వల్ల చనిపోయిన వాళ్లని దహన సంస్కరణలో చేయడంలో ఇబ్బంది ఎదురవుతోంది. చాలాసార్లు పంచాయతీ అధికారులకు తెలియపరిచిన ఇప్పటివరకు పంచాయతీ అధికారులు ఎటువంటి స్పందన లేకుండా నిమ్మకనీరెత్తినట్టు అధికారం తీరు వుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు చోడవరం అంకుపాలెం దారిలో స్మశాన వాటిక పరిశీలించి అధికారులు వెంటనే స్మశాణ వాటికను శుభ్రం చేయకపోతే ఇకపై పంచాయతీ కార్యాలయం వద్ద దహన సంస్మరణ కార్యక్రమాలు చేపట్టవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, నానాజీ, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## 98వార్డు 52 లక్షలతో వివిధ నిర్మాణాలకు శంకుస్థాపన

సింహాచలంప్రభాతవార్త – 98వార్డు



జిల్లా పరిషత్ పాఠశాల విజిని గిరిపాలెం ,చందన గార్డెన్స్ పలు ప్రదేశాల్లో భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ,వార్డు కార్పోరేటర్ పి.వి. నరసింహం శంకుస్థాపన చేశారు. జివిఎమ్‌సి నిధులు సుమారు 52 లక్షల రూపాయలతో జెడ్.పి.హెచ్ స్కూల్ రోడ్డు, విజినిగిరిపాలెం మెయిన్‌రోడ్డు, చందనగార్డెన్స్ రోడ్డుకు నిదులు మంజూరు అయినట్లు వార్డు కార్పోరేటర్ నరసింహం తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వైఎస్సాఆర్ నాయకులు కోలుసు. ఈశ్వరరావు ,లంక.సత్తిబాబు, కర్రి.స్వామి, టిడిపి నాయకలు వార్డు అధ్యక్షులు పంచదర్లా.శ్రీనివాసరావు ,అవినాష్ ,రాష్ట్ర యవత అధికార ప్రతినిధి సతివాడ. శంకరరావు ,సిరిపురపు. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు న్యాయం జరిగేలా చూడండి:దొడ్డపురెడ్డి అప్పలరాజు

గాజువాక, నవంబర్18, ప్రభాతవార్త.



వైఎస్ఆర్‌సీపీ పార్టీ స్థాపించినప్పటినుండి నేటి వరకు కూడా పార్టీ జెండాను మోసి ఎటువంటి లాభార్జన చూడకుండా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్న కార్యకర్తలకు తగిన న్యాయం చేయాలని మాజీ మంత్రి, జిల్లా ఇంచార్జి ముత్తంశెట్టి శ్రీనివాసరావును జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు దొడ్డపురెడ్డి అప్పలరాజు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటినుండి కార్యకర్తలను కొంతమంది ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా స్వలాభం కోసం ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తూ సొంత ఖర్చులతో పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తమ లాంటి పాత కార్యకర్తలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను సొంతంగా ఇల్లు నిర్మించుకుంటే సొంత పార్టీ నాయకులే ప్రజాప్రతినిధులతో కలిసి నిర్మాణానికి అడ్డంకులు కలిగించారంటే సొంత పార్టీలో పాత కార్యకర్తలకు ఎంత ప్రాధాన్యత ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఇప్పటికైనా తమరు దృష్టి సారించి పార్టీ కోస మొదటి నుండి కష్టబడిన కార్యకర్తలను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.

## జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ విజేతలను అభినందించిన కెఎన్ఆర్

గాజువాక, నవంబర్18, ప్రభాతవార్త.



గాజువాక పాతకర్ణవానిపాలెం ఏపీసీ సభ్యులు కరణంరెడ్డి నరసింగరావు క్యాంపు కార్యాలయంలో జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారుల అభినందన సభ జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న కిక్ బాక్సింగ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, ఎయిర్ పోర్టు అడ్వైజరీ కమిటీ సభ్యులు, బీజెపి నేత కరణంరెడ్డి నరసింగరావు చేతుల మీదుగా క్రీడాకారులకు పతకాలు, సర్టిఫికేట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కెఎన్ఆర్ మాట్లాడుతూ నవంబర్ నెల రెండవ తేదీ నుండి ఆరవ తేదీ వరకు ఢిల్లీ తల్కటోరా ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఆంధ్ర రాష్ట్రం నుండి 21మంది పాల్గొన్నారని వారిలో రెండు గోల్డ్. ఆరు సిల్వర్, నాలుగు బ్రాంజ్ మెడల్సు మెత్తం 12పతకాలు సాధించారని అన్నారు. గాజువాకకు చెందిన ఎ.శివసిద్దార్ద్ బంగారు పతకం, వి.కోమల్ కిరణ్ సిల్వర్ మెడల్ సాధించారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు టెంకి దుర్గ, కార్యదర్శి సామ్యూల్‌రాజు, సీనియర్ కోచ్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే రోజు ఒకే వ్యక్తికి కిడ్నీ, లివర్ మార్పిడి

### కిమ్స్ ఐకాన్‌లో విజయవంతంగా శస్త్రచికిత్సలు

### హాజరైన ఏపీ జీవన్‌ధాన్ కో-ఆర్డినేటర్ డా.రాంబాబు

గాజువాక, నవంబర్18, ప్రభాతవార్త.




సాధారణంగా ఒక వ్యక్తికి అవయవాల మార్పిడి చేయా లంటే రోజు ల సమయం పడుతుంది. కానీ విశాఖ పట్నంలోని కిమ్స్ ఐకాన్ వైద్యులు మాత్రం ఒకే రోజు కిడ్నీ, లివర్ మార్పిడి చేసి రోగికి ఊరట కల్పించారు. ఈ కేసు సంభందించిన వివరాలను కిమ్స్ ఐకాన్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డా.చలపతిరావు ఆచంట, నెఫ్రాలజిస్ట్ డా.ఆర్.కె.మహేష్‌లు వివరించారు. అనకాపల్లికి చెందిన 50ఏళ్ల కనక అప్పారావు వృత్తిరిత్యా ఫొటోగ్రాఫర్. రక్తసంభంధమైన కారణాల వల్ల హైపటైటిస్–సి వైరస్ తీవ్రస్థాయిలో ఉండడంతో కాలేయం పూర్తిగా దెబ్బతింది. అలాగే మధుమేహం కూడా ఉన్న కారణంతో మూత్రపిండాలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ తరుణంలో అవయవాల మార్పిడి జరగకపోతే మనిషి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడేది. ఈ పరిస్థితిలో 70ఏళ్ల మహిళ దాత నుండి సేకరించిన ఒక కిడ్నీ, లివర్‌ను ఒకే రోజు అమర్చడం జరిగింది. ఈ శస్త్రచికిత్సలకు సకాలంలో అవయవదాత దొరకడం, సరైన సమయంలో శస్త్రచికిత్స చేయడం వల్ల రోగి ప్రాణాలు కాపాడగిగామని చెప్పారు. ఈ అరుదైన శస్త్రచికిత్స నవంబర్ 2న విశాఖపట్నం కిమ్స్ ఐకాన్ ఆస్పత్రిలో చేసామని, ఈ శస్త్రచికిత్సలో లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా.రవిచంద్ సిద్దాచారి, డా.సచిన్‌డాగా, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా.ఉమామహేశ్వరరావు, డా.మురళీకృష్ణ, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డా.ఎ.చలపతిరావు, నెఫ్రాలజిస్ట్‌లు డా.ఆర్.కె.మహేష్‌లు పాల్గొన్నారని వివరించారు. రోగికి ఆపరేషన్ జరిగిన తరువాత 10రోజులలో కోలుకొని ఇంటికి వెళ్లడం జరిగింది. ప్రస్తుతం కాలేయం, మూత్రపిండం సాధారణ స్థితికి చేరుకుంది. అనంతరం కిమ్స్ ఐకాన్ ఎండీ డాక్టర్ సతీష్‌కుమార్ పెతకంశెట్టి మాట్లాడుతూ అత్యాధునిక అవయువ మార్పిడి శస్త్రచికిత్సలు కిమ్స్ ఐకాన్‌లో అందుబాటులో ఉన్నాయని తద్వారా 10మందికి కాలేయ మార్పిడి, దాదాపుగా 100కి మూత్రపిండాల మార్పిడి దిగ్విజయంగా పూర్తి చేసి ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడగిగామని వివరించారు. ఏపీ జీవన్‌ధాన్ కో–ఆర్డినేటర్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ విజయవంతంగా శస్త్రచికిత్సలు చేసినందుకు కిమ్స్ ఐకాన్ యాజమాన్యాన్ని, వైద్యులను అభినందించారు. కార్యక్రమంలో రోగి, వారి కుటుంభ సభ్యులు పాల్గొన్నారు. ప్రాణాలతో దక్కడనుకున్న తమ బిడ్డ ప్రాణాలు కాపాడిన కిమ్స్ ఐకాన్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైఎస్సాఆర్ బీమా సామాన్యులకు ధీమా

గాజువాక, నవంబర్18, ప్రభాతవార్త.



గత నెల కిందట 59వ వార్డు గణపతినగర్ గ్రామానికి చెందిన తెలపాక సత్యారావు అనే లారీ డ్రైవర్ పశ్చిమగోదావరి జిల్లా నల్లజిర్ల వద్ద జరిగినటువంటి బస్సు ప్రమాదంలో మరణించారు. వారికి వైఎస్సాఆర్ భీమా పథకం కింద 5లక్షల రుపాయలు రానున్నవి. దానికి సంభందించినటువంటి పేపర్లన్నీ ఆన్లైన్ చేసి శుక్రవారం నమోదు చేయడం జరిగింది. అతి త్వరలో వీరికి ప్రభుత్వం తరపున సాయంగా 5లక్షల రుపాయలు వారి యొక్క భార్య తిలపాక లక్ష్మీ అకౌంట్లో వేయడం జరుగుతుంది. వారి కుటుంబానికి ప్రభుత్వం తరుపున వ్యక్తిగతంగా అన్ని విధాలుగా అండంగా ఉంటామని వార్డు వైసీపీ అధ్యక్షులు పుర్రె సురేష్‌యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీ ప్రసాద్, గణపతినగర్ గ్రామ అధ్యక్షులు మీసాల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుడను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రాజు

చోడవరం, నవంబరు 18, ప్రభాతవార్త



చోడవరం టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు తప్పెట అవతారం అనారోగ్యంతో బాధపడుతున్నారు. మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వారి కుమారులతో మాట్లాడి ఎప్పుడైనా ఏదైనా అవసరం వున్నట్టయితే తనకు తెలియజేయాలని తెలిపారు. వీరితోపాటు టీడీపీ నాయకులు మల్లునాయుడు, నాగేశ్వరరావు, ఎలక మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వక్తృత్వ పోటీలు



మాధవధార, నవంబర్ 18 ప్రభాతవార్త
గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మురళినగర్‌లో ఉన్న ఉమెన్స్ అండ్ చిల్డ్రన్స్ లైబ్రరీ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు వక్తృత్వ పోటీలు జరిగినవి ఈ పోటీల్లో బాలభవన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి లైబ్రరీ మురళి నగర్ శాఖ, వనిత వాకర్ సభ్యులు, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం బాలబాను విద్యాలయం వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్ రమణరావు పాల్గొన్నారు.

## యోగ దృక్పథంతో సామాజిక సేవ



మాధవధార, నవంబరు 18 ప్రభాతవార్త
నిస్వార్థ సేవలతో కూడిన యోగజీవనమే ఆధునిక యుగంలో సామాజిక శ్రేయస్సుకు దోహద పడుతుందని, ఆ దిశగా వేలాది మందిని నడిపించిన మాస్టర్ ఇ.కె. పార్వతీకుమార్ వంటి మహనీయులు చేసిన కృషి చిరస్మరణీయమని ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ జాతీయ గౌరవాధ్యక్షులు డా.కె.ఎస్.శాస్త్రి ప్రబోధించారు. తాటిచెట్లపాలెంలో నున్న మాస్టర్ ఇ.కె. సంస్కృతి సదన్ ప్రాంగణంలో జగద్గురుపీఠం 51వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించిన ధ్రువపత్రాల ప్రదానోత్సవ సభకు ఆయన అధ్యక్షత వహించారు. సామాన్య జనానీకానికి అండదండలుగా ఉండడం తమ సంస్థ ఆశయమన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి సదన్‌లో నిర్వహించిన 68 బ్యాచిలలో 1700 మంది వివిధ వృత్తి విద్యలలో శిక్షణ పొందడం జరిగిందన్నారు. ప్రాక పశ్చిమ దేశాలలో మాస్టర్ ఇ.కె.పార్వతీ కుమార్ బోధనలు విశేష ప్రాచుర్యాన్ని పొందాయన్నారు. సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జన శిక్షణ సంస్థాన్ ఛైర్మన్ సి.అచ్యుతరామరాజు మాట్లాడుతూ గత 18సం.లుగా జగద్గురుపీఠం, జన కులం ఫౌండేషన్‌తో కలిసి సంయుక్తంగా 2800 మంది యువతకు సంస్థాన్ స్వయం ఉపాధికై, అనేక వృత్తి విద్యలలో శిక్షణ మివ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సద్గురువుల అడుగు జాడలలో నడవడం అదృష్టంగా భావించాలన్నారు. మచిలీపట్నం సంస్థ నిర్వాహకులు సి.హెచ్. ఎస్.ఎన్.రాజు ప్రసంగిస్తూ మహాత్ముల సంకల్పాలు వలన సమాజానికి ఎంతో మేలు చేకూరుతుంటుందని, దానికి నిదర్శనమే నేడు జగద్గురుపీఠం దేశ విదేశాల్లో విస్తృతంగా జరుపుతున్న అనేక సేవా కార్యక్రమాలే నిదర్శనమని పేర్కొన్నారు. సంస్కృతి సదన్‌లో టైలరింగ్, మెహంది తదితర కోర్సులలో శిక్షణ పొందిన 50 మంది మహిళలకు ఈ సభలో సర్టిఫికేట్లను అందించారు. సంస్థ కార్యకర్తలను నూతన వస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగద్గురు పీఠం డైరక్టర్ చింతలపాటి సత్యదేవ్, కార్యదర్శి బి.ఆర్.కె. రాజు కూడా ప్రసంగించారు. వేదమంత్రాలతో ప్రారంభించిన సభా కార్యక్రమం మాస్టర్ ఇ.కె నీరాజనంతో ముగిసింది. అనంతరం అన్న సంతర్పణ జరిగింది. ఆహ్వానితులకు తులసి మొక్కలను బహుకరించారు.

## 20న పద్మాపురం గార్డెన్‌లో బిసి, మైనార్టీల వన భోజనాలు

### కుటుంబాలతో సహా హాజరు కావాలని వినతి

అరకులోయ, నవంబర్ 18, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని ప్రముఖ సంద ర్శిత ప్రాంతమైన పద్మాపురం గార్డెన్‌లో 20న ఆదివారం అరకులోయ, డుంబ్రిగుడ మండలాలకు చెందిన బిసి, మైనార్టీ కుటుం బాలతో వన భోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆ సంఘాల నాయకులు గెడ్డం నర్సింగరావు, పట్నాల రాంబాబు, మురళి పట్నాయక్, కడలి శివ, ఎస్‌కే యాసీను, రాజు, మహిళ నాయకురాలు దివ్య తెలిపారు. శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ ఏడాది పొడుగునా ఎవరి పనుల్లో వారు బిజీగా ఉంటున్న తరుణంలో అందరూ ఒకే చోట కలిసి ఆనందంగా గడపాలన్న ఉద్దేశంతో ప్రముఖ సంత సిత ప్రాంతమైన పద్మాపురం ఉద్యాన మన కేంద్రంలో వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. అరకులోయ, డుంబ్రిగుడ మండలాలకు చెందిన బీసీ, మైనార్టీ కుటుంబాలు తప్పనిసరిగా వనభోజన కార్యక్రమానికి హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఆయుర్వేదం ఆసుపత్రికి గ్యాస్ స్టవ్ వితరణ



ఎస్.రాయవరం, నవంబర్18, ప్రభాతవార్త
మండలంలోని కొరుప్రోలు ఆయుర్వేద వైద్యశాలకు గ్యాస్ స్టవ్‌ను వితరణ కావించిన ట్లు వైద్యాధికారి సుజాత తెలిపారు. శుక్రవారం ఉదయం కొరుప్రోలు పిఏ సిఎస్ అధ్యక్షుడు చేకూరి శ్రీరామచంద్రరాజు, ఉపసర్పంచ్ కొరపాటి గోపాలం డాక్టర్ సుజాతకు అందించారు. అడ్డురోడ్డు సుజాత భారత్ గ్యాస్ ఏజెన్సీ యజమాని మండవ రాజశేఖర్ ఉచితంగా గ్యాస్ కనెక్షన్‌ను వారు అంద చేశారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్ర రాజు మాట్లాడుతూ ప్రాచీన వైద్యమైన ఆయుర్వేదం మరల పుంజుకుంటుందన్నారు. కొరుప్రోలు ఆయుర్వేద వైద్యశాలలో అన్ని దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స చేస్తున్నారన్నారు. ఆసుపత్రి సేవలను గుర్తించి జిల్లాలో మొదటగా పంచకర్మ యూనిట్ ను గ్రామంలోనే ఏర్పాటు చేశారన్నారు. ప్రజలంతా వైద్య సేవలు పొందాలని సూచించారు.

## రోడ్డు భద్రతపై అవగాహనా ర్యాలీ

ఎస్.రాయవరం, నవంబర్18, ప్రభాతవార్త



మండలంలోని అడ్డురోడ్డు పాత నాలుగు రోడ్ల కూడలిలో రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం ఉదయం వై.ఎస్.ఆర్.క్రాంతిపథం, డి.ఆర్.డి.ఏ. ఆధ్వర్యంలో కార్య క్రమం చేపట్టారు. తిమ్మాపురం శ్రీ గాయత్రి కాలేజి విద్యార్థులతో సర్పంచ్ కర్రిసత్యనారాయణ సమక్షంలో పాత నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. రహదారి భద్రతపై ప్రజలకు అవగహన కల్పించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి.ఆర్.డి.ఏ.ఉత్తర్వుల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని వెలుగు సిబ్బంది అన్నారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి జనసేన చేయూత



కోటవురట్ల, నవంబర్18,ప్రభాతవార్త
మండలంలో సుంకపూర్ గ్రామంలో గురువారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిల్లు దగ్ధం కావడంతో సర్వం కోల్పోయిన సింగంపల్లి రమణ కుటుంబానికి జనసేన నాయకులు అండగా నిలిచారు. జనసేన నాయకులు గెడ్డం బుజ్జి బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు, బట్టలు, దుప్పట్లు పంపిణీ చేశారు. జనసేన నాయకులు సింగంపల్లి శ్రీను, జవ్వది బద్రి, పవన్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన స్వచ్ఛతా ర్యాలీ

పాడేరు, నవంబర్ 18, ప్రభాతవార్త



గిరిజన ఆత్మగౌరవ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛతా ర్యాలీ ఉత్సాహంగా సాగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు స్వాతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకలలో భాగంగా శుక్రవారం అంబేద్కర్ జంక్షన్ నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు స్వచ్ఛతా ర్యాలీని నిర్వహించారు. పాడేరు శాసనసభ్యులు కె.భాగ్యలక్ష్మి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు ఆదే శాల మేరకు ఈనెల 15న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న చేతుల మీదుగా విశాఖపట్నంలో గిరిజన జాతీయ గౌరవ దినోత్సవం వేడుకలను ప్రారంభిం చడం జరిగిందన్నారు. గిరిజన వీరుల త్యాగాలు, పోరాటాలను యువత ఆదర్శంగా తీసుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకర రావు, ఎం.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, ఎంపీడీవో కే.సాయి నవీన్, డిఎల్‌పిఓ పి.ఎస్ కుమార్, సహాయ గిరిజన సంక్షేమ అధికారి ఎల్.రజిని, మండల విద్యాశాఖ అధికారిని సిహెచ్ సరస్వతి, పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ రమాదేవి, పాడేరు మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, గ్రామ పెద్ద, టిడిపి సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు, ఎంపిపి రత్నకుమారి, వైస్ ఎంపిపి కనకాలమ్మ, ఎంపిటిసిలు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కోటవురట్ల ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన పెన్నాడ అప్పారావు



కోటవురట్ల, నవంబర్18, ప్రభాతవార్త
కోటవురట్ల మండల విద్యాశాఖ అధికారిగా పెన్నాడ అప్పారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలువురు ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం అందజేసి, అభినందనలు తెలిపారు. దాసు, లచ్చబాబు, కృష్ణ ప్రసాద్, నర్సింగరావు, చిరంజీవి, గబ్బర్, సంగీత రావు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

చింతపల్లి నవంబరు 18 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహ నిర్మాణాలను త్వరితగతిని పూర్తి చేసుకోవాలని జడ్పిటిసి బాలయ్య అన్నారు. చింతపల్లి మండలంలోని కొత్తపాలెం పంచాయతీ గృహ నిర్మాణ సంస్థ నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ హౌసింగ్ లబ్దిదారులు వేగవంతంగా గృహాలు నిర్మించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి గృహం ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి చేపట్టడం జరిగింది అన్నారు. గిరిజన ప్రాంత పరిస్థితులను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఎప్పటిక ప్పుడు ముఖ్యమంత్రికి వివరిస్తున్నారని, ఆయన సానుకూలంగా స్పందిస్తున్నారని తెలిపారు. అదే విధంగా యూనిట్ చార్జీలు పెంచాలని కోరారని అది జరిగితే అందరికి మంచి జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వనగల సోమరత్నం, వైస్ ఎంపీపీ గోపీనాయక్ శారద, ఎర్రబొమ్మల సర్పంచ్ లోతా పండయ్య వైసీపీ నాయకులు బెన్ని బాబు వార్డు మెంబర్లు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు



చింతపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త
భగవాన్ భిర్సా ముండా జయంతి వేడుకను చింతపల్లి మండల పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పిసి పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ తారక రామారావుల అధ్యక్షతన గిరిజన ముద్దు బిడ్డ బిర్సా ముండ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వల ఘనంగా నిర్వహించారు. బిర్సా ముండను జాతీయ గౌరవ దివస్‌గా కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేయటంతో గిరిజనులను భారత పౌరులుగా ఎనలేని గుర్తింపు వచ్చిందని, ఇటువంటి తరుణంలో చింతపల్లి మండల కేంద్రంలో బిర్సా ముండను గుర్తింపుగా జయహో బిర్సా ముండ, గిరిజన పక్షపాతి నాయకుడు జయహో, ఆదివాసి స్వాతంత్ర్య సమరయోధుడు జయహో, గిరిజన జానపద కళాలతో గిరిజనులలో చైతన్యం నింపిన జాతీయ స్వతంత్ర ఉద్యమ చరిత్రలో బ్రిటిష్ వారితో పోరాడిన మహావీరుడు బిర్సా ముండ అని నినాదాలు చేశారు. ముందుగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ కూడలి వరకు విద్యార్థిని విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని ఆనాటి వీరుల త్యాగాలే నేటి ఫలాలు అన్నారు. 1/70 భూబదాయింపు, అటవీ హక్కుల, పీసా చట్టంతో పాటు గిరిజనుల యొక్క సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కాపాడుతూ భావితరాలకు మంచి జీవితాన్ని అందించాలని వివరించారు. బిర్సా ముండ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించి ముందుకు సాగి భవిష్యత్తులో మంచి ఫలితాలు పొందే విధంగా కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రబొమ్మల సర్పంచ్ లోత పండయ్య, ఎంపిటిసి సభ్యురాలు చిందాడ జయలక్ష్మి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, ఏటిడబ్ల్యూఓ నాగ జయలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్, పిఓపిఆర్డి కొరుప్రోలు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు గోవింద్, రాజేష్, చింతపల్లి-3 సచివాలయం కార్యదర్శి కోరాబు శివకుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర కాఫీ బోర్డు సమావేశం విజయవంతం



పాడేరు, నవంబర్18, ప్రభాతవార్త
బెంగుళూరులో జరిగిన కాఫీ బోర్డు సమావేశం విజయవంతం అయిందని కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు. బెంగుళూరులో డాక్టర్ కె.జగదీష్ (ఐ.ఏ.ఎస్) కేంద్ర కాఫీ బోర్డు సి.ఈ.ఓ ఆధ్వర్యంలో జరిగిన కేంద్ర కాఫీబోర్డు సమావేశం విజయవంతం అయ్యిందని కేంద్ర కాఫీబోర్డు సభ్యులు, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించి తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి అందించామన్నారు. కేంద్ర కాఫీ బోర్డు రైతులకు అందిస్తున్న సబ్సిడీని నేరుగా రైతుల ఖాతాలో జమచెయ్యాలని, గిరిజన రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, పల్పర్ యంత్రాలు, అవగాహనా సధస్సులు కేంద్ర కాఫీ బోర్డు ఆధ్వర్యంలో అందించేలా చర్యలు తీసుకోవాలని తీర్మానం చేశామన్నారు. 2022 నుండి 2026 వరకు ఆదాయ ప్రణాళికను రూపొందించినట్లు పేర్కొన్నారు. కేంద్ర కాఫీ బోర్డు దేశంలోని ఐటీడీఏలకు అందించినా నిధులు రైతులకు అందించడంలో ఐటీడీఏలు అవకతవకలకు పాల్పడిందని ఆరోపించారు. కావున గిరి రైతులకు కేంద్రం కాపీ బోర్డు అందించే పథకాలు కాఫీ బోర్డు ఆధ్వర్యంలోనే అందించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం అల్లూరి జిల్లా కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు గొడ్డేటి మాధవి, జైతి ప్రభాకర్, తాంగుల విశ్వనాధం, పలు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారని తెలిపారు.

## కాఫీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



పాడేరు, నవంబర్18, ప్రభాతవార్త
కాఫీ కార్మికుల సమస్యలపై శుక్రవారం డివిజనల్ మేనేజర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ కాఫీ కార్మికులకు ప్రతి సంవత్సరం వీడిపి పాయింట్లు ప్రకారం పెంచవలసిన పండ్లు, అలాగే రోజువారి కూలి రేట్లు పెంచాలని అన్నారు. అలాగే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాఫీ తోటలో పనిచేస్తున్న దిగువ స్థాయి సిబ్బంది (హెల్పర్స్)ను కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, క్షేత్రస్థాయిలో ఖాళీగా ఉన్న సిబ్బంది నియామకం చేపట్టాలని, ఈపిఎఫ్, ఈఎస్ఐ సమస్యలు పరిష్కారం చేయాలని, రోజువారి కూలి రేట్లు ప్రకారం సీజన్లో నైట్ వాచ్‌మెన్లకు వేతనం ఇవ్వాలని, సేఫ్టీ పరికారాలు ఇవ్వాలని, క్వార్టర్స్ పరిధిలో ఉన్నటువంటి కార్మికులకు మంచి నీరు, విద్యుత్ కల్పించాలని, క్వార్టర్స్ రిపేర్లు, తోటలో జరిగే ప్రమాదాలు నివారణ చేపట్టాలని, జరిగే ప్రమాదాలకు యాజమాన్యమే బాధ్యత వహిస్తూ మెడికల్, రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం ఏపీఎఫ్‌డిసి పాడేరు డివిజనల్ మేనేజర్ జి.కృష్ణ బాబుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్ సుందర్రావు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పి లక్కు, కామరాజు తదితరులు పాల్గొన్నారు.



మండలంలోని సిహెచ్‌ఎల్ పురంలో జరిగిన గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబురావుకు హారతులు ఇచ్చి స్వాగతం పలికిన మహిళలు ఉన్న దృశ్యం. ముందుగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే గొల్ల బాబురావు ఆయనతోపాటు వైకాపా నాయకులు సీరం నరసింహమూర్తి, కర్రి రాజబాబు, గొర్ల బాబురావు లు ఉన్నారు (నక్కపల్లి, ప్రభాతవార్త)

## తలబిరడ గ్రామంలో మంచినీటి సమస్యలు పరిష్కరించండి

### బాదుడే బాదుడు కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు

ముంచంగిపుట్టు, నవంబర్ 18 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం దొడిపుట్టు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కిలో బలరాం ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షుడు కిల్లో బలరాం మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరచకపాలనా సాగిస్తోందని ఎక్కడ చూసినా అభివృద్ధి శూన్యమని వైసిపి ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి జరగటం లేదని దోడిపుట్టు తలభిరడా గ్రామాలలో మంచినీటి సమస్య అధికంగా ఉందని మంచినీటి సౌకర్యం లేక గడ్డ నీరు త్రాగటం వలన గ్రామంలో గిరిజనులు అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు ఉన్నాయని అదేవిధంగా డ్రైనేజ్ సౌకర్యం లేక వర్షం పడితే బురదనీరు వల్ల దోమలు పెరుగుతున్నాయని గతంలో ఇచ్చిన ఎన్టీఆర్ గృహాలు బిల్లులు చెల్లించలేని దుస్థితి నెలకొందని కనీసం మూడు సంవత్సరాలు గడిచిన ఇప్పటికీ ఒక్కరికి ఇళ్లలు మంజూరు చేయాలని దౌర్భాగ్య ప్రభుత్వం రాష్ట్ర వైసిపి ప్రభుత్వమని 5ఎకరాలు దాటిన వారికి పింఛన్ తీసేస్తున్నారని ఇలాంటి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు ఖాయమని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని ప్రతి ఒక్కరూ కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కిల్లో బలరాం, మండల జనరల్ సెక్రటరీ జగత్ రాయ్, అరకు నియోజకవర్గ మహిళ ఉపాధ్యక్షురాలు కిలో సన్యసమ్మ, మండల ఉపాధ్యక్షులు బాబు, టీడిపి సీనియర్ నాయకులు కిల్లో లైకొన్, మాజీ ఎంపి టీసీ కొండల రావు, మాజీ సర్పంచ్ రఘురాం, టీడిపి నాయకులు మజ్జి సీతారామ్, కే మోహన్, సుకదేవ్, వార్డు మెంబర్ సుకమొని, రాందేవ్, త్రినాథ్, సుభాష్, మోహన్, కుమారి, కుసుమ, హిరా తదితరులు టీడీపీ కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యాలో పాల్గొన్నారు.

## కుమ్మరపుట్టు బ్రిడ్జి నిర్మాణానికి జెడ్పీటీసీకి వినతిపత్రం



ముంచంగిపుట్టు, నవంబర్ 18 ప్రభాతవార్త
ముంచంగిపుట్టు మండలం సుజనకోట పంచాయితీ కుమ్మరి పుట్టు మత్స్యగెడ్డ బ్రిడ్జి నిర్మాణం కొరకు అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి శుక్రవారం ముంచంగిపుట్టు మండలం విచ్చేసిన సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సుభద్ర ఆధ్వర్యంలో సుజన్‌కోట సెగ్మెంట్ ఎంపీటీసీ భర్త బోరి దామోదరం వైసీపీ సీనియర్ నాయకులు జేవివిఎన్ మూర్తి గంపరాయి బాబురావు ఎంపీని కలిసి బ్రిడ్జి మంజూరు చేయాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. అలాగే బ్రిడ్జి నిర్మాణం ద్వారా సుజన్‌కోట ఏనుగురై పెద్దగూడ ఒరిస్సా రాష్ట్రం ప్రజలు ప్రతీరోజు వందలాది మంది పడవ ద్వారా ప్రయాణిస్తుంటారని గతంలో నాటు పడవ ద్వారా ప్రయాణం చేయడం ద్వారా అనేక ప్రమాదాలు జరిగి అనేకమంది మరణించడం కూడా జరిగిందని ఆమెకి వివరించడం జరిగిందని ఆమె స్పందిస్తూ బ్రిడ్జి మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ సుభద్ర, వైసిపి సీనియర్ నాయకులు జేవివిఎన్ మూర్తి, గంపరాయి బాబురావు, జయదేవ్, పెదబాబు, రామ్ ప్రసాద్, ప్రసాద్ పాల్గొనడం జరిగినది.

## జగన్‌తోనే గిరిజనుల అభివృద్ధి

### జామిగూడ వంతెన శంకుస్థాపన కార్యక్రమంలో జల్లిపల్లి సుభద్ర



ముంచంగిపుట్టు, నవంబర్ 18 ప్రభాతవార్త
ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రంలో గిరిజనులకు అభివృద్ధి సాధ్యమని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర పేర్కొన్నారు. పెద బయలు మండలం జామిగూడలో శుక్రవారం ఎంపీ గొడ్డేటి మాధవి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఎమ్మెల్యే శెట్టి పాల్గుణలతో కలిసి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులకు ఎంతగానో మేలు చేకూరిందని తెలియజేశారు. అనేక రకాల సంక్షేమ పథకాలతో గిరిజనులకు అండగా నిలిచారని తెలిపారు. నూతన వంతెనలు రహదారుల నిర్మాణాలతో గిరిజన గ్రామాలను అత్యధిక సంఖ్యలో అనుసంధానం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదే అని పేర్కొన్నారు. ఆయనకు మనమంతా అండగా నిలవాలని, మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు అంతా ఐక్యంగా పనిచేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీ వరహాలమ్మ, జెడ్పిటిసి కె బొంజుబాబు, ఎక్స్ జెడ్పిటిసి జె గంగాభవాని, సర్పంచ్ వెంకట్రావు, ఫోరం సర్పంచ్ కె సురేష్, మాజీ సర్పంచ్ ఫోరం కేసింహచలం, మాజీ ఎంపీటీసీ మజ్జి చంద్రుబాబు, వైసిపి మండల పార్టీ ప్రెసిడెంట్ కే ఆనంద్, ఎంపీటీసీ గడుతూరి నిర్మల, వైసిపి సీనియర్ నాయకులు జె బాలం నాయుడు, ఎన్.రాధ, జి.సురయ్య, జె సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గండిగుండం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన నీతి అయోగ్ సభ్యులు



ఆనందపురం, నవంబర్ 18, ప్రభాతవార్త
గండిగుండం అంగన్వాడీ కేంద్రాన్ని నీత్ అయోగ్ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ఫుడ్ క్వాలిటీని, అంగన్వాడి పనితీరును పరిశీలించారు. వీరికి స్థానిక సర్పంచ్ గండెడ్డి శ్రీను వారి మాటలను తెలుగులో ట్రాన్స్లేషన్ చేశారు. వారి మాటల్లో దేశంలోని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి పనితీరులో టాప్ టెన్‌లో ఉందన్నారు. విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించడంలో పేద విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడుతుందన్నారు చిన్నతనంలో బలవర్ధకమైన ఆహారాన్ని అందించడంలో అంగన్వాడి కేంద్రాల పాత్ర ఎంతైనా ఉందన్నారు. అటువంటి వ్యవస్థను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బందితో పలు విషయాలు చర్చించారు.

## హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం

ఆనందపురం, నవంబర్ 19 ప్రభాతవార్త
హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవం ఈనెల 19 నుంచి 23 నవంబర్ 2022 వరకు 5 రోజుల పాటు సాయంత్రం 6 గంటలకు ఎండాడలో శ్రీ శ్రీ నితాయి గౌరగా మందిరంలో అంగరంగ వైభోగంగా జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకాశదీపం, అఖండ దీపం, తొలి దీపం, భక్తులచే లక్ష దీపోత్సవంలో సాయంత్రం 6.00 గంటల కు సాంస్కృతిక కార్యక్రమాలు, సాయంత్రం 6.30 ని.కు తులసి హారతి, సాయంత్రం 6.45 ని.కు ఆకాశ దీపం రాత్రి 7.00 గంటలకు తొలిదీపం, అఖండ దీపం, రాత్రి 7.30 ని.కు దామోదర హారతి, లక్ష దీపోత్సవం భక్తులచే 8 గం.కు ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు హరే కృష్ణ మూవ్‌మెంట్ ప్రెసిడెంట్ డాక్టర్ నిష్కించిన భక్తదాస ఆధ్వర్యంలో నిర్వహిస్తారని యదురాజా దాస సభ్యులు తెలిపారు.

## గండిగుండం గ్రామాన్ని సందర్శించిన మండల ప్రత్యేక అధికారి



ఆనందపురం, నవంబర్ 18 ప్రభాతవార్త
గండిగుండం గ్రామంలో మండల ప్రత్యేక అధికారి పి.శ్రీరామ్మూర్తి సచివాలయాన్ని సందర్శించి అభివృద్ధి పనులు సచివాలయ పనితీరును పరిశీలించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పరిశీలించారు. అంగన్వాడి కేంద్రం, సచివాలయం సందర్శించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తేవాలన్నారు. జగనన్న హౌసింగ్ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలి అన్నారు. గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. హైస్కూలు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి ఉపాధ్యాయుల తో మాట్లాడారు.

### ప్రత్యేక అధికార దృష్టికి పలు సమస్యలు

మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్మూర్తి దృష్టికి స్థానిక సర్పంచ్ గండ్రెడ్డి శ్రీనివాసరావు తీసుకెళ్లారు. గండిగుండం జగనన్న కాలనీ 104 లేఔట్ లో కొండ ప్రాంతంలో ఉండడంతో ఎత్తు పల్లాలుగా ఉన్నందున నిర్మాణానికి అనువుగా లేదని దీని కొరకు చదును చేయాలన్నారు. నేషనల్ హైవే రోడ్డు విస్తరణలో భాగంగా గండిగుండం హైస్కూల్ ప్రహరీ గోడను తొలగించారని నష్ట పరిహారం ఇంకను అందలేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందించి పాఠశాల అభివృద్ధికి సహకరించాలన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



మాడుగుల, నవంబర్ 18 ప్రభాతవార్త
55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. గ్రంధాలయాధికారిణి ఎంఎస్ఎల్ జోగేశ్వరి, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చోడవరం బాలగణపతి పాఠశాల, చీడికాడ ఏపీ ఎంఎస్, చీడికాడ జిల్లా పరిషత్ పాఠశాల, ఖండివరం విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత కార్యక్రమంపై అవగాహన



**కురుపాం, నవంబర్ 18 ప్రభాతవార్త :** జన జాతీయ గౌరవ దినోత్సవాల్లో సందర్భంగా కురుపాం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు సహాయ గిరిజన సంక్షేమాధికారి చంద్రబాబు అవగాహన కలిగించారు. తదనంతరం ఇటీవల జిల్లాస్థాయి పోటీలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందించారు. వంద మీటర్ల పరుగులో బిడ్డిక సురేష్ రెండో స్థానం, 200 మీటర్ల పరుగులో బిడ్డిక శేఖర్ 1500 మీటర్ల పరుగులో పువ్వల జయసింహ, హైజంప్‌లో పువ్వల ప్రేమకుమార్ రెండోస్థానంలో, పాటల పోటీలలో గ్రూప్‌సాంగ్ విభాగంలోనూ, సోలో విభాగంలోనూ రెండవస్థానం పొందిన మూటక ఆకాష్, నిమ్మల ప్రభాష్ చరణ్ తేజలను సహాయ గిరిజన సంక్షేమ అధికారి, చంద్రబాబు ప్రదానోపాధ్యాయులు జి.రామ గోవిందలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి పోటీలకు క్రీడాకారులు ఎంపిక




**శృంగవరపుకోట, నవంబర్ 18 ప్రభాతవార్త :** మండలంలోని భావానీ నగర్ గ్రామంలోని డివిఎల్ స్కూల్‌కు సంబంధించి ముగ్గురు క్రీడాకారులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని డీవీఎల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, పి.డి ముత్యాలునాయుడు తెలిపారు. కొత్తవలస మండలంలో జిందాల్ భారతీయ పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన ఎస్.కోట నియోజకవర్గ ఎస్జిఎఫ్ సెలక్షన్లో అండ్ 14 ఖోఖో పోటీలలో ఐ.నిఖిత, అండర్ -17 త్రోబాల్‌లో రాజేశ్వరి, అండర్ -14 త్రోబాల్‌లో దీక్షితలు ఎంపికయ్యారన్నారు. అలాగే ధర్మవరం ప్రభుత్వం జిల్లాపరిషత్ హైస్కూల్ నుంచి వివిధ క్రీడ అంశాలలో తొమ్మిది మంది క్రీడాకారులు ఎంపికయ్యారని హైస్కూల్ పిడి పి.శ్రీరాములు తెలిపారు. జిల్లాస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు ఈ సందర్భంగా డీవీఎల్ స్కూల్ అధినేత డాక్టర్ పి.వరలక్ష్మి, ప్రిన్సిపాల్ రమేష్, పి.డి ముత్యాలనాయుడు, పలువురు ఉపాధ్యాయులు, దర్మవరం హైస్కూల్ హెచ్.ఎం బి.లక్ష్మి, పి.డి శ్రీరాములు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు అభినందలు తెలిపారు.

# చెకుముకి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ



**బాడంగి, నవంబర్ 18 ప్రభాతవార్త :** బాడంగి జిల్లాపరిషత్ పాఠశాల విద్యార్థులు చెకుముకి మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చూపి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారని జడ్పీఉన్నత పాఠశాల హెచ్.ఎం.త్రినాథరావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్స్ పోటీ పరీక్షలు నిర్వహించడం వలన పిల్లల్లో సైన్స్ విజ్ఞాన అభివృద్ధికి మూఢచారాలను పారద్రోలటానికి విద్య, ఆరోగ్యం, అభిశృద్ధి అంశాల సమగ్ర విశ్లేషణ కోసం ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. మండలలో అన్ని పాఠశాలల నుంచి విద్యార్థులు చెకుముకి పరీక్షకు పోటీ పడగా జడ్పీహెచ్ బాడంగి ప్రథమ పాల్లేరు జడ్పీ ఉన్నత పాఠశాలకు ద్వాతీయ గొల్లాది జడ్పీ పాఠశాలకు తృతీయ స్థానాలు సాధించారు. వీరికి బహుమతులు ప్రదానం చేసి అభినదించారు. ప్రధమ స్థానం పొందిన బాడంగి పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి పరీక్షకు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమంలో రేజేరు, పాల్తేరు, వాడాడ, గొల్లాది, బాడంగి పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మండల కన్వీనర్ కె.ఈశ్వరరావు, సత్యనారాయణ హాజరయ్యారు.

# ఆ భూమిపై ఎటువంటి లావాదేవీలు నిషేధం




**బొబ్బిలి, నవంబర్ 18 ప్రభాతవార్త :** బొబ్బిలి పట్టణ పరిధిలోనఇ లక్ష్మి జ్యూట్ మిల్లు భూములలో 31 సెంట్లు భూమిపై ఎటువంటి ఆర్థిక లావాదేవీలు జరపకూడదని తహాశీల్దార్ హెచ్చరిక జారీ చేశారు. శుక్రవారం లక్ష్మిజ్యూట్‌మిల్లు మూత వేసి అనంతరం అమ్మకాలు జరిపారు. దాని మధ్యలో సుమారు 32సెంట్లు భూమి ప్రభుత్వ భూమి ఉందని బొబ్బిలి మండలంలో మల్లంపేట గ్రామంలో సర్వేనెంబర్ 68/1 గల 32 సెంట్లు భూమిపై బొబ్బిలి రెవెన్యూ పరిధిలో ఉంది. దీనిపై అమ్మకాలు కొనుగోలు జరుపుటకు ఎవరికి అనుమతిలేదని తహ శీల్దార్ రాజారావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కల్యాణ్ చక్రవర్తి, విఆర్ఓ శ్రీనివాసరావు హెచ్చరిక బోర్డులు జారీ చేశారు.

# గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలు



**భోగాపురం, నవంబర్ 18 ప్రభాతవార్త :** భోగాపురం యువతకు విజ్ఞానం వైపు మళ్లించే గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని లైబ్రేరియన్ వై.మహేష్ అన్నారు. గ్రంథాలయ వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్‌ఎం వైదా శ్రీరామ్ ఆధ్వర్యంలో లైబ్రేరియన్ మహేష్ విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవ ముగింపు రోజున బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని లైబ్రేరియన్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలన



**బలిజిపేట, నవంబర్ 18 ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లా జాయింట్ కలెక్టర్ ఓఆనంద్, ఎఓ శ్రావణ్ కుమారు పరిశీలించారు. మండలంలో మిర్తివలస, తుమరాడ,గ్రామాలలో పరిశీలించారు. గోనె సంచులు నిల్వలు, ధాన్యం మార్చిరైజర్ యంత్రాలు పరిశీలించారు. పనితీరును గమనించారు.ఎంతపంట వేసారు. ఎంత దిగుబడి వస్తుంది. ఎప్పుడు నూర్పేలు చేస్తారు అని రైతులను అడిగి తెలుసు కొన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టెక్నికల్ అసిస్టెంట్లు వాలంటరీను రూట్‌ఆఫీసర్లు తప్పని సరిగా అంకిత భావంతో పనిచేసి నాడు పూర్తిస్థాయిలో రైతులకు న్యాయం చేయగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహాశీల్దార్, ఎంపిడిఓ, సిఎస్‌డిటి, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలకు సకల సౌకర్యాలు



**గరివిడి, నవంబర్ 18 ప్రభాతవార్త :** జగనన్న కాలనీలకు విద్యుత్ వెలుగులతో పాటు, సఖల సౌకర్యాలు కల్పన వైకాపా సర్కార్‌తోనే సాధ్యమని ఎఎంసి మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు అన్నారు. వెదుళ్లవలస జగనన్న కాలనీలో శుక్రవారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించిన ఆయన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల బతుకుల్లో వెలుగు నింపుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంకి అండదండలు అందివ్వాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొణిశి కృష్ణంనాయుడు, లెంక శ్రీరాములునాయుడు, తమ్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విస్తరణ పనులకు సహకరించాలి



**గజపతినగరం, నవంబర్ 18 ప్రభాతవార్త :** గజపతినగరం పట్టణ పరిధిలోని జాతీయ రహదారిపై శనివారం చేపట్టనున్న విస్తరణ పనులకు వర్తకులు, దుకాణాల యజమానులు సహకరించాలని బొబ్బిలి డిఎస్పీ బి.మోహనరావు శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో రహదారికి ఇరువైపులా దుకాణాలు కలిగిన వ్యాపారులు, బిల్డింగ్ యజమాను లతో డిఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంపావతి వంతెన నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు జరగనున్న ఈ విస్తరణ పనులకు మీవంతు సహకారం అవసరమన్నారు. హైవే అథారిటీ ముందుగా మార్క్ చేసిన కొలతలు ప్రకారమే విస్తరణ పనులు జరుగుతాయన్నారు. దీనిపై వ్యాపారులు, యజమానులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. శనివారం రెవెన్యూ, పోలీస్ ఎస్.హెచ్, పంచాయతీరాజ్ అధికారులు సమక్షంలోనే ఎటువంటి అనుమానాలకు తావులేకుండా విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపకదన జరుగుతాయన్నారు. ఎవరికి ఎటువంటి సందేహాలు ఉనన వ్యక్తం చేయవచ్చన న్నారు. ఈ కార్యక్రమంలో సిఐ లెంక అప్పలనాయుడు, ఎస్.ఐ సి.హెచ్.గంగరాజు, వర్తక సంఘం అద్యక్షులు కె.సాంబమూర్తి,వ్యాపారులు పాల్గొన్నారు.

# ఎవరి స్థలాల్లో వారు ఇళ్ల నిర్మాణం చేయాలి



**పార్వతీపురం, నవంబర్ 18 ప్రభాతవార్త :** జిల్లాలో గృహ నిర్మాణ కాలనీల నిర్మాణాలలో బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అన్నారు. ఒకరికి మంజూరు చేసిన స్థలంలో ఇతరులు అక్రమంఆ నిర్మాణాలు చేపడితే అటువంటి విషయాలను బెదిరింపులు, దౌర్జన్యాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వంపై ఉదని ఆయన పేర్కొన్నారు. బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడి వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఒకరికి కేటాయించిన ఇంటి స్థలంలో మరొకరు ఇల్లు నిర్మించుకోవడం వంటి సంఘటనలపై వస్తున్న పలు కథనాలపై జిల్లా కలెక్టర్ స్పందించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలో గృహ లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, నిబంధనలు అనుగుణంగా పట్టాలను జారీ చేయడం జరిగిందన్నారు. సంబందిత లబ్దిదారులు వారికి మంజూరు చేసిన స్థలాల్లో నిర్మాణాలు చేపట్టాలని ఆయన కోరారు. ఒకరి స్థలంలో ఇంకోకరు ఇల్లు నిర్మానం చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# కేసలి లిఫ్ట్ ఇరిగేషన్‌కు మోక్షమెప్పుడో!



**పాచిపెంట, నవంబర్ 18 ప్రభాతవార్త :** మండలంలో వేగవతి నదిని అనుసరించి మంజూరు చేసిన కేసలి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు నిలిచిపోవడంతో రైతులు లిఫ్ట్‌ఇరిగేషన్ మోక్షమొప్పుడని ఎదురు చూస్తున్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ గత ఐదు సంవత్సరాలు క్రితం మంజూరు చేశారు. లిఫ్ట్‌ఇరిగేషన్ పనులు వేగావతి నదిలో లక్షల రూపాయలు వ్యయంతో దాని నిర్మాణం దానిని నిర్మించి పైపులైను ద్వారా సాగునీరు అందించడానికి సిద్ధం చేసి మద్యస్థంలో నిలిపి వేశారు.

విద్యుత్ మోటార్లు బిగించేందుకు విద్యుత్ స్తంభాలు విద్యుత్ లైన్లో నిర్మించినప్పటికీ చివరికి 30 శాతం పనులు చేయకపోవడం లిఫ్ట్ ఇరిఏషన్ కింద ఆయకట్టు దారులకు సాగునీరు కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఏ దృక్పథంలో లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేసిందో దానికి విరుద్ధంగా పనులు మద్యలో నిలిచిపోవడం వలన ప్రభుత్వ ఆశయాలకి తూట్లు పడుతున్నాయి. దేశం పార్టీ హయాంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం మంజూరైంది. అధికారులు కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడంతో ఎక్కడ పనులు అక్కడ నిలిచిపోయాయని పలువురు రైతులు పనులు పూర్తయికి కోటికిపెంట, కేసలి పంచాయతీల్లో గల 200 ఎకరాలకు సాగునీరందుతుందని పలు రైతులు కోరుతున్నారు. పనులు మధ్యలో నిలిచిపోవడం వలన లక్షలాది రూపాయలు ఏమయ్యాయో, ప్రజలు సొమ్ము దుర్వినియోగం అవుతుందని పలువురు అంటున్నారు.

# పిఎంఎంఎస్‌వై ద్వారా యువతకు ఉపాధి

## – మత్స్యపరిశ్రమ వృద్ధికి కృషి చేయాలి – జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి



**విజయనగరం (ప్రభాత వార్త) :** ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా జిల్లాలో మత్స్యపరిశ్రమను అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. ఈ పథకం ద్వారా జిల్లాలో మత్స్య పరిశ్రమ వృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. పిఎంఎంఎస్‌వై పథకం అమలుపై కలెక్టర్ తన ఛాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ మత్స్యకారుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చేందుకు పిఎంఎంఎస్‌వై పథకాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. 2020-21, 2021-22 సంవత్సరాలకు సంబంధించి పిఎంఎంఎస్‌వై పథకానికి జిల్లాలో మొత్తం 219 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. సాధారణ అభ్యర్థుకలు 40 శాతం, మహిళలు, ఎస్‌సి, ఎస్టీ మత్స్యకారులకు 60 శాతం సబ్సిడీని ఇవ్వడం జరుగుతుందన్నారు. 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.10.89 కోట్ల విలువైన ప్రాజెక్టులు, 2021-22 సంవత్సరానికి సంబంధించి రూ.15.01 కోట్ల విలువైన ప్రాజెక్టులకు అనుమతి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. బయోఫ్లాగ్ విధానంలో చేపల పెంపకం, చేప పిల్లల నిల్వ కేంద్రాలు, సముద్రాలు, నదుల్లో కేజ్ యూనిట్ల ద్వారా చేపల సాగు, ఐస్ బాక్సులతో మోటార్ సైకిళ్ల పంపిణీ, లైవ్ ఫిష్ విక్రయకేంద్రాలు, ఫిష్ కియోస్క్‌లు, చేపల బజార్ల ఏర్పాటు, చేపల విక్రయ వాహనాలు, మూడు చక్రాల వాహనాలు, చేపల పడవలు, పడవలకు జాడ తెలుసుకొనేందుకు అవసరమైన పరికరాల ఏర్పాటు, వివిధ రకాల చేపల విక్రయ కేంద్రాల ఏర్పాటుకు ఈ పథకం క్రింద ప్రతిపాదనలు వచ్చినట్లు వివరించారు. ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న యూనిట్లను చూపించి, ఔత్సాహికులకు స్ఫూర్తి కలిగించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.నిర్మలాకుమారి, జెడ్పి సిఇఓ డాక్టర్ ఎం.అశోక్ కుమార్, డిఆర్‌డిఎ పిడి ఎ.కలఆయణ చక్రవర్తి, జిల్లా వ్యవసాయాధికారి తారకరామరావు, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ వై.వి.రమణ, ఎల్‌డిఎం శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**గరుగుబిల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త :** సైబర్ నేరాలపై బ్యాంకు ఖాతాదారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గరుగుబిల్లి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ వి.వి.ఆర్.రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం రిజర్వ్‌బ్యాంకు ఆదేశాలు మేరకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మాట్లాడుతూ బ్యాంకు పరిధిలోని పలు గ్రామాల్లో ఇప్పటికే అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి బ్యాంకు ఖాతా వివరాలు అదేవిధంగా ఎటిఎం పిన్ తదితర వాటి వివరాలు అడిగితే ఖాతాదారులు చెప్పకుండా ఉండాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తుల ఫోన్‌కాల్స్‌కు స్పందించవద్దని మేనేజర్ వి.వి.ఆర్.రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఏ.పి గ్రామీణ వికాస్ బ్యాంకు ఫీల్డ్ అసిస్టెంట్ జొన్నాడ శంకర్ శ్రీను మాట్లాడుతూ లోన్‌యాప్‌లతో అనర్థాలపై ప్రజలకు వివరించారు. ఈ సమావేశంలో గ్రామైక్య సంఘం అద్యక్షురాలు గొట్టాపు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years
శనివారం, 19 నవంబర్ 2022

# మేయర్ అంటే అంత చులకనా!!

## – ఆమె మాటకు విలువలేదు – ఆదేశాలకు దిక్కులేదు




ఫైల్ ఫొటోలు

**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 18 ప్రభాతవార్త :** విజయనగరం నగరపాలక సంస్థ మేయర్ వెంపడాపు విజయలక్ష్మి నగరానికి ప్రధమ పౌరురాలు. ప్రోటోకాల్ ప్రకారం ఆమెకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. కానీ విజయనగరం నగరపాలక సంస్థలో ఆవిధంగా జరగడం లేదు. ఆమె మాటను అధికారులు పరిగణలోకి తీసుకోవడం లేదు. ఆమె మాటకు విలువ లేకుండా పోతోంది. ఆమె ఆదేశాలను ఏ అధికారి ఖాతరు చేయడం లేదు. 'పేరుకే మేయర్ ఆమెకు దక్కే గౌరవం సున్నా' అనడానికి ఇదొక చక్కని ఉదాహరణ. సెప్టెంబర్ 19వ తేదీన నగరపాలక సంస్థ కార్యాలయంతో పాటు కార్యాలయ ఆవరణను మేయర్ విజయలక్ష్మి తనిఖీ చేశారు. కార్యాలయం పైభాగంలో వాటరుట్యాంకు పైపులీకు అవుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. పైపులీకు ద్వారా వచ్చే నీటితో భవనం తడిసిపోతున్న విషయాన్ని గమనించి వెంటనే మరమ్మతులు చేయాలని ఏఈ వెంకటేశ్వరరావును ఆదేశించారు. ఇంతవరకు ఆయన కనీసం పట్టించుకోలేదు. పైపులీకు ద్వారా వచ్చే నీటితో కార్యాలయ ఆవరణ నాచుపట్టి అధ్వాన్నంగా తయారైంది. దీనిని బాగుచేయాలని ఏఈని ఆదేశించగా ఆయన కనీసం ఖాతరు చేయకపోవడం దారుణమని పలువురు అంటున్నారు. అలాగే రెవెన్యూ విభాగం గది చాలడం లేదని రెవెన్యూ ఉద్యోగులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఇ.ఇ శ్రీనివాసరావును మేయర్ ఆదేశించారు. ఇంతవరకు దీని గురించి ఆయన కూడా కనీసం పట్టించుకోలేదు. దీనిని బట్టి నగరపాలక సంస్థలో మేయర్‌కు దక్కే గౌరవాన్ని, ప్రోటోకాల్‌ను అవగాహన చేసుకోవచ్చునని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. నగరపాలకసంస్థ రాజకీయాలు, వ్యవహారాలు ఒక నాయకుని చేతిలో బందీ కావడంతో మేయర్ మాటకు విలువలేకుండా పోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులు కూడా ఆమెను చులకనగా చూస్తున్నారని ఆరోపణలు కూడా వస్తున్నాయి.

# గ్రామాల్లో పారదర్శకంగా సోషల్ ఆడిట్ నిర్వహించాలి



**బొండపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త :** బొండపల్లి గ్రామాల్లో పక్కాగా ఉపాధి నిధులతో చేపట్టిన పనులకు సంబందించి సోషల్ ఆడిట్‌ను పారదర్శకంగా నిర్వహించి నివేదికలను పక్కాగా ప్రజావేదిక దృష్టికి తీసుకురావాలని ఎంపిపి చల్ల చలంనాయుడు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం సోషల్ ఆడిట్ కన్వెర్జన్సీ సమావేశం సోషల్ ఆడిట్ డిఆర్‌పిలు ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులతో నిర్వహించారు. ఈ సందర్భంగా 2020-2021, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో గ్రామాల్లో చేపట్టిన పనులకు సంబందించి ఆడిట్ నిర్వహించనున్నందున అందుకు సంబంధిత క్షేత్రస్థాయిలో జరిగిన పనులతో పాటు చెల్లింపులను పక్కాగా పరిశీలించి ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరిశీలన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక విభాగం ఎడిఎ మహాలక్ష్మి, ఎ.ఎస్.ఒ రాజేశ్వరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **Killamsetty Srinivasa Rao,** S/o late Ganapathi Rao, aged 52 years Residing at Flat No: G-2, Balaji Residency, Nehru Road, Near II-Town Police Station, Srikakulam - 532001, Andhra Pradesh. I have changed my name from **KILLAMSETTI SRINIVASA RAO** to **KILLAMSETTY SRINIVASA RAO.** Henceforth I known as **KILLAMSETTY SRINIVASA RAO.**

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

ROSARB శాఖ, రీజనల్ ఆఫీస్, 10-1-44/10, & 11, పీజె ప్లాజా, 4వ అంతస్తు, వి.ఐ.పి రోడ్డు, టైకూన్ హోటల్ ఎదురుగా, విశాఖపట్నం-530003.

BOB/RINVIZ/ROVIS/558806621/RECY తేది.31.10.2022

**అమ్మకపు ప్రకటన (30 రోజుల నోటీసు)**

1) **శ్రీ నరమామిడి వెంకట పార్వతి నంద కిషోర్, తండ్రి. నరమామిడి అర్లయ్య,** ఫ్లాట్ నెం.101, క్రింది అంతస్తు, శ్రీ నిలయం, ప్లాట్ నెం.34, సర్వే నెం.223, ప్రశాంత్ నగర్ లే-అవుట్, పెదతడివాడ గ్రామం & పంచాయితీ, డెంకాడ మండలం, విజయనగరం-535002.

2) **శ్రీ నరమామిడి ప్రభునందన్, తండ్రి. నరమామిడి వెంకట పార్వతి నంద కిషోర్,** ఫ్లాట్ నెం.303, బృందావనం అపార్ట్‌మెంట్స్, గుంటూరువారి వీధి, కొత్తపేట, విజయనగరం-535002.

**అయ్యా !**

**విషయం : సర్ఫేసి యాక్టు 2002 నందు చెప్పబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) ప్రకారం జారీచేసిన 30 రోజుల నోటీసు**

**బ్యాంక్ ఆఫ్ బరోడా, రింగ్ రోడ్డు బ్రాంచి, విజయనగరం** వారి తరుపున అధీకృత అధికారి బ్యాంక్ ఆఫ్ బరోడా, దిగువ తెలిపిన తేదీలలో మిమ్ములను కోరుతూ ఈ క్రింది లోను ఖాతాలకు చెందిన బకాయి మొత్తాలను అనగా పైన తెలిపిన ఋణగ్రహీత **శ్రీ నరమామిడి వెంకట పార్వతి నంద కిషోర్ (ఋణగ్రహీత) & శ్రీ నరమామిడి ప్రభునందన్ (సహ-ఋణగ్రహీత)** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.14,50,162/- (అక్షరాల పద్నాలుగు లక్షల యాభై వేల నూట అరవై రెండు రూపాయలు మాత్రమే) + తేది.01.12.2019** నుండి వర్తించని వడ్డీ + ఇతర ఛార్జీలు ఏమైనా ఉన్నచో మరియు **తేది.11.12.2019** న **డిమాండ్ నోటీసు** జారీచేయడమైనది.

తదుపరి తమకు చెల్లించవలసిన బకాయిలు కొరకు సదరు యాక్టులోని సెక్షన్ 13(4) ప్రకారం స్వాధీనత నోటీసు నందు వివరముగా చెప్పబడిన సెక్యూర్డ్ ఆస్తిని **తేది.18.03.2020 న లాంఛనాత్మకంగా స్వాధీనం** చేసికొన్నారు మరియు ప్రత్యేక తేదీలలో సర్ఫేసి యాక్టు ప్రకారం **స్వాధీనత ప్రకటనను ఆంధ్రప్రభ (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) లలో తేది.21.03.2020** న ప్రచురించినారు.

అందుచే సదరు యాక్టు నిబంధనల ప్రకారం 30 రోజుల నోటీసును, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూలు 8(6) ప్రకారం అమ్మకంనకు ముందస్తు నోటీసును దిగువ తెలిపిన తేదీలలో చెల్లించవలసిన బకాయి మొత్తంను చెల్లించవలసినదిగా కోరుతూ జారీచేయుచున్నాము.

ఇందుమూలముగా మీ అందరికి ఆఖరిసారిగా దిగువ తెలిపి బకాయి సొమ్ము మొత్తం **రూ.14,50,162/- (అక్షరాల పద్నాలుగు లక్షల యాభై వేల నూట అరవై రెండు రూపాయలు మాత్రమే) + తేది.01.12.2019** నుండి వర్తించని వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఏవైనా ఉంటే ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించుటకు మరియు ఆస్తిని బ్యాంకు నుండి విడిపించుకొనుటకు అవకాశము ఇచ్చినాము అట్లు చేయుటలో విఫలమైనచో దిగువ ఏదైనా పద్ధతిలో ఆస్తి అమ్మకం చేయబడును. (వివరములు దిగువ చెప్పబడినవి)

**స్థిరాస్తి వివరములు**

విజయనగరం జిల్లా, విజయనగరం రిజిస్ట్రేషన్, భోగాపురం ఎస్.ఆర్.ఓ, డెంకాడ మండలం, పెదతడివాడ గ్రామం & పంచాయితీ యొక్క సర్వే నెం.223 లోని ప్రశాంత్ నగర్ లే-అవుట్ (ఎల్.పి.నెం.94/2015) నందు ప్లాట్ నెం.34 లోని 364 చ॥గ॥లు విస్తీర్ణంలోని అవిభాజ్యమైన వాటాతో గల 45.50 చ॥గ॥లు విస్తీర్ణం నందు ఖాళీ ఇంటి స్థలంతో పాటు 1000 చ॥అ॥లులోని (అన్ని కామన్ ఏరియాలు) మరియు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల **శ్రీ నిలయం** అను పేరుతో ఉన్న క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.101 తో గల నివాసయోగ్యమైన యూనిట్ సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడినది. **హద్దులు : తూర్పు** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : ప్లాట్ నెం.33, **ఉత్తరం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెం.35. **కొలతలు : తూర్పు వైపున** : 52 అ॥లు లేదా 15.84 మీ॥లు, **పడమర వైపున** : 52 అ॥లు లేదా 15.84 మీ॥లు, **ఉత్తరం వైపున** : 63 అ॥లు లేదా 19.20 మీ॥లు, **దక్షిణం వైపున** : 63 అ॥లు లేదా 19.20 మీ॥లు. **శ్రీ నిలయం అను పేరుతో గల భవనంలోని క్రింది అంతస్తు నందు ఫ్లాట్ నెం.101 యొక్క హద్దులు : తూర్పు** : మెట్లు, కామన్ కారిడార్ & లిఫ్ట్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.

సర్ఫేసి చట్టం నందు నిబంధనల ప్రకారం ఈ దిగువ చెప్పిన ఏదేని పద్ధతుల ద్వారా ఆస్తి అమ్మకం చేయబడును.

(ఎ) ఇదేవిధమైన ఆస్తితో వ్యవహరించు వారు లేదా ఆస్తిని కొనుగోలు చేయుటయందు ఆసక్తిగల వారి నుండి కొటేషన్‌లు ఆహ్వానించుట; లేదా

(బి) ప్రజలనుండి టెండర్లు ఆహ్వానించుట; లేదా

(సి) ఇ-పద్ధతితో సహా బహిరంగ వేలం నిర్వహించుట; లేదా

(డి) ప్రైవేట్ ట్రీటి

సదరు యాక్టు / లేదా ఏదైనా అమలులో ఉన్న చట్టం ప్రకారం బ్యాంకు వారికి గల హక్కులకు భంగం లేకుండా ఎటువంటి పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీచేయబడినది.

**తేది : 18.11.2022**
**ప్రదేశం : విశాఖపట్నం**

**సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
**బ్యాంక్ ఆఫ్ బరోడా**

# నయన్‌కు విఘ్నేష్ బర్త్‌డే విషెస్



లేడీ సూపర్‌స్టార్ నయనతార తన పుట్టినరోజు వేడుకను శుక్రవారం జరుపుకున్నారు.. ఆమె నటుడు, దర్శకుడు , నిర్మాత విఘ్నేష్‌ను వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే..కాగా పుట్టినరోజు సందర్భంగా ఆమెకు పలువురు ప్రముఖులు శుభకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా విఘ్నేష్ తన అధికారిక ఇన్‌స్టా ప్రొఫైల్‌ను తీసుకుని తన భార్యకు హృదయపూర్వక గమనికను అందించారు. 'నయన్‌తో ఇది 9వ పుట్టినరోజు. మీరు ప్రతి పుట్టినరోజు ప్రత్యేకంగా, గుర్తుండిపోయేలా విభిన్నంగా ఉంటారు. అయితే ఇది అందరికంటే ప్రత్యేకమైంది.. ఎందుకంటే మేం భార్యభర్తలుగా కలిసి జీవితాన్ని ప్రారంభించాము.. అందంగా ఆశీర్వదించబడిన ఇద్దరు పల్లిల తండ్రి, తల్లి అంటూ చెప్పుకొచ్చారు.. అతన, ఆమె మాతృత్వం, నవజాత శిశువుల గురించి ప్రస్తావించారు. ఈ పోస్ట్ నెటిజన్లనుంచి మంచి స్పందన రాబట్టుకుంది.. అంతేకాదు ఆమె పుట్టినరోజు సందర్భంగా అందమైన ఫొటోలను అభిమాను లతో, ఫాలోవర్స్‌తో పంచుకున్నారు. ఇవి ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గామారాయి..

# పిసి సంచలన వ్యాఖ్యలు...



బాలీవుడ్‌లో ఎన్నో సాహస పాత్రలు చేసి దేశవ్యాప్తంగా గుర్తింపుతెచ్చుకున్న స్టార్‌హీరోయిన్ ప్రియాంక చోప్రా.. అంతటి పాపులారిటీ దక్కించుకున్నారామె..నటనతో పాటు డ్యాన్స్‌తో కూడ తనను తాను నిరూపించుకుందామె. ఆ తర్వాత అంతర్జాతీయ స్థాయి నటిగా మారారు. హిందీతోపాటు హాలీవుడ్ సినిమాల్లో, ఇంగ్లీషు ఇతర అంతర్జాతీయ భాష చిత్రాలు, సిరీస్‌ల్లో కూడ ఆమె నటిస్తోంది. తాజాగా చేసిన సిటాడెల్ ప్రమోషన్స్ కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన వ్యక్తులతో నటించటం ఎలా అన్పిస్తోంది అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. ది బెస్ట్ నటీనటులతో కలిసి నటించటం వల్ల నా నటనలో కూడ పరిణితి సాధించానని, అద్భుతమైన నటిగా తాను ఎదిగాను అని భావిస్తున్నట్టు తెలిపిందామె.. ఇండస్ట్రీకి చెందిన నటీనటులు విషయమై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారామె.. నటీనటులు ఎవరో రాసిన ఇచ్చిన స్క్రిప్టులో నటిస్తున్నారు.. గాయనీ గాయకులు పాడిన పాటలకు నటీనటులు లిప్ సింక్ చేస్తున్నారు. కొరియోగ్రాఫర్ చెప్పిన స్టెప్పులను వేస్తారు.. సినిమా దర్శకుడు, ఇతర టెక్నీషియన్లు ప్రయత్నంకు నటీనటులు ప్రాణం పోస్తారు..అంటూ పిసి పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను కొందరు సోషల్‌మీడియాలో కొందరు ఈ వ్యాఖ్యలను బాలీవుడ్ నటీనటులకు అన్వయించి కొందరు పిసి ని విమర్శిస్తూ ఉంటే ,మరికొందరు ఆమె మాటలు మొత్తం నటీనటులను అవమానించే విధంగా ఉన్నాయని అంటూ విమర్శలు చేస్తున్నారు.

# సాహసవీరుని జీవిత కథలో..



బాలీవుడ్‌స్టార్ హీరో అక్షయ్‌కుమార్ ... కమర్షియల్ చిత్రాలతోపాటు వినూత్న ప్రయోగాలకు ఆయన ముందుంటారనే విషయం తెలిసిందే. ఎలాంటి జానర్ చిత్రాలైనా అజయ్ సరితూగుతాడని పలు మార్లు నిరూపించుకున్నారాయన.. ఎలాంటి పాత్రలోనైనా ఆయన రాణించగలడని గతంలో ఆయన చేసిన చిత్రాలే నిరూపించాయి.. కేవలం తెరపై హీరో, విలన్ అనే భావన లేకుండా ముందడుగు వేయటం ఆయనకు మాత్రమే చెల్లింది. .పాత్ర నచ్చితే చాలు ఎస్ అనే మాట మినహా నో అని ఏనాడు చెప్పలేదాయన.. తాజాగా బయోపిక్ అనే న్యూజానర్‌లో కూడ ఆయన ఎంట్రీ ఇచ్చారు. వెండితెరపై రాజసం ఉట్టిపడే పాత్రల కోసం ఆయన కూడ ఎంతో ఆసక్తిగా ఉన్నారని తెలుస్తోంది.ఇటీలే హిస్టారికల్ డ్రామా సామ్రాట్ పృధ్వీరాజ్‌గా ప్రేక్షకులను కన్పించారు. భారీ అంచనాల మధ్య విడుదలైన సినిమా అది.. అయితే అంతగా ఆదరణ పొందలేకపోయిందా సినిమా.. దీంతో మరాఠా యోధుడి కథనే టార్గెట్ చేసి బరిలోకి దిగుతున్నారు.. చత్రపతి శివాజీ కతలో నటించటానికి రెడీ అవుతున్నారు. కాగా ఆయనకు ఇది తొలి మరాఠి అరంగేట్ర చిత్రం కానుంది.. ఈసినిమా ఇతర భాషల్లో కూడ విడుదల కానుంది.. ఈ ప్రాజెక్టు తనపై ఉంచి బృహత్తర బాద్యత అని, ఇది తనకు డ్రీమ్ రోల్ అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా అక్షయ్ మరో బయోపిక్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.. ఓ గొప్ప సాహసవీరుడు నిజజీవితంలో ప్రవేశించటానికి రెడీ అవుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఓ బొగ్గు గని ప్రమాదంలో సుమారు 64 మందిని కాపాడిన గొప్ప మనిషిగా నిలిచిన జశ్వంత్ సిగ్ గ్రిల్ జీవిత కథలో ఆయన నటించబోతున్నారు. ఈ విషయాన్ని స్వయంగా ఆయన ప్రకటించారు. ప్రముఖ దర్శకుడు టిన్ సురేష్ దేశాయ్ ఈచిత్రాన్ని తెరకెక్కించనున్నారు.. ఇలాంటి అడ్వెంచర్లు జశనంత్ ఎన్నో చేశారు. అందుకు గానూ పలు పురస్కారాలు అందుకు న్నారు. 2019లో దురదృష్టవశాత్తూ ఆయన మృతిచెందారు. ఇపుడు ఆయన జీవిత కథకు అక్షయ్ కుమార్ వెండి తెర రూపంలో ఇవ్వబోతున్నారు. పూజా ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది..




# 'మీట్ క్యూట్' ట్రైలర్ రిలీజ్

టీజర్‌తో అందరినీ మెస్మరైజ్ చేసిన 'మీట్‌క్యూట్' టీం తాజాగా శుక్రవారం ట్రైలర్‌ను విడుదల చేసింది.. టీజర్ అన్ని ప్రధాన పాత్రలను పరిచయం చేసిన రోల్ కోస్టర్ ఎమోషన్‌ను చూపించగా, ట్రైలర్ మరింతగా ఆకట్టుకుంది. నీకు మీట్ క్యూట్ అంటే తెలుసా... అనుకోకుండా ఇద్దరు పరిచయం లేని వ్యక్తులు మొదటిసారి కలిసినపుడు వాళ్ల మధ్య వచ్చే అందమైన పరిస్థితులు, మాటలు, ఆ జ్ఞాపకాలు జీవితాంతం గుర్తుండిపోతాయి.. అంటూ నాని వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైన ఈ ట్రైలర్ మనసుకు హత్తుకునేలా ఉంది. కొన్ని అర్బన్ ప్రేమ కథలను , విభిన్న ప్రేమికుల మధ్య విభిన్న భావోద్వేగాలను ఈ ట్రైలర్‌లో ఆవిష్కరించారు. మనం ప్రేమించే వారితోమనం ఇష్టపడే వాటి కోసం మాత్రమే గొడవడతాం.. అనే సందేశాన్ని ఈ ఎంథాలజీ





హృద్యంగా అందిస్తోంది.. ఇందులో ప్రతిపాత్రకు ప్రాముఖ్యత ఉందని తెలుస్తోంది.. ఈ తరం యువతకు రిలవెంట్‌గా ఉంది. సిరీస్‌లోని పెద్దలు రెండు తరాల మధ్య వారధిగా కన్పిస్తున్నారు.. అన్నిరకాల భావోద్వేగాల సమ్మేళనంగా మంచి ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా ఈ సిరీస్ ప్రజంట్ చేయటంలో దర్శకురాలు దీప్తి గంటా ఆకట్టుకున్నారు. ట్రైలర్‌లో చూపించిన భావోద్వేగాలు మనసుని హత్తుకునేలా ఉన్నాయి. వాల్ పోస్టర్ పతాకంపై ప్రశాంతి త్రిపురనేని ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సత్యరాజ్, రోహిణి మొల్లేటి, ఆదావర్మ, వర్షా బొల్లమ్మ, ఆకాంక్ష సింగ్, రుహాని శర్మ, సునయన, సంచిత, అశ్విన్‌కుమార్,శివ కందుకూరి, దీక్షిత్‌శెట్టి, గోవింద్ పద్మసూర్య, రాజా ప్రధానపాత్రలు పోషిస్తున్నారు. ఈనెల 25 నుంచి సోనీ లివ్‌లో ఎంథాలజీ స్ట్రీమింగ్ కానుంది..

# '18 పేజీస్' లిరికల్ వీడియో రెడీ

వరుస హిట్ సినిమాలను నిర్మిస్తున్న జీఏ2 పిక్చర్స్‌లో రాబోతున్న తదుపరి చిత్రం '18 పేజీస్'.. నిఖిల్ సిద్ధార్థ, అనుపమ పరమేశ్వరన్ నటిస్తున్న ఈసినిమాను బన్నీవాసు నిర్మిస్తున్నారు.. మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. ఇదివరకే రిలీజైన ఈచిత్రం టీజర్ సినిమాపై మరిన్ని అంచనాలను పెంచేసింది.. ఇటీవలే కార్తికేయ2 సినిమాతో పాన్‌ఇండియా హిట్‌ను నిఖిల్ అనుపమ పరమేశ్వరన్ అందుకున్న సంగతి తెలిసిందే.. కార్తికేయ2 తర్వాత అనుపమ పరమేశ్వరన్, నిఖిల్ జంటగా చేస్తున్న చిత్రం కావటంతో ఈ '18 పేజీస్' సినిమాపై





మంచి అంచనాలు ఉన్నాయి.. ఈచిత్రాన్ని డిసెంబరన 23న ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నారు.. ఈ నాస్టాల్జిక్ రొమాన్స్‌ను పుష్ప దర్శకుడు సుకమార్ రాశారు. ఇదివరకే కుమారి 21 ఎఫ్ చిత్రంతో హిట్ అందుకున్న పల్నాటి సూర్యప్రతాప్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం నుంచి విడుదల కాబోయే సాంగ్ అప్‌డేట్‌ను అధికారికంగా మేకర్స్ ప్రకటించారు. ఈచిత్రం నుంచి నన్నయ్య రాసిన.. అనే లిరికల్ వీడియో సాంగ్‌ను ఈనెల 22న విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఈచిత్రానికి గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. నవీన్ నూలి ఈచిత్రానికి ఎడిటర్‌గా వర్క్‌చేస్తున్నారు. ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 23న క్రిస్మస్ కానుకగా విడుదల చేయనున్నారు.

# 'వార్మెన్ బేస్ 51'



కెఆర్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నూతన నటుడు కార్తీక్ రాచపూడిని హీరోగా పరిచయం చేస్తూ కిశోర్ దర్శకత్వంలో ఆర్.మాధురీ రావు నిర్మిస్తున్న వార్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'వార్మెన్ బేస్ 51'.. సంయుక్త గాలి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఫస్ట్‌లుక్‌లో కార్తీక్ రాచపూడి వార్ ఫీల్డ్‌లో సోల్జర్‌గా కన్పించారు. కండలు తిరిగిన దేహంతో వార్ జాకెట్ ధరించి చేతిలోగన్‌తో యుద్ధభూమిలో కదిలిరావటం ఆకట్టుకుంది.. ఫస్ట్ లుక్ చూస్తుంటే ఈచిత్రంలో హై ఓల్టేజ్ యాక్షన్‌సీక్వెన్సులు ఉండబోతున్నాయని తెలుస్తోది. భానుచందర్, విశ్వ, జై, అదితి తివారీ ఇతర పాత్రలు పోషిస్తున్నారు..

# 'బేబీ' సినిమా టీజర్ రెడీ



హీరో ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య నటిస్తున్న కొత్త చిత్రం 'బేబీ'.. ఈచిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్కేఎన్, దర్శకుడు మారుతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సాయి రాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల నేషల్ అవార్డు అందుకున్న సాయి రాజేష్ తదుపరి చిత్రం కావటం సినిమాకు ప్లస్‌గా మారింది.. రీసెంట్‌గా చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈచిత్రం త్వరలోవిడుదల కానుంది.. సోమవారం టీజర్‌ను విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు. తాజాగా టీజర్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఇందులో రోజ్ ఫ్లవర్ పెటల్స్‌లో హీరోయిన్ వైష్ణవి వివిధ భావోద్వేగాలతో ఉన్నట్టు డిజైన్ చేశారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన ప్రతి పోస్టర్ క్రియేటివ్‌గా ఉండి సినిమా టీజర్‌పై అంచనాలు పెంచాయి.. న్యూ ఏజ్ లవ్‌స్టోరీగా తెరకెక్కుతున్న బేబీ మూవీపై సినీ ప్రియుల్లో మంచి అంచ నాలు ఏర్పడుతున్నాయి.ఈసినిమాను త్వరలోప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# ఫ్యాన్స్‌కు స్టార్ హీరో స్వీట్ వార్నింగ్



టాలీవుడ్‌లో స్టార్ హీరోల అభిమానులు, కోలీవుడ్ స్టారన హీరోల అభిమానులు ఒకరికొకరు పోటీలు తమతమ అభిమానుల హీరోలపై తమకున్న అభిమానాన్ని చాటుకుంటూ వస్తున్నారు. ఒకపుడు ప్లెక్సీలతో తమ అభిమానం చాటుకునే వారు. ఇపుడు అంతకు మించి అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. అంతేకాదు తమ అభిమాన హీరోలపై అభిమానాన్ని ఇతర హీరోలపై కోపం పెంచుకుంటున్నారనే టాక్ కూడ విన్పిస్తోంది. ఈ ధోరణి తమిళనాట అయితే చాలా ఎక్కువగా కన్పిస్తోందని అంటున్నారు. స్టార్ విజయ్ అభిమానులు, వర్సెస్ అజిత్ అభిమానులు ఒకరికొకరు నువ్వానేనా? అన్నట్టుగా సోషల్ మీడియాలో పరిస్థితి వాడీవేడీగా ఉంటుందనే సంగతి తెలిసిందే. రానున్న పొంగల్ సినిమాల ప్రమోషన్స్ జరగాల్సిన ఈ సమయంలో సోషల్‌మీడియాలో యాంటీ ఫ్యాన్స్ పేరుతో సినిమాలకు జరగబోతున్న డ్యామేజీని తల్చుకుని ఆయన సినిమాల నిర్మాతలు, దర్శకులు ఒకింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా హీరో అజిత్ అభిమానులకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. మనం బతకటంతో పాటు అవతలి వారిని కూడ బతకనిద్దాం. నెగెటివిటీ వద్దు. సోషల్ మీడియాలో డ్రామా వద్దు.. మీచుట్టూ కూడ మిమ్మల్ని ప్రోత్స మించేవారువారిని పెట్టుకోండి.. ఉన్నత లక్ష్యాలతో పెట్టుకుని వాటిని సాధించేందుకు ప్రయత్నించండి.. అంటూ అజిత్ ఫ్యాన్స్‌కు హితబోధ చేశారు. అజిత్ చేసిన పోస్టుకు కచ్చితంగా పాజిటివ్ రీచ్ అవుతాయని అంటున్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత దూషణలు తగ్గుతాయని అంటున్నారు.

# అదరగొట్టేలా 'బెల్ బాటమ్' భామ

బాలీవుడ్ బిజీ భామల్లో వాణికపూర్ కూడ ఉన్నారు. బ్యాక్‌టు బ్యాక్ భారీ పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తున్నారామె.. బాలీవుడ్‌లో సుదీర్ఘకాలం కొనసాగుతున్న ప్రతిభావంతురాలు ఆమె. 2013లో రొమాంటిక్ కామెడీ మూవీ 'శుద్ధ్ దేశీ రొమాన్స్'తో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది..



అంతేకాదు అదే ఏడాది ఉత్తమ అరంగేట్ర నాయికగా ఫిల్మ్‌ఫేర్ అవార్డును అందు కున్నారామె. కాగా తెలుగులో 'ఆహా కల్యాణం' చిత్రంలో నటించింది.. ఆ తర్వాత యాక్షన్ చిత్రాలు వార్ బెల్‌బాటమ్ మూవీస్‌తో ఆమె తన నటనతో ప్రశం సలు అందుకున్నారు. అంతే కాకుండా రొమాంటిక్ కామెడీ మూవీ 'చండీగఢ్ కరే ఆషికి' చిత్రంలో లింగమార్పిడి మహిళగా అద్భుతమైన నటన కనబరిచి మరోసారి మంచి నటిగా పేరు తెచ్చు కున్నారామె. అంతేకాదు లింగమార్పిడి అమ్మాయి పాత్రను పోషించిన ఏకైక బాలీవుడ్ నటిగా రికార్డు కెక్కింది.. దీంతో ఇపుడు అత్యంత అర్ధవంతమైన అంచనాలతో భారీ సినిమా లకు దర్శకుల మొదటి ఎంపికగా మారింది.. ఇపుడు ఆమె తదుపరి రిలీజ్‌లకు రానున్న చిత్రాల ప్రచారానికి సిద్ధమవు తోంది.. బ్యాక్‌టు బ్యాక్ మూడు రిలీజ్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోది.. వీటిలో ఒకటి దినేష్ విజన్ ప్రాజెక్టు ఒకటి ఆసిమ్ ఆహ్లువాలియాతో , మరొకటి నిఖిల్ అద్వానీ ప్రొడక్షన్స్‌తో చేస్తోది. బ్లాక్ బస్టర్ వార్ తర్వాత వాణి కెరీర్‌పరంగా పీక్‌లో ఉంది.. హిందీ పరిశ్రమలో ఆమె కెరీర్‌కు ఇది మైలు రాయిగా నిలిచింది.. కాగా చండీగఢ్ కరే ఆషికి చిత్రం నటిగా తన రేంజ్‌ను అమాంతం పెంచిం ది.. అంతేకాదు తాజాగా 'షంషేరా'లో అద్భుతమైన నటనను కనబర్చింది.. ఇదంతా ఒక ఎత్త యితే ఇపుడు ఆమె చేసిన ఫొటోషూట్లు అంతర్జాలంలో అందరికీ వణుకు పుట్టిస్తున్నాయి.. గుబులు రేపే అందాలతో వాణీ హడలెత్తిస్తోంది.. తనలోని స్టైల్ కంటెంట్‌ను మరో కొత్త కోణంలో ఆవిష్కరించి నట్టుగా అన్పిస్తోంది.. ముంబైలోని మాడాక్ ఆఫీస్ నుంచి బయలుదేరుతూ తెల్లటి ట్యాంక్ టాప్, గ్రీన్ బెల్‌బాటమ్ ఫ్యాంట్‌తో చూపరులను మరిపించింది. వీటికి తోడు అందమైన గాగుల్స్‌తో మెరిసిపోయింది.. ఆమె ధరించిన బెల్‌బాటమ్ ఫ్యాంట్ అందరినీ ఆకట్టుకుంటోంది..

# అప్పట్లో ఇంటి అద్దె కష్టాలు



కన్నడ ముద్దుగుమ్మ రష్మిక మందన్నా తాజాగా పాన్‌ఇండియా స్థాయిలో తన కెరీర్‌లో దూకుడు పెంచేసింది.. పారితో షికం కూడ పెద్దమొత్తంలో అందుకుం టోందని తెలుస్తోంది. .అంతేకాదు కాగా ఇపుడు ఆస్థాయిలో ఆదాయం కలిగిఉన్న ఈ భామ ఒకానొక సమయంలో అత్యంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొందట. ముఖ్యంగా బాల్యంలో నాన్న ఇంటి అద్దె చెల్లించలేక పదేపదే ఇల్లు మార్చే వారట..ఇంటిఅద్దె తక్కువ ఉన్న చోట ఉండాలని నాన్న పదే పదే ఇల్లు మార్చేవారట.. కాగా హీరోయిన్‌గా రష్మిక ఎంట్రీ ఇవ్వక ముందే ఆమె తండ్రి మెల్ల మెల్లగా ఆర్థికంగా స్థిరపడ్డారట.. రష్మిక హీరోయిన్‌గా ఇండస్ట్రీలో పెరుతెచ్చు కున్నాక తర్వాత కోట్ల రూపాయల వ్యాపారాలను చేస్తున్నారు. తన చిన్న పుడు నాన్న ఒక్క బొమ్మ కూడ కొనిచ్చి నట్టుగా కూడ గుర్తులేదు అంటూ రష్మిక చెప్పుకొచ్చారు. అత్యంత పేదరికం నుంచి తాను వచ్చి నట్టుగా తాజా ఇంటర్వ్యూలో ఆమె పేర్కొంటూ ఎమో షనల్ అయ్యారు. కాగా హీరోయిన్‌గా రష్మిక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న ప్పటికీ ఇపుడ నేషనల్ క్రష్‌గా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సంగతి తెలిసిందే..

# 'సీతారాం సిత్రాలు' టైటిల్ లోగో

రైజింగ్ హాండ్స్ ప్రొడక్షన్స్ నెంబర్1గా తెరకెక్కుతున్న చిత్రం సీతారాం సిత్రాలు..లక్ష్మణ్ , భ్రమరాంబిక , కిశోరి దాత్రక్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రం ద్వారా డి.నాగశశిధర్‌రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. సీతారాం సిత్రాలు చిత్రం టైటిల్ లోగోను ప్రముఖ సినిమాటోగ్రాఫర్ , డైరెక్టర్ కెవి గుహన్ విడుదల చేశారు.. టైటిల్ కొత్తఆ ఉంది.. ఫన్



ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతునన ఈచిత్రం అందరినీ అలరించాలని ఆశిస్తున్నానని అన్నారు. కామెడీ ప్రధాన ఇతివృత్తాంతంగా తెరకెక్కుతున్న ఈచిత్రంలో కథ, కథనాలు ప్రేక్షకులను అలరించబోతున్నాయి. త్వరలోనే ఈచిత్రం టైటిల్ ఫస్ట్‌లుక్ విడుదల కానుందని దర్శకుడు డి.నాగశశిధర్‌రెడ్డి తెలిపారు.

## తెంటువలసలో వరి పంట కోత ప్రయోగం



బాడంగి, నవంబర్ 18 ప్రభాతవార్త : మండలంలో తెంటువలస గ్రామంలో తెంటు కామేశ్వరరావు పొలంలో ఖరీఫ్ సీజన్‌లో నిర్వహిస్తున్న వరి పంట కోత ప్రయోగంను జి.శరత్‌చంద్రప్రసాద్ గ్రామ సహాయకుడు నిర్వహించగా వరిపంట రకం ఎంటియు 1121, 5-5 ప్లాటులో వచ్చిన ధాన్యం 15 250 గ్రామ ఎకరాకు 24.70 క్వింటాళ్ళు దిగుబడి వచ్చింది దీనికి పర్యవేక్షణ అధికారులు మండల వ్యవసాయాధికారి కె.శిరీష సహయ గణాంక అధికారి పి.రజిని తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలలో వ్యాసరచన పోటీలు



శృంగవరపుకోట, నవంబర్ 18 ప్రభాతవార్త : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఎస్.కోటశాఖ గ్రంథాలయంలో శుక్రవారం వ్యాసరచన, చిత్రలేఖనం, చదరంగం, క్యారమ్స్, వక్తృత్వం తదితర పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ శాఖాధికారి బి.లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 22వ తేదీ వరకు నిర్వహిస్తామని గ్రంథాలయశాఖాధికారి బి.లక్ష్మి తెలిపారు.

## వాలీబాల్ క్రీడాకారులు ఎంపిక



భోగాపురం, నవంబర్ 18 ప్రభాతవార్త : భోగాపురం త్వరలో రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న సిఎం ప్రైజ్‌మనీ వాలీబాల్ టోర్నమెంటుకు సంబంధించి స్థానిక జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల క్రీడామైదానంలో వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక శుక్రవారం నిర్వహించారు. వాలీబాల్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగిడి నాగన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ సలహదారు పడాల బానుప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని వాలీబాల్ క్రీడాకారుల ఎంపికలను ప్రారంభించారు. ఈ టోర్నమెంటుకు నాలుగు మండలాల నుంచి 40 మంది క్రీడాకారులు పాల్గొనగా బి.రాజా, ఎం.వెంకటరమణ, జి.సాయి, ఎస్.కిశోర్, డి.కనకరాజు, ఆర్.నవీన్‌కుమార్, కె.రమణ, డి.ఆనంద్, ఎస్.రామచంద్ర, జి.రాంబాబు, ఎం.ప్రకాష్, పి.వర్షన్‌లను సిఎం ప్రైజ్‌మనీ వాలీబాల్ టోర్నమెంటుకు ఎంపిక చేశారు. ఈ క్యాక్రమంలో హెచ్.ఎం వైదా శ్రీరామ్, మాజీ నేషనల్ వాలీబాల్ క్రీడాకారుడు రామిశెట్టి రాంబాబు, క్రీడాకారులు, వివిధ పాఠశాలల పిడిలు తదితరులు పాల్గొన్నారు.

## పతిభను వెలికి తీసేందుకై పరీక్షలు నిర్వహణ



గరుగుబిల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త : విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకై పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాశాఖాధికారి నగిరెడ్డి నాగభూషణరావు అన్నారు. మండల పరిధిలో ఉల్లిభద్ర గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు చెకుముకి టాలెంట్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పది పాఠశాలల నుంచి 30 మంది విద్యార్థులను ఈ ప్రతిభ పరీక్షలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉల్లిభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్రి ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

## హోం కంపోస్టుపై ప్రజలకు అవగాహన




పార్వతీపురం, నవంబర్ 18 ప్రభాతవార్త : హోంకంపోస్టుపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ పి.ఒ వి.విష్ణు చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంటింటి వ్యర్థాలతో ఇంటి వద్ద హోం కంపోస్టు తయారీ చేయడంపై పార్వతీపురం ప్రజలకు ఉచితంగా అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. అలాగే పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేస్తూ చెత్త నుంచి సంపద సృష్టించి అలవాటును ప్రజలు నేర్పగలిగితే వ్యర్థాలను నివారించగలమని అన్నారు. అనంతరం పట్టణంలో తడి చెత్త పొడి చెత్తపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ పి.ఒ ఒ.విష్ణుచరణ్, అలాగే మున్సిపల్ కమిషనర్ రామప్పనాయుడు, మున్సిపల్ సిబ్బందితో పాటు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ గణాంక వివరాల పరిశీలన



విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 18 ప్రభాతవార్త : విజయనగర నగరపాలకసంస్థలో 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గణాంక వివరాలను ఆడిట్ ప్రాంతీయ సంచాలకులు బి.సీతారామారావు పరిశీలించారు. ఈ మేరకు శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయానికి చేరుకుని రికార్డులను తనిఖీ చేశారు. అన్ని సక్రమంగా ఉండటంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణాంక అధికారి అరుణకుమారి, నగరపాలక సంస్థ అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్లు పెంటపాటి సీతారామ్మూర్తి, చింతల తిరుపతినాయుడు నగరపాలకసంస్థ అకౌంట్స్ అధికారి రోజా వెంకట లక్ష్మి, సీనియర్ అకౌంటెంట్ నర్సింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ అవగాహనకు ప్రతిభ పరీక్షలు తోడ్పాటు



గరివిడి, నవంబర్ 18 ప్రభాతవార్త : విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంపొందించుకునేందుకు చెకుముకు టాలెంట్ పరీక్షలు ఎంతగానో తోడ్పడతాయని జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే మండలస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కి సంబంధించిన పేపర్‌ని ఆవిష్కరించిన వాకాడ ప్రతిభా పరీక్షల వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. టాలెంట్‌టెస్ట్ నిర్వాహకులు ఎ.ఎస్.శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి పి.రామారావు, కొండపాలెం పాఠశాల హెచ్.ఎం నిర్మల, బంగారురాజు, సత్యనారాయణ, సైన్స్ ఉపాధ్యాయులు వాసుదేవరావు, అప్పలనాయుడు, మురళీకృష్ణ, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు. కాగా కొండపాలెంలో నిర్వహించిన టెస్ట్‌లో విజేతలుగా జి.బార్గవిసాయి, టి.కావ్య, డి.రాజేష్‌లు నిలిచారు. విజేతలకు ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు, ఎంపిపి మీసాల విజయలక్ష్మి, మీసాల విశ్వేశ్వరరావు తదతరులు అభినందించారు. విజేత విద్యార్థులకు కొండపాలెం ప్రధానోపాధ్యాయురాలు నిర్మల బహుమతులు దృవపత్రాలు అందించారు.

## సచివాలయాల వారీగా దివ్యాంగులను గుర్తించాలి



విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 18 ప్రభాతవార్త : ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయాల వారీగా అర్హులైన దివ్యాంగులను గుర్తించాలని టిపిఆర్ఒ సింహాచలం తెలిపారు. నగరపాలక సంస్థ వెల్ఫేర్ కార్యదర్శులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని అన్ని సచివాలయాల పరిధిలో దివ్యాంగుల వివరాలను సేకరించాలన్నారు. ఇప్పటికే పింఛన్లు అందుకుంటున్న దివ్యాంగుల వివరాలను, సదరం దృవపత్రాలను పరిశీలించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శిక సూత్రాలకు అనుగుణంగా జాబితా ప్రకారం వివరాలు సేకరించి నివేదించాలన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుకు బ్యాంకర్లు సహకరించాలి

### – జిల్లా కలెక్టర్ సూర్యకుమారి




విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 18 ప్రభాతవార్త : ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు బ్యాంకర్లు క్రియాశీలకంగా వ్యవహారించాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అన్నారు. బ్యాంకర్ల సహకారం లేనిదే లక్ష్యాలను చేరుకోలేమని ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో స్పెషల్ డిసిసి సమావేశం ఎల్‌డిఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ని సమావేశాలు నిర్వహించినా, ఎన్నెన్ని ప్రణాళికలు చేసినా బ్యాంకు అధికారులు సహకరిస్తేనే పురోగతి సాధించగలమని పేర్కొన్నారు. పేదలందరికీ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా సంఘాల్లో ఉన్న మహిళలకు 35 వేల రూపాయల రుణం అందిస్తున్నారని, అదేవిధంగా సంఘాల్లో లేని వారికి కూడా 35 వేల రూపాయలు రుణంగా అందించేందుకు బ్యాంకర్లకు ఉండే ఇబ్బంది ఎంతని ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి ఏరకమైన హామీ కావాలన్నా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. లేఅవుట్లన్నీ టౌన్‌షిప్‌గా అభివృద్ధి చెందుతున్నాయని మౌళిక వసతులు, రహదారులు అన్ని రకాలతో ఇప్పటికే 75 శాతం నిర్మాణాలు మొదలయ్యాయని తెలిపారు. అదేవిధంగా టిట్కో గృహాలకు తుది చెల్లింపులు కొంత మేర పెండింగ్ ఉన్నాయని, వీటిని కూడా త్వరగా చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మరోక ప్రతిష్టాత్మకమైనే పథకం జగనన్నతోడులో కూడా ప్రైవేటు బ్యాంకు లక్ష్యాలను సాధించడంలో వెనుకబడి ఉన్నాయన్నారు. ప్రతీ బ్యాంకు రెండేసి గ్రామాలు చొప్పున దత్తత తీసుకుని గృహ రుణాలు, జగనన్నతోడు తదితర పథకాలను ప్రత్యేక డ్రైవ్‌గా గ్రౌండింగ్ చేయాలన్నారు. నాబార్డు ఇడిఎం తుపాకుల నాగార్జున మాట్లాడుతూ నాబార్డు ద్వారా అందిస్తున్న పథకాలు పవర్ పాయింట్ ద్వారా బ్యాంకర్లకు వివరించారు. వ్యవసాయానికి, ఆహార సంబంధిత యూనిట్లకు నాబార్డు క్రెడిట్ గ్యారంటీ లోన్ కింద రెండు కోట్ల రూపాయల వరకు రుణసదుపాయం కల్పిస్తోందన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ, మెప్మా పి.డిలు కల్యాణచక్రవర్తి, సుధాకరరావు, వివిధ బ్యాంకర్లు సమావేశంలో పాల్గొన్నారు.

## కార్మికుల శ్రమను కాంట్రాక్టర్లు దోచుకుంటున్నారు

### – ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్



నెల్లిమర్ల,నవంబరు 18 ప్రభాతవార్త : ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న బడుగు,బలహీన వర్గాలకు చెందిన కాంట్రాక్టు పారిశుద్య కార్మికుల, సెక్యూరిటీ గార్డుల, పెస్ట్ కంట్రోల్ వర్కర్స్ శ్రమను దోచుకుంటున్నారని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ ఆరోపించారు. ఎపి మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న దశల వారీ పోరాటంలో భాగంగా స్థానిక సిహెచ్‌సి వద్ద శుక్రవారం నాలుగో రోజు నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు తాలాడ సన్నిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బుగత అశోక్ మాట్లాడారు.వేతనాలు పెంచుతున్నామని ప్రకటనలు జారీ చేస్తూనే ఆ ప్రకటనలను ప్రభుత్వం ఆచరణలోనికి తీసుకురావడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తాలాడ సన్నిబాబుతో పాటు కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్ష నిర్వహణ



నెల్లిమర్ల, నవంబరు 18 ప్రభాతవార్త : స్థానిక బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయిలో ఉన్నత పాఠశాలల స్థాయి విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఇఒ ఎ.కృష్ణారావు హాజరై ప్రశ్నా పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకుని మూఢనమ్మకాలకు దూరం కావాలని అన్నారు. భావి భారత శాస్త్రవేత్తలు గా మారాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బాలికోన్నత పాఠశాల హెచ్ఎం సుధ,జీవశాస్త్ర ఉపాధ్యాయులు పి.సత్యప్రకాష్, సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కంటి శస్త్ర చికిత్సలకు 12 మంది ఎంపిక

నెల్లిమర్ల, నవంబరు 18 ప్రభాతవార్త : మండలంలోని సతివాడ గ్రామంలో మిమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బంది సౌజన్యంతో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరానికి మంచి స్పందన లభించింది. శిబిరానికి సుమారు 101 మంది హాజరు కాగా వారిలో 12 మందిని నేత్ర శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. మరో 8 మందికి ఇతర సమస్యల కారణంగా శస్త్ర చికిత్సలు అవసరమవుతాయని గుర్తించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ, వైస్ సర్పంచ్ చందక విశ్వనాథం, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మిమ్స్ వైద్యులు, సిబ్బంది హాజరయ్యారు.

## వైద్య వృత్తిని అగౌరవపరిచేలా వ్యవహరించకండి : భీశెట్టి




విజయనగరం (ప్రభాత వార్త) : రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యుల నియామకాలకు టెండర్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందనే వార్తలు విని రాష్ట్రంలోని వైద్యులు, చదువుకునే యువత నవ్వుకుంటున్నారని, దయచేసి అటువంటి ప్రతిపాదన ఉంటే వెంటనే ప్రభుత్వం విరమించుకోవాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు. శుక్రవారం విశాఖపట్నం శ్రీనగర్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంచి ఉద్దేశంతో చేసినా మంచి ఫలితాలు రావుగాని రాష్ట్రానికి చెడ్డపేరు వస్తాదన్నారు. వైద్యులు అంటే ప్రాణం పోసే దేవుడిలా చూసే సమాజంలో టెండర్ పేరుతో వైద్యుల పవిత్రతను దిగజార్చవద్దని భీశెట్టి బాబ్జి ప్రభుత్వాన్ని కోరారు. డీఎంఈలో ఇప్పటికే ఖాళీగా ఉన్న 269 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 260 అసోసియేట్ ప్రొఫెసర్లు, 196 ప్రొఫెసర్ పోస్టులు, ఏపీవీవీపీలో ఖాళీగా ఉన్న 186 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టులను ప్రభుత్వం సమర్ధవంతంగా పనిచేసే వైద్యులను నియమించాలని కోరారు. వైద్య ఆరోగ్య రంగంలో ఎంతోమంది నిపుణులు ఉన్నారని, ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో మెరుగైన నిర్ణయాలు తీసుకునే ముందు వారితో చర్చలు చేస్తే మంచి ఫలితాలు రాష్ట్ర ప్రజలకు అందుతాయని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మహిళా సత్తా రాష్ట్ర ప్రతినిధి ఐ.ఆనంతలక్ష్మి, విశాఖపట్నం సిటీ మహిళా సత్తా నాయకురాలు రాజేశ్వరి, రూప తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శనివారం, 19 నవంబర్ 2022

## జనవరి 23, 24, 25 తేదీల్లో పోలమాంబ జాతర



మక్కువ (ప్రభాత వార్త) : శంబరలో వేంచేసి ఉన్న పోలమాంబ అమ్మవారి జాతర తేదీలను ఖరారు చేశారు. శుక్రవారం సాయంత్రం చదురుగుడిలో ఆలయ ట్రస్టీ బోర్డు చైర్మన్ పూడి దాలినాయుడుతో పాటు, గ్రామ పెద్దలు ఆలయ కార్య నిర్వాహణ అధికారి బి.ఎల్.నగేష్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో 2023 జనవరిలో జరగనున్న అమ్మవారి జాతర తేదీలను, మారు జాతర, తదుపరి 10 వారాల తేదీలను అంతా ఏకాభిప్రాయంతో ఖరారు చేశారు. ఈ మేరకు ఈ ఏడాది డిసెంబర్ 19న శంబర జాతరలో ప్రధాన ఘట్టమైన పెద్ద పాలమాంబను తెచ్చేందుకు చాటింపు వేస్తారు. తదుపరి డిసెంబర్ 21న పెదపోలమాంబను గ్రామంలోకి తీసుకొస్తారు. జనవరి 4న అంపకం చేస్తారు. అదే రోజు చిన పోలమాంబను తెచ్చేందుకు సనప చాటింపు, జనవరి 9న చినపోలమాంబను గ్రామంలోకి తెస్తారు. జనవరి 23న పోలమాంబ జాతర తోలేళ్ల ఉత్సవం, 25న పోలమాంబ జాతరలో ప్రధాన ఘట్టమైన సినిమానోత్సవం, జనవరి 26న పాలమాంబ అమ్మవారి అంపకోత్సవం, జనవరి 31న పోలమాంబ వారి జాతర, మార్చి 28న చండీ హౌమం నిర్వహిస్తారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, ఎంపిటిసి తీళ్ల పోలినాయుడు, మాజీ చైర్మన్ గంజి కాశినాయుడు, విరినాయుల్లు పొడిపిరెడ్డి శివున్నా యుడు, అక్కాన నరసింగరావు, గిరడ శ్రీనివాసరావు, కుప్పిలి గోపి, సర్పంచ్ సింహాచలమమ్మ, అల్లు తిరుపతిరావు, తీళ్ల శ్రీరాములు, గొంగాడ సింహాచలం, గంజి తిరుపతినాయుడు పాల్గొన్నారు.

## అవనాపు విక్రమ్ ఆధ్వర్యంలో అయ్యప్ప అంబలం పూజ



విజయనగరం (ప్రభాత వార్త) : వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు అవనాపు విక్రమ్ నిర్వహించిన అయ్యప్ప అంబలం పూజ ఘనంగా జరిగింది. అయ్యప్ప దీక్ష తీసుకున్న అవనాపు విక్రమ్ తన నివాసం వద్ద గురువారం రాత్రి అంబలం పూజ ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమానికి నగరంలోని అయ్యప్ప, భవాని, శివ దీక్షాదారులు, భారీ సంఖ్యలో హాజరయ్యారు. దీక్షాదారులు అయ్యప్ప దేవుని స్తుతిస్తూ భజన చేశారు. అనంతరం హరి హర సుతుని లీలలను కొనియాడుతూ పాటలు పాడారు. మెట్టు మెట్టుకి ప్రత్యేక పూజలు చేస్తూ, 18 మెట్లకు ఘనంగా కర్పూరహారతిని సమర్పించి, అంబలం పూజను విశేషంగా నిర్వహించారు. వేధ పండితుల మంత్రోచ్చారణల నడుమ సుమారు నాలుగు గంటల పాటు ఈ అంబలం పూజా సాగింది. పూజా మండపాన్ని రధాకృతిలో విశేషంగా అలంకరించి, అంబలం పూజను నిర్వహించారు. అయ్యప్ప స్వామివారి పవ లింపు సేవ అనంతరం దీక్షాదారులకు అల్పాహారాన్ని అందించారు. అవనాపు విక్రమ్, భావన దంపతులు దీక్షాదారులకు విశేషంగా తాంబూలాలతో ఫలదానం చేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## డిమ్స్ కంప్యూటర్స్‌కు ఐఎస్ఓ గుర్తింపు




విజయనగరం (ప్రభాత వార్త) : గత 30 సంవత్సరాలుగా విద్యార్థులకు కంప్యూటర్ రంగంలోని వివిధ కోర్సులలో శిక్షణ అందిస్తున్న డిమ్స్ కంప్యూటర్స్ సంస్థకు 'ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్' వారు దృవీకరిస్తూ సర్టిఫికెట్‌ను జారీ చేసినట్లు సంస్థ వ్యవస్థాపకులు కె.ఎస్.బి.కె.రాజు(డిమ్స్‌రాజు) తెలిపారు. తమ బ్రాంచిలు తోటపాలెం, మెంటాడ గ్రామాల్లో విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. ఆర్థికంగా, ప్రతిభావంతులైన, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు తక్కువ ఫీజులుతో శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. రోటరీ, లయన్స్, వాసవీ క్లబ్‌లు ద్వారా కూడా విద్యార్థులకు శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. బీసీ వెల్ఫేర్, ఎస్సీ కార్పొరేషన్, వివిధ గవర్నమెంట్ సంస్థలకు, వారి ఎంప్లాయిస్‌కి వారిచే స్పాన్సర్ చేసిన విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. 30 సంవత్సరాలుగా 25 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ భాగ్యలక్ష్మి, ఆఫీస్ ఇన్‌ఛార్జి కోరాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల ఐక్యతా సాధనే ధ్యేయం : హిందూ ధర్మ రక్షా సమితి




విజయనగరం(ప్రభాత వార్త) : హిందువుల ఐక్యతా సాధన ధ్యేయమని హిందూ ధర్మ రక్షా సమితి సభ్యులు అన్నారు. శుక్రవారం స్థానిక అయోధ్య మైదానంలో హిందూ ధర్మ రక్షా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందివాడ వేణు గోపాల్, కార్యదర్శి ఆబోతుల శ్యామ్ సుందర్, జిల్లా అధ్యక్షులు రాయపాటి రామరాజు, శఠగోపం పార్థసారథి, రామ్ తరుణ్ తదితరులు మాట్లాడారు. హిందువుల ఐక్యతా సాధన ధ్యేయంగా ఈ నెల 20వ తేదీ ఆదివారం అయోధ్య మైదానంలో హైందవ శంఖారావం పేరిట భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం అఖండ హెూమం, సాయంత్రం శోభాయాత్ర ర్యాలీ, అనంతరం ప్రముఖ ఆధ్యాత్మిక గురువులైన శ్రీ రాధా మనోహర్ దాస్, భారతీయం సత్యవాణి, సురేశ్వరానంద యోగి మహారాజ్, శ్రీ యోగి అతిధేశ్వరానంద పర్వత తదితరుల ఆధ్యాత్మిక ప్రసంగాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాలనాయుడు, కళ్యాణ్ కుమార్, రామ్, రాజేష్, శివ కుమార్, గౌరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలు



విజయనగరం (ప్రభాత వార్త) : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సంఘం ప్రధాన కార్యదర్శి కె.దయానంద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు, పుస్తక పఠనం పెంపొందించేందుకు ఈ వ్యాసరచన పోటీలు దోహద పడతాయన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రముఖుల చేతులమీదుగా సర్టిఫికెట్లు, బహుమతులు అందజేస్తామని తెలిపారు. విద్యార్థులంతా ఇప్పటి నుండే గ్రంథాలయాలకు వెళ్లడం అలవాటు చేసుకోవాలని, అవసరం మేరకు తప్పా సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకులు అబ్దుల్ రవూఫ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంచన, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్యం

# ఆర్కియన్ కెమికల్స్ షేరు ర్యాలీ

**ముంబై, నవంబరు 18:** కరోనా వచ్చిన తర్వాత చాలా కెమికల్ కంపెనీలు వేగంగా వృద్ధి చెందుతున్నాఇయ. ఈ క్రమంలో వాటి షేర్ల ధరలు గణనీయంగా పెరిగాయి. అయితే ఇదే రంగంలో వ్యాపారం చేస్తున్న ఆర్కియన్ కెమికల్స్ కంపెనీ ఐపిఒగా లిస్ట్ కాబోతోంది. అయితే మార్కెట్లోకి రాక ముందే ఈ స్టాక్ తన దూకుడుతో రికార్డులు సృష్టిస్తోంది. స్పెషాలిటీ కెమికల్స్ మేకర్ ఆర్కియన్ కెమికల్ ఐపిఒలో షేర్ల కేటాయింపు ఖరారైంది. ఇప్పుడు అందరి దృష్టి షేర్ల లిస్టింగ్‌పైనే ఉంది. కెమికల్ కంపెనీ ఐపిఒ మార్కెట్లో అధిక స్పందనను పొందింది. 32.23 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. గ్రే మార్కెట్‌లో కంపెనీ షేర్లకు కూడా బలమైన స్పందన కనిపించడం దీనిని రుజువు చేస్తోంది. ఆర్కియన్‌కెమికల్ షేర్ల గ్రే మార్కెట్ ప్రీమియం నిరంతరం పెరగగడం దానిపై ఆసక్తిని మరింతగా పెంచుతోంది. ఆర్కియన్ కెమికల్ గ్రే మార్కెట్ ప్రీమియం ప్రస్తుతం రూ.112 కి చేరుకుంది. దీంతో మార్కెట్ నిపుణులతో పాటు అనేక మంది రిటైలర్లను కూడా ఈ ఐపిఒ ఆకర్షిస్తోంది. అయితే ఈ ఐపిఒ సోమవారం నుంచి స్టాక్ ఎక్చేంజీల్లో లిస్ట్ కావచ్చని తెలుస్తోంది. ఈ ఐపిఒ షేర్ల ధర బ్యాండ్ రూ.386-407గా కంపెనీ నిర్ణయించింది. లిస్టింగ్ సమయంలో స్టాక్ మంచి ప్రీమియం ధరను పొందగలదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంచనాల ప్రకారం ఇది రూ.519 స్థాయిలో లిస్ట్ చేయవచ్చు. ఆర్కియన్ కెమికల్ పబ్లిక్ ఇష్యూకి ముందు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.658 కోట్లు సమీకరించింది. కెమికల్ కంపెనీ 16 కోట్ల షేర్లను యాంకర్ ఇన్వెస్టర్లకు ఒక్కో షేరుకు రూ.407 చొప్పున ఇప్పటికే కేటాయించింది. కంపెనీలో పెట్టుబడులు పెట్టిన వాటిలో గోల్డ్‌మన్ శాక్స్, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, బిఎన్‌పి పారిబాస్, గవర్నమెంట్ పెన్షన్ ఫండ్ గ్లోబల్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్, డిఎస్‌పి స్మాల్‌క్యాప్ ఫండ్, టాటా మ్యూచువల్ ఫండ్, ఎస్‌బిఐ మ్యూచువల్ ఫండ్, నిప్పన్ ఇండియా ఎంఎఫ్, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలున్నాయి.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం స్వల్ప నష్టాల్లో ముగిసాయి. సూచీలు ఆద్యంతం ఒడుదుడుకుల్లోనే కొనసాగాయి. అయితే కొను గోళ్ల మద్దతుతో ఇంట్రాడే కనిష్టాల వద్ద మాత్రం భారీగా పుంజుకున్నాయి. కానీ పూర్తిస్థాయి లాభాల్లోకి మాత్రం రాలేక పోయాయి. ఇటీవల గరిష్టాలకు చేరిన సూచీలు మళ్లీ దిగజారుతున్నాయి. సెన్సెక్స్ చివరికి 87.12 పాయింట్లు క్షీణించి 61,663.48 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 36.25 పాయింట్లు నష్టపోయి 18,307.65 పాయింట్ల వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి, భారతీఎయిర్‌టెల్, ఐటిసి, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇటీవలే మార్కెట్లో లిస్టయిన బికజీ ఫుడ్స్ ఇంటర్నేషనల్ షేర్లు శుక్రవారం 6.90శాతం క్షీణించి రూ.314.50 వద్ద నిలిచింది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా మార్కెట్ విలువ రూ.50 వేల కోట్లు అధిగమించింది.



# విమానయాన సంస్థలన్నీ ఎయిరిండియాలోనే !

**న్యూఢిల్లీ, నవంబరు 18:** తమ ఆధ్వర్యంలోని అన్ని విమానయాన సంస్థల్ని ఎయిరిండియాతో కలిపే యోచనలో టాటా సన్స్ ఉన్నట్లు తెలిసింది. ఈ మేరకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఇద్దరు కీలక వ్యక్తులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఎయిరిండియాను సొంతం చేసుకున్న టాటా గ్రూప్, దాని పునరుద్ధరణలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో విస్తారా బ్రాండ్‌ను పూర్తిగా రద్దు చేసుకునే యోచనలో టాటా సన్స్ ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం సింగపూర్ ఎయిర్‌లైన్స్‌తో కలిసి టాటా గ్రూప్ ఈ విమానయాన సంస్థను నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ మేరకు విలీనం తర్వాత ఏర్పడే పెద్ద సంస్థలో ఎస్‌ఐఎకు ఇవ్వాల్సిన వాటాపై చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం. దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయితే టాటాతో ఉన్న భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి చర్చలు కొనసాగుతున్నాయని ఇటీవల ఎక్చేంజ్ ఫైలింగ్‌లో ఎస్ఐఎ పేర్కొనడం విశేషం. విస్తారాతో పాటు ఎయిరేషియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌ను కూడా ఎయిరిండియాలోనే కలపాలన్నది టాటాల ప్రణాళిక.



# ట్విట్టర్ ఉద్యోగుల భోజనం వంద కోట్లు

**వాషింగ్టన్, నవంబరు 18:** ట్విట్టర్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు మధ్యాహ్న భోజన ఖర్చు కోట్లల్లో ఉంటుందని ఆ సంస్థ అధినేత ఎలాన్ మస్క్ చెప్పారు. అమెరికా శాన్ ఫ్రాన్సిస్కో కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు లంచ్ ఉచితంగా అందించేందుకు యేడాదికి దాదాపు 100 కోట్ల రూపాయలు ఖర్చు అవుతోందని తెలిపారు. ఇకపై మధ్యాహ్న భోజన ఖర్చులను ఉద్యోగులే భరించాలని మస్క్ ఇటీవలే ఆదేశాలు జారీచేశారు. ఈ నేపథ్యంలో మస్క్‌పై విమర్శలు వస్తున్నాయి. అయితే ఒక్కో ఉద్యోగికి మధ్యాహ్న భోజన ఖర్చు చాలా ఎక్కువగా ఉందని ఆయన చెప్పారు. అలాగే ఆఫీసుకు ఎవ్వరూ రాకపోవడంతో చాలా ఆహారం వృథా అవుతోందన్నారు. అందుకే ఉచిత భోజన సదుపాయం తొలగింపు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అయితే చెబుతున్న దానిలో నిజం లేదని ట్విట్టర్ మాజీ ఉద్యోగి ఒకరు తెలిపారు. కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగులే భోజనానికి రోజూ 20 నుంచి 25 డాలర్లు ఖర్చు చేస్తున్నారని, అలాగే ఆఫీసుకు రోజు 20 నుంచి 50శాతం మంది ఉద్యోగులు వస్తున్నారన్నారు. కానీ సదరు మాజీ ఉద్యోగి వాదనలను ఖండించిన మస్క్ మరిన్ని వివరాలను వెల్లడించారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో ఉన్న ఉద్యోగుల ఆహార సేవ కోసం సంవత్సరానికి 13 మిలియన్ డాలర్లను ట్విట్టర్ ఖర్చు చేస్తుందని ట్వీట్ చేశారు. భారత కరెన్సీలో దీని విలువ 100 కోట్ల రూపాయలు. ఒక్కో లంచ్‌కు దాదాపు 400 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.32వేలు ఖర్చు అవుతుందని మస్క్ గతంలో పేర్కొన్నారు. ఇక రికార్డుల ప్రకారం గరిష్టంగా 25శాతం ఉద్యోగులు మాత్రమే ఆఫీసులకు వస్తున్నారని చెప్పారు. సగటు ఆక్యుపెన్సీ 10శాతం కంటే తక్కువగా ఉందన్నారు. సిద్ధంగా ఉన్న అల్పాహారం తినే వారికంటే తిరిగి అల్పాహారం తయారు చేసుకునే వారే ఎక్కువ అన్నారు. అలాగే కార్యాలయంలో రాత్రి పూట ఎవ్వరూ ఉండడం లేదు కాబట్టి వాళ్ల రాత్రి భోజనం గురించి ఆలోచించడమే లేదని అన్నారు. సంస్థలో ఖర్చులు తగ్గించేందుకు మస్క్ ఇప్పటికే కఠిన నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో ఉద్యోగులకు భోజనానికి ఛార్జీ విధించాలనే ఆయన నిర్ణయం ఆశ్చర్యం కలిగించడం లేదు.



# డబ్బులు వృథా చేయకండి: ప్రజలకు బెజోస్ సూచన

**వాషింగ్టన్, నవంబరు 18:** ఖర్చు విషయంలో దిగ్గజ వ్యాపారవేత్త, అమెజాన్ సిఇఒ జెఫ్ బెజోస్ సూచనలు చేశారు. ఆర్థిక మాంద్యం ముంచుకొస్తుందని హెచ్చరించిన ఆయన కొన్ని చిట్కాలు చెప్పారు. ఈ హాలీడే సీజన్‌లో అనవసర ఖర్చులకు దూరంగా ఉండాలని, డబ్బు దాచుకోవాలని ఓ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. 'మీరు ఒక పెద్ద టివి కొనుగోలు చేయాలనే ఆలోచనలో ఉన్నారా, కాస్త ఆగండి. మీ నగదును మీ దగ్గరే ఉంచుకోండి. టివి, ఫ్రిజ్ కారు ఏదైనా కావొచ్చు. రిస్క్‌కు కాస్త దూరంగా ఉండండి. వ్యాపారాన్ని విస్తరించేందుకు పెట్టుబడి విషయంలో కూడా చిన్న వ్యాపారవేత్తలు కాస్త ఆలోచించండి. కొనుగోలుకు బదులు నగదు నిల్వలు పెంచుకోండి. అంతా మంచి జరగాలని కోరుకుందాం. అలాగే కష్టకాలానికి కూడా సిద్ధంగా ఉందాం అని బెజోస్ సూచించారు.




# ఉద్యోగుల రాజీనామాల వార్తలతో 'రిప్‌ట్విట్టర్'

**వాషింగ్టన్, నవంబరు 18:** ఎలాన్ మస్క్ బాధ్యతలు చేపట్టాక ట్విట్టర్‌లో నెలకొన్న గందరగోళ పరిస్థితిపై ఇంటర్నెట్‌లో మీమ్స్ వెల్లువెత్తాయి. మస్క్ భారీ ఎత్తున ఉద్యోగులను తొలగించడం సంచలనం సృష్టించింది. ఇటీవల ట్విట్టర్‌లో ఎక్కువ గంటలు పనిచేయాలంటూ మస్క్ అల్టిమేటం జారీచేయడం వివాదాస్పదంగా మారింది. ఈ నేపథ్యంలో ఉద్యోగులు సామూహికంగా రాజీనామాలు చేస్తున్నారు.. ఇటీవల మస్క్ కీలక సభ్యులతో సమావేశం నిర్వహిస్తుండగానే కొందరు వెళ్లిపోయిుతున్నారు. చాలా మంది ఉద్యోగులు రాజీనామా విషయంలో ఇక టైమ్ వృథా చేయకూడదని భావిస్తున్నారు. ట్విట్టర్‌లోని ఈ పరిస్థితి మీమ్ క్రియేటర్లకు చేతినిండా పని దొరికినట్లయింది. రిమ్‌ట్విట్టర్‌తో మీమ్స్ వెల్లువెత్తాయి. మరోవైపు అల్టిమేటం జారీచేస్తూ పంపిన ఫారం సమర్పించడానికి కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉండగా, మస్క్ ఉద్యోగులకు ఓ లేఖ రాసినట్లు తెలుస్తోంది. అందులో ఉద్యోగుల్ని బతిమిలాడినట్లు తెలిసింది. అలాగే కంపెనీ లోని కొంత మంది కీలక వ్యక్తులతో సమావేశం కూడా నిర్వహించినట్లు సమాచారం. అయినప్పటికీ, ఉద్యోగులు వెనక్కి తగ్గడం లేదని తెలుస్తోంది. ఎవరూ సంస్థ కార్యకలాపాలకు సంబంధించిన విషయాలను బహిర్గతం చేయొద్దని ఉద్యోగులను కోరారు.



# టాంజానియా పోలీసులకు అశోక్ లేలాండ్ వెహికిల్స్

**టాంజానియా, నవంబరు 18:** వాహన తయారీ సంస్థ అశోక్ లేలాండ్ తాజాగా టాంజానీయి పోలీసు బలగాలకు 150 వాహనాలను సరఫరా చేసింది. వీటిలో సిబ్బంది ప్రయాణించేందుకు కావాల్సిన బస్‌లు, పోలీసు ట్రూప్ క్యారియర్స్, అంబు లెన్స్‌లు, రికవరీ ట్రక్స్, సరుకు రవాణా వాహనాలు ఉన్నాయి. టాంజానియా పోలీసు బలగాలు ఇప్పటికే అశోక్ లేలాండ్ తయారీ 475 వాహనాలను వినియోగిస్తున్నాయి. మరిన్ని వాహనాలను టాంజానియాకు సరఫరా చేయనున్నట్లు ప్రకటించింది.




MARUTI SUZUKI ARENA

₹1 Down Payment^

Owning a car was never this easy

Take home a brand-new Maruti Suzuki Arena car with amazing finance offers.




BIG SAVINGS ALTO ₹40 100* S-PRESSO ₹69 100* WAGONR ₹60 100* CELERIO ₹49 100* ALTO K10 ₹60 100*

Scan to know more.

SMART FINANCE
AN ONLINE END-TO-END CAR FINANCE SOLUTION
- Pre-approved loans
- Multiple financiers
- Custom generated loans
- Loan status tracking

ALTO S-PRESSO WAGONR CELERIO ALTO K10

E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Offer includes consumer offer, retail support, exchange bonus, and ISL/ corporate offer (wherever applicable). *Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Black glass shade on the vehicle is due to lighting effect. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. ^Finance scheme/credit/down payment mentioned in the advertisement shall be at the sole discretion and terms and conditions specified by Mahindra financier only. Credit at sole discretion of Bank. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer valid till 30th November 2022.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.